WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

సోమవారం, జూలై 28, 2025 | సంపుటి - 21 | సంచిక 313 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## దంపతులను నమ్మించి మోసం

### డాక్టర్ నమ్రత అసలు సరోగసీ చేయలేదు: డీసీపీ



**హైదరాబాద్, (నినాదం):** సికింద్రాబాద్ లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సరైన అనుమతులు లేవని డీసీపీ రష్మీ పెరు మాళ్ తెలిపారు. ఆ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరిందని చెప్పారు.

TV3 CHANNEL

తెలంగాణలో భాజపా

## ఒంటరిగానే పోటీ

రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



## కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి

### మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ..!

**ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 124 ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి మాట్లా డారు. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయ న మాట్లాడారు. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారు.**

**న్యూఢిల్లీ, (నినాదం):** చంద్రయాన్–3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్‌సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత ఈ సంఖ్య రెట్టింపయ్యిందని చెప్పారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ▸▸వివరాలు 2లో

## ధన్‌ఖడ్ రాజీనామా

### ఏం జరిగిందో ఆయనే చెప్పాలి : ఖర్గే



**న్యూఢిల్లీ, (నినాదం):** ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు గల కారణాలపై తన వద్ద ఎటువంటి సమాచారం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మరోసారి పేర్కొన్నారు. ఆయన ఎప్పుడూ ప్రభుత్వ పక్షమే ఉండేవారని, అనేక సమస్యలను లేవనెత్తినప్పుడల్లా ప్రతిపక్షాలను అనుమతించలేదన్నారు. కర్ణాటకలోని విజయపురలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆయనకు, ప్రధాని మోదీకి మధ్య ఏం జరిగిందనే విషయాన్ని ధన్‌ఖడ్ చెప్పాలని అన్నారు. రైతులకు మద్దతుగా ధన్‌ఖడ్ మాట్లాడినందుకే తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందా? అని అడిగిన ప్రశ్నకు ▸▸వివరాలు 2లో

తప్పులను కప్పిపుచ్చుకోవడానికి

## దుర్మార్గపు ఆలోచనలు

**ప్రతిపక్షం పరామర్శించేందుకు వెళ్తుంటే ఎందుకంత భయం**

**గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థులను పరామర్శించిన మాజీ మంత్రి, హరీశ్ రావు**



**హైదరాబాద్, (నినాదం):** ప్రతిపక్షం పరామర్శించేందుకు వెళ్తుంటే ఎందుకంత భయం.. సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో గల మహాత్మా జ్యోతిబా పూలే ▸▸వివరాలు 2లో



## భయం గుప్పిట్లో సంస్మరణం

ఎంతో ఘనత వహించిన మావోయిస్టు పార్టీ ప్రస్తుతం తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది. వలస ఎన్‌కౌంటర్ అగ్ర నాయకులతోపాటు వందల సంఖ్యలో క్యాడర్ ను కోల్పోయింది. కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపడంతో ఎవరు ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థితి పార్టీలో ఉన్నట్టు బయట ప్రచారం జరుగుతున్నది. ఈ క్రమంలో నేటి నుండి జరగాల్సిన సంస్మరణ వారోత్సవాలపై భయం నీడలు కమ్ముకున్నాయి. ఏ వైపు నుంచి ఎలాంటి 'మోతలు' వినవలసి వస్తుందోనని ఆదివాసీ, గిరిజన, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- వారోత్సవాలకు సిద్ధమవుతున్న అన్నలు
- నిఘాపెంచిన పోలీసులు
- అడవుల్లో భారీ కూంబింగ్
- గూడాలలో సోదాలు
- ఫెర్రీ పాయింట్లపై ప్రత్యేక దృష్టి
- గిరిజన గ్రామాల్లో టెన్షన్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో /మంగపేట, జూలై 27 ( నినాదం):** ఉద్యమ బాటలో ఆసువులు బాసిన అమరవీరులను స్మరించుకునేందుకు మావోయిస్టులు సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను ఆ పార్టీ ఏటా జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. నక్సల్స్ ఉద్యమ నిర్మాత భారత విప్లవ పితామహుడు చారు మధుం దార్ 1972 జూలైలో మృతి చెందాడు. అప్పటి నుంచి మావోయిస్టు పార్టీ అమరులను స్మరించుకునేందుకు ప్రతి ఏటా సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తూ వస్తున్నారు. జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా అమరులైన మావోయిస్టులను స్మరించుకుంటూ నివాళులర్పిస్తారు. అయితే తమ ఉనికిని చాటుకునేందుకు నక్సల్స్ పలు దాడులకు పాల్పడే అవకాశం ఉన్నందున వాటిని తిప్పికొట్టేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని ఏజెన్సీ అటవీ గ్రామాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే మావోయిస్టు నేతలు అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలంటూ పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యంలో ▸▸వివరాలు 2లో

బ్యాంకుల నిర్వచనం

## మారింది

- టెక్నాలజీని మిళితం చేస్తూ మార్పుకు అనుగుణంగా సేవలు
- దేశార్థిక వ్యవస్థలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, (నినాదం):** ఒకప్పుడు బ్యాంకులంటే కేవలం డబ్బుల డిపాజిట్, విత్‌డ్రా మాత్రమే అనుకునేవారు. కానీ.. ఇప్పుడా నిర్వచనం మారింది. ఖాతాదారుల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా టెక్నాలజీని మిళితం చేస్తూ మార్పులను అందిపుచ్చుకుంటూ వివిధ రకాల సేవలను అందిస్తున్నాయి' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం అగ్రసేన్ బ్యాంక్ అమీర్ పేట్ బ్రాంచ్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'దేశార్థిక వ్యవస్థలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం. ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు ఆర్థిక సేవలను అందించడంలో ఇవి ముందున్నాయి. ఆర్‌బీఐ వార్షిక నివేదిక 2024 ప్రకారం దేశవ్యాప్తంగా 8.5 కోట్ల మందికి పైగా ప్రజలు వీటి సేవలను వినియోగించుకుంటున్నారు. మొత్తం డిపాజిట్లు, రుణాలు రూ. 5.5 లక్షల కోట్ల మార్కును దాటాయి' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్రెడిట్, డిపాజిట్ నిష్పత్తి 66.7 శాతం...'తెలంగాణలో 48 అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంకులు 321 శాఖల ద్వారా అర్బన్, సెమీ – అర్బన్ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నాయి. గత ఆర్థిక ▸▸వివరాలు 2లో

## చంద్రబాబు పోరాడుతున్నారు మరి రేవంత్ ఏం చేస్తున్నారు

- నకిలీ విత్తనాలు అమ్ముతుంటే స్థానిక మంత్రి ఏం చేస్తున్నారు
- ఎమ్మెల్సీ కవిత ప్రశ్నల వర్షం



**వరంగల్ బ్యూరో (నినాదం):** రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామగ్రామాన నిలదీయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత అన్నారు. హనుమకొండ లో ఆదివారం జరిగిన సమావేశంలో కవిత మాట్లాడారు. ▸▸వివరాలు 2లో

## భారీ వానలు

**ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ**

**సోమవారం నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం**

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.



## బెదిరింపులకు భయపడొద్దు


- అత్తకు రూ.4వేలు, కోడలికి రూ.2500 ఇస్తామని ఇచ్చింది లేదు
- కర్రుకాల్చి వాతపెట్టకపోతే కాంగ్రెస్ నేతలకు బుద్ధిరాదు
- లంకె బిందెలు కాదు.. ప్రభుత్వాన్ని నడిపేందుకు దమ్ము ఉండాలి
- తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది: కేటీఆర్

**వరంగల్ బ్యూరో (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా దామాషా ప్రకారం రాష్ట్ర మంతటా బీసీలకు టికెట్లు ఇస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.తారకరామారావు ప్రకటించారు. గతంలో బీసీలకు న్యాయం చేయడమే కాకుండా రేపు కూడా బహుజనులకు వారి న్యాయమైన వాటాను ఇచ్చేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. పరకాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లను కేటీఆ ర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజారిటీలతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు సెట్ అవుతారని చెప్పారు. పరకాల నియోజకవర్గంలో ఉన్న 55 ఎంపీటీసీల్లో 58వ శాతం టికెట్లను అంటే 32 ఎంపీటీసీ స్థానా లను గతంలోనే బీసీ సోదరులకు ఇచ్చామ న్నారు. ఈ క్రమంలో నే 109 సర్పంచులలో 49 శాతం అంటే సుమారు 49 స్థానాలను బీసీలకు ఇవ్వడంతో పాటు ఆరు జడ్పిటిసిల్లో 3 స్థానాలు, ఆరు ఎంపీపీలో 3 స్థానాలను బహుజనులకే ఇచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ లో 25 వేల మందికి ఉద్యోగాలు ఇస్తా మని ప్రకటించిన కేటెక్స్



ఏపీలో ఎవరిపై అక్రమ

## కేసులు పెట్టడం లేదు



**ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత**

**అమరావతి (నినాదం):** రాష్ట్రంలో ఇప్పుడు ఎవ్వరిని అక్రమంగా అరెస్టులు చేయడం లేదని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి

మద్యం స్కాంలో జగన్

## వేలకోట్లు దాచుకున్నారు

**మంత్రి పయ్యావుల కేశవ్**

**జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు**

**అమరావతి (నినాదం):** ఏపీలో అనేక ప్రాంతాల్లో డెన్‌లు ఏర్పాటుచేసి జగన్ అండ్ కో వేలకోట్లు దాచుకున్నారని మంత్రి




గతంలో జరిగిన తప్పులు సరిదిద్దాలనే

## సింగపూర్ వచ్చా

- రాష్ట్ర అభివృద్ధికి దోహదం కావాలి: ముఖ్యమంత్రి చంద్రబాబు
- తెలుగుజాతి కోసం పనిచేయాలని అప్పుడే నిర్ణయించుకున్నా: లోకేశ్

**అమరావతి (నినాదం):** సింగపూర్ ప్రజల ఉత్సాహం రాష్ట్ర అభివృద్ధికి దోహదం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్‌లో చంద్రబాబు పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా.. తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. "తెదేపా హయాంలోనే మూడేళ్లలో 300 ఇంజినీరింగ్ కళాశాలలు ఏపీలో ఏర్పాటయ్యాయి. పెద్దఎత్తున ఇంజినీరింగ్ కళాశాలల ఏర్పాటుపై చాలా మంది విమర్శించారు. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థకు దశ, దిశ రూపకల్పన చేసిన వ్యక్తి పీవీ నరసింహారావు. భవిష్యత్తు అంతా ఐటీ, నాలెడ్జ్ ఎకానమీకి ఉంటుందని నమ్మా. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగుజాతి అగ్రగామిగా ఉండాలంటే ఐటీని ప్రమోట్ చేయాలని ఆలోచించా.



వివరాలు 2లో..

## ఏపీకి మరో భారీ పరిశ్రమ

**ప్రభుత్వం అనుమతులు జారీ**




**అమరావతి (నినాదం):** కడప జిల్లా సున్నపురాళ్ల పల్లెలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.4,500 కోట్ల పెట్టుబడితో మొదటిదశ, రూ.16350 కోట్లతో రెండో దశ పనులు చేపట్టే ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదించింది. జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ ▸▸వివరాలు 2లో

వైద్య, విద్యా రంగాలకు కేంద్రం అత్యధిక

## ప్రాధాన్యతనిస్తోంది

- మూడు రెట్ల నిధులు అధికంగా వైద్య రంగానికి కేటాయించిన మోదీ
- కరీంనగర్ జిల్లా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ నూతన భవనాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, జులై 27(నినాదం):** కరీంనగర్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో కేంద్ర నిధులతో నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్' భవనాన్ని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఆ భవనమంతా కలియ తిరిగి ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయల ▸▸వివరాలు 2లో



## ఇన్‌స్టా లవ్...

**కొడుకును బస్టాండ్‌లో వదిలేసి ప్రియుడితో పరార్**



**నల్గొండ, (నినాదం):** ఆమె తన కొడుకును బస్టాండ్ లోనే వదిలేసి బయటకు వెళ్లిపోయింది. బయట వేచి ఉన్న ప్రియుడితో పాటు బైకుపై జంప్ అయింది. పాపం పిల్లాడు.. తల్లి కోసం విలవిల్లాడాడు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా వేదికగా ప్రేమలు వికసిస్తున్నాయి. పెళ్లయిన వారు కూడా తప్పుదోవ పడుతున్నారు. తాజాగా, నల్గొండ జిల్లాలో మనసు కలిచి వేసే సంఘటన ఒకటి చోటుచేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం అయిన ప్రియుడి ▸▸వివరాలు 2లో

## చంద్రబాబు పోరాడుతున్నారు మరి రేవంత్ ఏం చేస్తున్నారు

రాహుల్ గాంధీని తీసుకొచ్చి కాంగ్రెస్ నేతలు వరంగల్ లో రైతు డిక్లరేషన్ చేయించిన విషయాన్ని గుర్తు చేస్తూ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రైతు డిక్లరేషన్ వల్ల వరంగల్ రైతులు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేసిన రైతులను నిండా ముంచారని ఆరోపించారు. రైతుల విషయంలో చిత్తశుద్ధి ఉంటే రాహుల్ గాంధీ మళ్లీ వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ అమలుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు.. రైతు డిక్లరేషన్ లో మొట్ట మొదటి అంశం రైతు రుణ మాఫీ మాఫీని సాగదీసి సాగదీసి అమలును ప్రకటించినా ... 50 శాతం మంది రైతులకు ఇంకా రైతు రుణ మాఫీ కాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీని నమ్మి అనేక మంది రైతులు కొత్తగా రుణాలు తీసుకోగా వారి రుణాలను మాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కౌలు రైతులకు ఏడాదికి రూ 15 వేలు ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి కౌలు రైతుల గురించి మాట్లాడడం లేదన్నారు. కౌలు రైతులను మరిచిపోయినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ఏం శిక్ష వేయాలి ? రైతు బంధు నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగవేసిందని చెబుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టడానికి ఇటీవల రైతు భరోసాను ప్రకటించారని ఆరోపించారు. అన్ని పంటలకు మద్ధతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ విస్మరించిందన్నారు. మద్ధతు ధరపై తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రైతు కూలీలకు సంవత్సరానికి రూ 12 వేలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ గ్రామాల్లో నిలదీయాలని పిలుపు నిచ్చారు. ధరణితో నష్టం జరిగిందని కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందన్నారు. పాత ధరణి వ్యవస్థనే బాగుందని రైతులు అంటున్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం ఊదరగొట్టినా నకిలీ విత్తనాలను కట్టడి చేయడానికి ఏ మాత్రం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు.. సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని., వరంగల్ అభివృద్ధికి కేసీఆర్ మొదలు పెట్టిన పనులను ముందుకు తీసుకెళ్లకుండా రేవంత్ రెడ్డి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. మూమునూరు ఎయిర్ పోర్టుకు రాణి రుద్రమా పేరు పెట్టాలని, దీనిపై కేంద్ర మంత్రి,, ముఖ్యమంత్రికి లేఖ రాస్తామని చెప్పారు. ఆగస్టు 6న జయశంకర్ జయంతి ఉత్సవాలను వరంగల్ లో తెలంగాణ జాగృతి పెద్ద ఎత్తున నిర్వహిస్తుందన్నారు. రైతుల పొలాల్లోకి కృష్ణా, గోదావరి నీళ్లను మళ్లించాలని తెలంగాణ ఉద్యమం సాగిందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడక ముందు 12– 13 సంవత్సరాల్లో 789 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి అప్పటి ప్రభుత్వం దాదాపు 400 మంది రైతు కుటుంబాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలెదన్నారు. మిగితా వాళ్లకు చట్టరీత్యా సహాయం చేయలేకపోతే... తెలంగాణ జాగృతి తరపున 389 మంది రైతు కుటుంబాలకు నాలుగేళ్ల పాటు ప్రతీ నెల 4500 పెన్షన్ గా అందించామన్నారు. రైతుల సమస్యలపై, రైతుల కోసం తెలంగాణ జాగృతి సంస్థ ఎంతో కృషి చేసింద న్నారు. రైతు సమస్యలను తీరడంపై శాస్త్రవేత్తలతో కూడా తెలంగాణ జాగృతి చర్చలు జరిపిందని, రైతుల కోసం కేసీఆర్ రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టారని, మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువులను బాగు చేశారని చెప్పారు. ఈ సమావేశంలో దాస్యం విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### తప్పులను కప్పిపుచ్చుకోవడానికి
## దుర్మార్గపు ఆలోచనలు

గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌కు గురైన విద్యార్థులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీశ్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురుకుల హాస్టల్‌కు వెళ్లి క్షుణ్నంగా పరిశీలించారు. ప్రతిపక్షం పరామర్శించేందుకు వెళ్తుంటే ఎందుకంత భయమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. ఆనాడు ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల విద్యార్థిని మృతదేహాన్ని నిర్బంధాల మధ్య హైదరాబాద్ నుంచి తరలించారని తెలిపారు. నేడు ఫుడ్ పాయిజన్ అయి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల విద్యార్థులను దొంగచాటుగా పోలీ సుల బందోబస్తు మధ్య తరలిస్తున్నారని మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులకు పట్టెడన్నం కూడా పెట్టలేని దిక్కుమాలిన రేవంత్ సర్కారు.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి దుర్మార్గపు ఆలోచనలు చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు.

## భారీ వానలు..

ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది. సోమవారం నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. పలుచోట్ల బలమైన ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షం కురిసింది. నిజామాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డ, వికారాబాద్, జయశంకర్, ములుగు, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా కరీంనగర్ జిల్లా బోర్నపల్లిలో 8.8, కామారెడ్డి జిల్లా గాంధారిలో 7.6 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

### ఏపీలో ఎవరిపై
## అక్రమ కేసులు పెట్టడం లేదు

వంగలపూడి అనిత క్లారిటీ ఇచ్చారు. ఆదివారం పాయకరావుపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కమిటీ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొని మాట్లాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి నామినేటెడ్ పదవులు వస్తున్నాయని స్పష్టం చేశారు. పనిచేసిన కార్యకర్తకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. ఒకప్పుడు వ్యవసాయం అంటే రైతులకు కష్టంగా ఉండేదని... ఇప్పుడు తాము రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని నొక్కిచెప్పారు. అతి తక్కువ వడ్డీలతో రుణాలు, విత్తనాలు, ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆర్గానిక్ వ్యవసాయం చేసే రైతుల సంఖ్య కూడా పెరుగుతోందని వెల్లడించారు. రాజకీయాల్లో యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు హోంమంత్రి అనిత. తమ ప్రభుత్వంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. 2029 నాటికి పాయకరావుపేటలో స్టీల్ ఫ్లాంట్ అందుబాటులోకి వస్తోందని.. పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు పెట్టుబడుల కోసం సింగపూర్ వెళ్లారని...రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం ఎంతో కష్టపడతున్నారని ఉద్ఘాటించారు. చంద్రబాబు ఏపీలో పర్యటించినప్పుడు పరదాలు కట్టడం లేదని... కూటమి పాలనలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నామని చెబుతున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## తెలంగాణలో భాజపా ఒంటరిగానే పోటీ

**హైదరాబాద్**, **(నినాదం):** తెలంగాణలో భాజపా ఎప్పటికీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సింగిల్‌గానే బరిలో ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల అనారోగ్య పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. హాస్టళ్లలో విద్యార్థులకు సరైన

# బెదిరింపులకు భయపడొద్దు

సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తాము చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలన్న కాంగ్రెస్ గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. కాకతీయ టెక్స్ టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో రూపొందించిన 137 కోట్ల రూపాయల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో 297 కోట్ల రూపాయలకు పెరిగాయన్నారు. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు 167 కోట్ల రూపాయలు దోచుకోవాలనుకున్నారని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు కు పరిశ్రమలను తెప్పించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడి చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదన్న కేటీఆర్, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తామన్నారు. తెలంగాణ లోని ప్రతీ ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయలు బాకీ ఉన్నదన్నారు.. చారాణ కోడికి బారాణ మసాలా అన్నట్టు స్వయం సహాయక బృందాలకు 3000 కోట్ల రూపాయలు ఇవ్వాల్సిన రేవంత్ ప్రభుత్వం కేవలం 300 కోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోమంటున్నదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క– సారక్క, రాణి రుద్రమ వారసురాళ్లయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలని పిలుపు నిచ్చారు. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధువేసి ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ క్యాడర్ ను కేసీఆరే వచ్చిండని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించాలని కోరారు.

కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు జనవరిలోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేసుకునేదని, అందుకే ఆయన సిఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదన్నారు. టైంకి యూరియా, ఎరు వులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉం డే అర్హత లేదన్నారు. ఆజంజాహి మిల్లు మూతపడడంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్, వలస పోగా అలా వలస పోయిన వాళ్లందర్నీ స్వరాష్ట్రం లో తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలం లో కేసీఆర్ చెప్పారని, అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారత దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారన్నారు.. బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, పట్టుదల, నిజాయితీ కారణంగా కేరళకు చెందిన కీటెక్స్ సంస్థ 2400 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టిందన్నారు. దాంతో పాటు జంగ్ వన్ అనే కొరియా సంస్థ, గణేష్ అనే బొంబాయి సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడంతో 2022– 23 నాటికి ఒక టెక్స్ టైల్ పార్క్ లో ఒక యూనిట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. శిక్షణ పొందుతున్న ఆడబిడ్డలకు కాకతీయ టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగాలు వచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. శ్రామికులుగా సూరత్ కు వలస పోయిన కార్మికులను తిరిగి పారిశ్రామికులుగా తెలంగాణకు రప్పించేందుకు కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడికొండలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన షెడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరుపయోగంగా మారాయన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బండ ప్రకాష్, మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య, విద్యా రంగాలకుకేంద్రం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది

కల్పన, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ విద్య, వైద్యా రంగాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నారని, అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.23 కోట్ల 75 లక్షల కేంద్ర నిధులతో 'క్రిటికల్ కేర్ బ్లాక్' నూతన భవనాన్ని నిర్మించామని, మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది నియా మకం, మెయింటెన్స్ అంతా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని, వాటిని వెంటనే సమకూర్చి క్రిటికల్ కేర్ బ్లాక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రులకు సకాలంలో నిధులు విడుదల చేసి సేవలకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.దేశం అభివృద్ధికి విద్య, వైద్యం చాలా ముఖ్యమని, అందుకే మోదీ ప్రభుత్వం ఈ రంగాలకు అత్యంత ప్రాముఖ్యనిస్తోందని అన్నారు. యూపీఏ హయాంలో 2014 15 బడ్జెట్‌లో విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728 కోట్లు కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే 2025 26 మోదీ సర్కార్ 1 లక్షా 28 వేల 650 కోట్ల రూపాయలు కేటాయించిందని అన్నారు. అంటే దాదాపు విద్యా బడ్జెట్ ను డబుల్ చేశారని అన్నారు. కేంద్రం ఆయుష్మాన్ భారత్ వంటి విప్లవాత్మకమైన పథకాలు తీసుకొచ్చాక ప్రజలపై భారం చాలా తగ్గిందని, నూటికి 39 రూపాయల 40 పైసలు మాత్రమే భారం పడుతోందని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులున్న వారికైతే 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందుతోందని తెలిపారు.వైద్య రంగంలో తీసుకువచ్చిన అభివృద్ధి, విప్లవాత్మక మార్పులు కూడా చాలా ఉన్నాయని, గత 11 ఏళ్లలో ఏయిమ్స్ ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంఖ్య 30కి పెరిగాయని అన్నారు. గత ప్రభుత్వాల పాలన నాటికి దేశవ్యాప్తంగా 7 మాత్రమే ఉండేవని, మోదీ పాలనలో 30కి పెరిగాయని అన్నారు. 2014 లో 387 ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు మాత్రమే ఉంటే నేడు వాటిని రెట్టింపు 780 చేశారని, ఎంబీబీఎస్ సీట్లు గతంలో 51 వేలు మాత్రమే ఉండేవని, మోదీ వచ్చాక మెడికల్ సీట్ల సంఖ్యను 1 లక్షా 18 వేలకు పెంచారని అన్నారు. గతంలో 31 వేల పీజీ సీట్లు మాత్రమే ఉంటే నేడు 74 వేలకుపైగా సీట్లు అందుబాటులోకి తీసుకొచ్చార ని వివరించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జిజిహెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ పాల్గొన్నారు.

# భయం గుప్పిట్లో 'సంస్మరణం'

ఏజెన్సీలోని అడవులను పోలీసులు జల్లెడ పడుతున్నారు.

**అప్రమత్తమైన పోలీసులు...**

మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలోని పోలీసు యంత్రాంగం అప్రమత్తమయింది. చత్తీస్గఢ్ మహారాష్ట్ర సరిహద్దు గోదావరి పరివాహ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కాళేశ్వరం, పలిమెల, మహాదేవపూర్, కాటారం, మల్హర్, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూ డెం, వాజేడు, పేరూరు, వెంకటాపురం (నూగూరు) పోలీస్ స్టేషన్ల పరిధిలోని అటవీ గ్రామాలలో గత కొన్ని రోజులుగా పోలీసులు అనునిత్యం అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. గొత్తికోయ గూడెలలో సోదాలు చేస్తున్నారు. కొత్త వ్యక్తులు కనబడితే వారిని వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అనుమానితులకు, ముఖ పరిచయం లేని వారికి ఆశ్రయం ఇవ్వవద్దని, నక్సలైట్లకు సహకరించవద్దని హెచ్చరిస్తున్నారు. ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని బ్రాహ్మణపల్లి చెక్ పోస్ట్, తిమ్మంపేట క్రాస్ రోడ్, కోమటిపల్లి క్రాస్ రోడ్, కమలాపురం, ఏటూరునాగారం ఐటీడీఏ క్రాస్ రోడ్, ఏటూరునాగారం వై జంక్షన్, ముళ్ళకట్ట బ్రిడ్జి వద్ద, జగన్నాధపురం క్రాస్ రోడ్, వెంకటాపురం, కన్నాయిగూడెం, లక్ష్మీపురం, గుట్టల గంగారం తదితర ప్రాంతాల్లో రహదారుల పై నిత్యం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

**ఫెర్రీ పాయింట్ల పై ప్రత్యేక దృష్టి...**

చత్తీస్ ఘడ్ నుండి వాజేడు , వెంకటాపురం మండలాలలోని గోదావరి నది పరివాహక ప్రాంతాల గ్రామాల మీదుగా పడవలు, నావలపై గోదావరి నది దాటి ఏటూరునాగారం అటవీ ప్రాంతంలోకి మావోయిస్టులు వచ్చే అవకాశం ఉండడంతో ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాలలోని పలు గోదావరి ఫెర్రీ పాయింట్ల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. గోదావరి ఫెర్రీ పాయింట్ల వద్ద తనిఖీల కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

**టార్గెట్లను అప్రమత్తం చేసిన పోలీసులు...**

అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో గ్రామాలలోని, మండల కేంద్రాలలోని ప్రజా ప్రతినిధులను, రాజకీయ నాయకులను పోలీసులు అప్రమత్తం చేశారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మావోయిస్టులు తమ ఉనికి చాటేందుకు ఏదైనా దుశ్చర్యకు పాల్పడే అవకాశాలు ఉండడంతో వారోత్సవాలు ముగిసే వరకు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని టార్గెట్ లకు, రాజకీయ నాయకులకు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. తమకు తెలియకుండా అటవీ గ్రామాలలో పర్యటనలకు వెళ్లవద్దని, సాధ్యమైనంతవరకు వారోత్సవాలు ముగిసే వరకు అటవీ ప్రాంతాలలో పర్యటనలను రద్దు చేసుకోవాలని రాజకీయ నాయకులకు ఏజెన్సీలోని పోలీసులు సూచించినట్లు సమాచారం.

**గిరిజనుల్లో టెన్షన్.. టెన్షన్...**

మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల విజయవంతం చేయాలని ఒక ప్రక్క మావోయిస్టులు పిలుపునివ్వడం, మరోపక్క పోలీసులు నిత్యం అడవి గ్రామాల్లో సోదాలు, తనిఖీలు నిర్వహించడంతో జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలోని ఏజెన్సీ గ్రామాల్లో ఎప్పుడేం జరుగుతుందోనని ఏజెన్సీ ప్రజానీకం ఆందోళన చెందుతోంది.

# గతంలో జరిగిన తప్పులు సరిదిద్దాలనే సింగపూర్

సింగపూర్‌లో వేలాది తెలుగు ప్రజలు ఉండేందుకు ఆనాటి ఆలోచనలే కారణం. ప్రపంచంలో 120కి పైగా దేశాల్లో తెలుగు ప్రజలు ఉన్నారు. ఒక వ్యక్తి ఫౌండేషన్ ద్వారా సింగపూర్ గౌరవప్రదమైన దేశంగా ఎదిగింది. సింగపూర్‌లో 40వేల మంది తెలుగు ప్రజలు ఉన్నారంటే గర్వంగా ఉంది. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్ ప్రభుత్వం ఉచితంగా తయారు చేసి ఇచ్చింది. 2019 తర్వాత సింగపూర్ ప్రభుత్వాన్ని తప్పు పట్టే పరిస్థితి తెచ్చారు. ప్రభుత్వ బ్రాండ్ పోతే ఏపీ నష్టపోతుందని సింగపూర్ ప్రభుత్వానికి చెప్పా. గతంలో జరిగిన తప్పులు సరిదిద్దాలని సింగపూర్ పర్యటనకు వచ్చా'' అని చంద్రబాబు వివరించారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడ చూసినా తెలుగువారున్నారంటే ఆ క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ప్రపంచంలో తెలుగు ప్రజలు శాసించేందుకు ఆయన విజనరీ కారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30లక్షల మంది తెలుగు ప్రజలు ఉన్నారని లోకేశ్ తెలిపారు. ''రాష్ట్రంలో రాజకీయాలు, రాష్ట్ర పరిస్థితుల గురించి నా కంటే మీకే బాగా తెలుసు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో సైకో పాలన, విధ్వంస పాలన చూశాం. ఎన్నికల సమయంలో కొందరు దాదాపు 6 నెలలు ఏపీకి వచ్చి కష్టపడ్డారు. రాష్ట్రాన్ని దారిలో పెట్టే విషయంలో కష్టపడినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గతంలో చంద్రబాబు అరెస్టయినపుడు ఇదంతా మనకు అవసరమా అని బ్రాహ్మణి అడిగింది. అదే సమయంలో హైదరాబాద్‌లో 45వేల మంది ఐటీ నిపుణులు చంద్రబాబు వెంట ఉంటామని చెప్పారు. ఐటీ నిపుణులు అండగా నిలబడ్డారు.. అదే మాకు కొండంత ధైర్యం ఇచ్చింది. తెలుగు జాతి అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలిచేందుకు కష్టపడాలని ఆరోజే నిర్ణయించుకున్నా. దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో సింగపూర్‌ను రోల్ మోడల్‌గా తీసుకుంటున్నాం'' అని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, టీజీ భరత్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# దంపతులను నమ్మించి మోసం

టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వ్యవహారంపై ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలు విషయాలను డీసీపీ వెల్లడించారు. సంతానం కలగని దంపతులను ఆస్పత్రి నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత మోసగించారని చెప్పారు. ''సంతానం కలగకపోవడంతో రాజస్థాన్‌కు చెందిన దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు వెళ్లారు. దంపతులకు డాక్టర్ నమ్రత పలు పరీక్షలు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని.. సరోగసీ ద్వారా పొందవచ్చని చెప్పారు. రూ.30లక్షలు ఖర్చు అవుతుందన్నారు. సరోగసీ కోసం విశాఖకు చెందిన దంపతులను ఒప్పించానని నమ్రత చెప్పారు. వారు రూ.5లక్షలు అడిగారని తెలిపారు. దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నామన్నారు. విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్ అని చూపించారు. కొన్నాళ్ల తర్వాత విశాఖ ఆస్పత్రిలో ఓ బాబును దంపతులకు ఇచ్చారు.

సరోగసీకి అంగీకరించిన మహిళ అదనంగా డబ్బు అడుగుతున్నారన్నారు. డాక్టర్ అడిగిన అదనపు డబ్బులు కూడా దంపతులు ఇచ్చారు. ఈ కేసులో నమ్రత అసలు సరోగసీ చేయలేదు. శిశువు వద్దనుకున్న అస్సాంకు చెందిన ఒక మహిళకు రూ.90వేలు చెల్లించారు. ఆమెకు శిశువు పుట్టగానే తీసుకున్నారు. ఆ తర్వాత దంపతులకు అనుమానం వచ్చింది. దీంతో డీఎన్ఏ టెస్టు చేయించారు. ఈ క్రమంలో శిశువు ఆ దంపతులకు చెందినది కాదని తేలింది. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు చాలా నిబధనలు ఉల్లంఘించారు. ఆ ఆస్పత్రికి సరైన అనుమతులు లేవు.. చాలా ఫిర్యాదులు కూడా ఉన్నాయి. డాక్టర్, సిబ్బంది ఎవరూ సరైన నిపుణులు కాదు. ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్‌కు 2021లోనే గడువు తీరింది. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారు. దీనిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. అందుకే ఆస్పత్రిని మూసివేస్తున్నట్లు కోర్టుకు చెప్పారు. ఆస్పత్రిని చాటుమాటుగా నిర్వహిస్తున్నందున అధికారులు గుర్తించలేకపోయారు. ఇది సరోగసీ కాదు.. చైల్డ్ ట్రాఫికింగ్. న్యాయవాదినని చెప్పుకొని నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశాం. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేశాం'' అని డీసీపీ రశ్మీ పెరుమాళ్ వివరించారు.

## ధన్‌ఖడ్ రాజీనామా.. ఏం జరిగిందో ఆయనే చెప్పాలి : ఖర్గే

మల్లికార్జున ఖర్గే బదులిస్తూ.. ''రాజ్యసభలో రైతులు, పేదలు, అంతర్జాతీయ విషయాలు లేదా విదేశాంగ విధానం తదితర అంశాలను మేం లేవనెత్తినప్పుడు మాట్లాడేందుకు మాకు ఎప్పుడూ అవకాశం ఇవ్వలేదు. ఉప రాష్ట్రపతి రాజీనామాకు సంబంధించి విషయాలేవీ నాకు తెలియవు. ధన్‌ఖడ్ ఎప్పుడూ ప్రభుత్వ పక్షమే. అది ఆయనకు–మోదీకి మధ్య వ్యవహారం. దానిపై మాకు ఎటువంటి సమాచారం లేదు. ఏం జరిగిందో ఆయనే చెప్పాలి'' అని అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడిని మారుస్తున్నారా?

అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ఆ విషయాలన్నీ తర్వాత మాట్లాడుతానని.. ఇప్పుడు చెప్పలేనన్నారు. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కేపీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే, రెండు కీలక పదవులు ఆయన చేతిలోనే ఉన్న నేపథ్యంలో..

త్వరలోనే ఆయన స్థానంలో కొత్తవారిని నియమించనున్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్‌లో ఊహాగానాలు మొదలయ్యాయి. అనారోగ్య కారణాలతో వైదొలగుతున్నట్లు పేర్కొన్నప్పటికీ విపక్ష పార్టీలు మాత్రం అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి

స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచనలను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు. ముంబయిలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగనుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు. యునెస్కో 12 మరాఠా కోటలను ప్రపంచవారసత్వ స్థలాలుగా గుర్తించిందని.. ఇందులో 11 మహారాష్ట్రలో, ఒకటి తమిళనాడులో ఉన్నాయన్నారు. సల్హేర్ కోటలో మొఘలులు ఓడిపోయారని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ శివనేరిలో జన్మించారన్నారు. ఖండేరిలో సముద్రం మధ్యలో ఒక కోట ఉందని.. శత్రువు ఆయనను ఆపాలని కోరుకున్నా.. శివాజీ మహారాజ్ అసాధ్యాన్ని సాధ్యం చేశాడని తెలిపారు. ప్రతాప్‌గఢ్ కోటలో అఫ్జల్ ఖాన్ ఓడిపోగా.. విజయదుర్గ్‌లో రహస్య సొరంగాలున్నాయని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ దూరదృష్టికి ఈ కోట సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. తాను రాయ్‌గఢ్ సందర్శించిన సమయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ముందు నమస్కరించే అవకాశం తనకు లభించిందని తెలిపారు.

## బ్యాంకుల నిర్వచనం మారింది

సంవత్సరంలో వీటి బిజినెస్ టర్నోవర్ రూ.17వేల కోట్లు. క్రెడిట్, డిపాజిట్ నిష్పత్తి 66.7 శాతం. కూకట్ పల్లి, మలక్ పేట్, అమీర్ పేట్ తదితర ప్రాంతాల్లో క్రియాశీలకంగా ఉన్నాయి' అని చెప్పారు. తెలంగాణ మోడల్ 'పాథ్'....'సహకార బ్యాంకులు లాభాపేక్షతో కాకుండా, ఖాతాదారుల ప్రయోజనాల కోసం కమ్యూనిటీ ఆధారిత సేవలను అందిస్తున్నాయి. కేర్(కమ్యూనిటీ ఫోకస్డ్, అఫర్డబుల్ & యాక్సెసిబుల్ క్రెడిట్, రిలేషన్‌షిప్ బేస్డ్ బ్యాంకింగ్, ఎంపవరింగ్ లోకల్ ఎంటర్‌ప్రెన్యూర్స్) మోడల్‌లో పని చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగ బ్యాంకుల అభివృద్ధికి పాథ్ (పాలసీ సపోర్ట్, యాక్సెస్ టూ డిజిటల్ టూల్స్, ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, హైబ్రిడ్ ఫైనాన్స్ ఎకోసిస్టమ్స్) మోడల్‌ను అనుసరిస్తుంది. యువత, వెనుకబడిన వర్గాలకు స్వయం ఉపాధి రుణాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు రుణ అనుసంధానాలు, గ్రీన్ లోన్స్ వంటి పథకాలను ప్రోత్సహిస్తున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ ప్రెసిడెంట్ అనిరుధ్ గుప్తా, టిబారుమల్ జ్యూవెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రాంభరోసే గుప్తా, సోమాని ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ అశోక్ కుమార్ సోమాని, అగ్రసేన్ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ ఖేడియా, సీనియర్ వైస్ ఛైర్మన్ నవీన్ కుమార్ అగర్వాల్, వైస్ ఛైర్మన్ సురేష్ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్టా లవ్...

కోసం ఓ మహిళ దారుణానికి ఒడిగట్టింది. కొడుకును బస్టాండ్‌లో ఒంటరిగా వదిలేసి ప్రియుడితో వెళ్లిపోయింది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. నల్గొండకు చెందిన ఓ మహిళకు కొన్నేళ్ల క్రితం పెళ్లయింది. దాదాపు రెండు సంవత్సరాల ఓ కొడుకు కూడా ఉన్నాడు. అయితే, కొన్ని నెలల క్రితం ఆమెకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఆమెను తన వెంట వచ్చేయమని ప్రియుడు గత కొంతకాలం నుంచి అడుగుతూనే ఉన్నాడు. గత రెండు మూడు రోజుల నుంచి అతడి వేధింపులు ఎక్కువయ్యాయి. ఆమె అతడి మాటను కాదనలేకపోయింది. ఇంటినుంచి కొడుకుతో పాటు నల్గొండ బస్టాండ్‌కు వచ్చింది. కొద్దిసేపటి తర్వాత ప్రియుడు కూడా అక్కడికి చేరుకున్నాడు. ప్రియుడు అక్కడికి చేరుకున్న తర్వాత ఆమె తన కొడుకును బస్టాండ్‌లోనే వదిలేసి బయటకు వెళ్లిపోయింది. బయట వేచి ఉన్న ప్రియుడితో పాటు బైకుపై జంప్ అయింది. పాపం పిల్లాడు.. తల్లి ఎంతకీ తిరిగి రాకపోవటంతో పిల్లాడు భయపడ్డాడు. అటు, ఇటు తిరగటం మొదలెట్టాడు. బాలుడ్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది సీసీటీవీ కెమెరాల ఆధారంగా తల్లి ఆనవాళ్లు గుర్తించారు. తర్వాత ఆమె భర్తకు సమాచారం ఇచ్చారు. బిడ్డను పోలీసులకు అప్పగించారు. ఇక, సీసీటీవీ ఫుటేజీల్లో ఆ మహిళ ప్రియుడితో వెళ్లిపోతున్న దృశ్యాలు ఉన్నాయి.

## మద్యం స్కాంలో జగన్ వేలకోట్లు దాచుకున్నారు

పయ్యావుల కేశవ్ ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ రూ.200 కోట్లు అయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అండ్ కో చేసిన లిక్కర్ స్కాం రూ. 3500 కోట్లు అని షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్ అక్రమాలు బయటకు వస్తాయనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మంత్రి పయ్యావుల ధ్వజమెత్తారు. తూర్పుగోదావరిజిల్లా: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో మద్యం పేరుతో సామాన్య ప్రజలను దోచుకున్నారని ఆరోపించారు. ఆదివారం చాగల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు గ్రామసభలో మంత్రి పయ్యావుల కేశవ్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి మంత్రి పయ్యావుల కేశవ్ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల మీడియాతో మాట్లాడారు. మద్యం స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ సక్రమమేనని.. అక్రమం కాదని స్పష్టం చేశారు. ఏపీలో అనేక ప్రాంతాల్లో డెన్‌లు ఏర్పాటుచేసి వేలకోట్లు జగన్ అండ్ కో దాచుకున్నారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ రూ. 200 కోట్లు అయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అండ్ కో చేసిన లిక్కర్ స్కాం రూ.3500 కోట్లు అని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఏపీ స్కామ్ చాలా పెద్దదని ఆరోపించారు. జగన్ అక్రమాలు బయటకు వస్తాయనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఇసుక స్కామ్‌లో ఎంత అవినీతికి పాల్పడ్డారనే విషయం త్వరలోనే బయటకు వస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను జగన్ రెడ్డి చెడగొడితే.. ఇప్పుడు చంద్రబాబునాయుడు నిలబెడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ ఉద్ఘాటించారు.

## ఏపీకి మరో భారీ పరిశ్రమ

స్టీల్ ప్లాంట్ లిమిటెడ్‌కు ప్రోత్సాహకాలిస్తూ, ప్యాకేజీని విస్తరిస్తూ ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్, నీటి కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన చర్యలకి ఆమోదించింది. సున్నపురాళ్ల పల్లె పరిధిలో ఎకరా రూ. 5 లక్షల చొప్పున 1100 ఎకరాల భూములని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. జనవరి 2026 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు ప్రారంభించాలని నిర్దేశించింది ఏపీ ప్రభుత్వం. ఏప్రిల్ 2029 నాటికి స్టీల్‌ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని దిశానిర్దేశం చేసింది. జనవరి 2031 నాటికి స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులు ప్రారంభిస్తామని ప్రతిపాదనల్లో తెలిపింది జేఎస్‌డబ్ల్యూ ఏపీ స్టీల్ లిమిటెడ్ సంస్థ. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సంస్థకు ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్, జలవనరులు, పరిశ్రమలు, రెవెన్యూ, ఆర్థిక శాఖ అధికారులని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ వీసీ అండ్ చైర్మన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్‌కు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పరిశ్రమలు వాణిజ్య శాఖ కార్యదర్శి వై.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

# పరిశుభ్రతపై పట్టింపేది..!

**గ్రామాలలో కనిపించని స్వచ్ఛత**
**ప్రధానమైన సమస్య పారిశుధ్యం**
**కానీ పట్టించుకోని అధికారులు**

**కోదాడ,జూలై 27(నినాదం):** పల్లెల్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. గ్రామల అభివృద్ధితోపాటు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలే తీసుకోవడంలేదు. వర్షాకాలంలో పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బ్లీచింగ్, శానిటేషన్ చేయాల్సిన పనుల గురించి పట్టించుకోకపోవడం లేదు. అధికారుల గ్రామాల సందర్శన లేక ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి అస్తవ్యస్తంగా మారాయి. సర్పంచులు లేక అధికారులు రాక సమస్యలు ఎవరికి చెప్పు కోవాలో తెలియని పరిస్థితి నెలకొంది...అనంతగిరి మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామానికి ఒక్క మండల స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించింది. తమ శాఖ పనులతో పాటు, ఈ అదనపు బాధ్యతలు చూడడంలో అధికారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల సందర్శన సరిగ్గా జరగడం లేదు. దీంతో పరిశుభ్రత లోపించింది. గ్రామంలో ఇంటి పన్ను నల్లా బిల్లుల చెల్లింపులు, మురుగు కాల్వల నిర్వహణ, తాగునీటి సమస్య వీధిలైట్లు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ, శానిటేషన్, చెత్త తొలగింపు, ఉపాధి హామీ పనుల తనిఖీ, ప్రభుత్వం చేపట్టే పథకాల నిర్వహణ, గ్రామ అభివృద్ధి పనులు, గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన అధికారులు అవేమీ పట్టించుకోవడం లేదని విమర్శలు వెత్తుతున్నాయి. తమ గోడు చెప్పుకునేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చినా.. అధికారులు అందు బాటు లో ఉండడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వల నిర్వహణ లేక చెత్త పేరుకుపోయి. నెలల తరబడి చెత్త తొలగింపు లేక దుర్వాసన వెదజల్లుతుంది. తడి, పొడి చెత్త సేకరణ నిలిచి అస్తవ్యస్తంగా మారింది. దీంతో వ్యాధులు పెరిగిపో యే పరిస్థితి నెలకొంది. గ్రామస్తులు అధికారులకు సమస్యలు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇలా ఉంటే రోగాలు రావా...?**

వెంకట్రాంపురం పదవ వార్డులోని బొడ్రాయి బజార్ వీధిలో పరిస్థితి. బురదనిరు వరద నీరు చేరి నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుంది. సిమెంటు రోడ్డు కనిపించని పరిస్థితి. దీంతో అటువైపుగా అటువైపుగా వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వర్షాకాలం సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉండడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు దృష్టి సారించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.



## పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది

**రేవల్ల కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్రాపురం**



పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. కాలువలో పూడిక తీయకపోవడం వల్ల వర్షాకాలం కావున దోమల బెడద ఎక్కు వగా ఉంది. తీసిన కాలువలో మట్టిని తొలగించక పోవడంతో తిరిగి కాలువలలో పడి మళ్లీ బురద మయంగా మారుతు న్నాయి. అంతేకాకుండా గ్రామంలో చాలాచోట్ల వీధిలైట్లు వెలగడం లేదు. గ్రామాల పర్యవేక్షణ, సీజనల్ వ్యాధుల పట్ల చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల సమస్యలను పరిష్క రించాలి.

# భద్రాద్రి బ్యాంక్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశం

**ఖమ్మం, జూలై 27(నినాదం):** భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 28వ వార్షిక సర్వసభ్య సమావేశం ఖమ్మం, డాబాల బజార్‌లోని వాసవీ కళ్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు కన్నుల పండువగా జరిగింది. ఈ మహాజన సభకు బ్యాంకు వాటాదారులు హాజరుకాగా, బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార శాఖ అధికారి గట్టు గంగాధర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. బ్యాంక్ వైస్ చైర్మన్లు సన్నె ఉదయ్ ప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వర రావు రిసెప్షన్ కమిటీ సభ్యులుగా వ్యవహరించారు.






**వార్షిక నివేదిక, విస్తరణ ప్రణాళికలు**

సభకు అధ్యక్షత వహించిన బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక నివేదికను, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సభ్యుల ముందు ప్రవేశపెట్టి ఆమోదం పొందారు. గత 28 సంవత్సరాలుగా బ్యాంక్ అభివృద్ధి పథంలో ఎలా నడుస్తుందో సభ్యులకు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, మార్చి 31 నాటికి డిపాజిట్లు 598.96 కోట్లుగా, రుణాలు 365.99 కోట్లుగా, నికర లాభం ?880.31 లక్షలుగా ఉన్నాయని తెలిపారు. త్వరలోనే మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌గా అనుమతులు పొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బ్రాంచ్‌లు ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు. మొత్తం 23537 మంది సభ్యులతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.

**వక్తలు ప్రశంసలు..**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రంలోని అర్బన్ బ్యాంకులలో అగ్రగామి బ్యాంకుగా ఎదిగిందని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న జాయింట్ రిజిస్ట్రార్, జిల్లా సహకార శాఖ అధికారి గట్టు గంగాధర్ మాటాడుతూ భద్రాద్రి బ్యాంక్ ఖమ్మం జిల్లాకే తలమాణికంగా నిలిచిందని, 1997 అక్టోబర్ 4న ప్రారంభమైన బ్యాంక్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఇప్పటికి 23 శాఖలుగా విస్తరించడం అభినందనీయమని కొనియాడారు. ముందు ముందు ఈ బ్యాంక్ ఎంతోమందికి ఆర్థికంగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

**సామాజిక బాధ్యత, భవిష్యత్ ప్రణాళికలు**

బ్యాంక్ వైస్ చైర్మన్, ఆహ్వాన సంఘం సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్ మాట్లాడుతూ భద్రాద్రి బ్యాంక్ మనందరి బ్యాంక్‌గా జనం భావించుకుంటున్నారని, అనతి కాలంలోనే ఇది అందరి బ్యాంక్‌గా గుర్తింపు పొందిందని, బ్యాంకును అభివృద్ధి పథంలో నడపడంలో పాలకవర్గం, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఉద్యోగుల సహకారం, కృషి ఎంతో ఉందని తెలియజేశారు. బ్యాంక్ మరొక వైస్ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకు ప్రజల ఆర్థిక అవసరాలకే కాకుండా సామాజిక బాధ్యతగా సమాజంలోని అనేకమంది పీడితులకు అండగా నిలుస్తూ సేవలను అందిస్తోందని, వరదబాధితులకు, మున్నేరు ముంపు బాధితులకు ఇలా అనేకమంది బాధితులకు అండగా నిలుస్తూ ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. బ్యాంక్ ముఖ్య కార్య నిర్వహణాధికారి దాసరి వేణుగోపాల్ బ్యాంక్ అభివృద్ధిని, రాబోయే కాలంలో తీసుకొనబోయే చర్యలను సభ్యులకు సవివరంగా తెలిపారు. విచ్చేసిన వాటాదారుల సందేహాలకు వివరంగా సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు దేవత రాజారావు, బులుసు సాంబమూర్తి, మద్ది పిచ్చయ్య, రాజ్‌పురోహిత్ చెన్ సింగ్, వై.వి.యస్. రావు, రంగా నాగ శ్రీనివాస రావు, దారా జీవన్ రాం, కర్లపూడి నర్మద, కపిలవాయి జయప్రద, బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యులు సి.జి. శాస్త్రి, పైడిమర్రి సత్యనారాయణ, ప్రొఫెసర్ పసుమర్తి మధుసూధన రావు, బ్యాంక్ అన్ని శాఖల మేనేజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎల్.వి.యస్. ప్రసాద్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# బంగారం చోరీ కేసులో మహిళ అరెస్ట్

**14 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం**
**ఖమ్మం పట్టణానికి చెందిన మహిళగా గుర్తింపు**
**త్వరలో ఇతర నిందితులను పట్టుకుంటాం : డీఎస్పీ నరసింహ**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 27 ( నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పట్టణానికి చెందిన సాయి సంతోష్ జువెలరీ దుకాణం బంగారు దొంగతనం కేసు కు సంబంధించి హైటెక్ బస్టాండ్ లో ఖమ్మం పట్టణానికి చెందిన మేకల యశోద అనే మహిళను అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యశోద అనే మహిళ నేపాల్ కు చెందిన ఏ వన్ ప్రకాష్ అనిల్ కుమార్ తో కలిసి గుర్తు తెలియని మరో నలుగురు వ్యక్తులతో కలిసి చోరీకి పాల్పడ్డారని తెలిపారు .చోరీ అనంతరం నేపాల్ వెళ్లే క్రమంలో ఏ వన్ ప్రకాష్ అనిల్ కుమార్ తనకు బంగారు ఆభరణాలు ఇచ్చినట్లుగా నిందితురాలు అంగీకరించిందని అన్నారు. ఖమ్మం పట్టణంలో బంగారం అమ్మితే అనుమానం వస్తుందని హైదరాబాదులో అమ్మడానికి ఖమ్మం నుండి బయలుదేరిన నిందితురాలు హైటెక్ బస్టాండ్ లో అవసర నిమిత్తం బస్సు దిగగా అదే సమయంలో పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించగా ఏ సిక్స్ నిందితుడైన అమర్ బట్ గురా?గా పనిచేస్తూ ఉండేవాడని ప్రకాష్ అనిల్ కుమార్ గురా?గ పనిచేస్తూ సదరు మహిళతో సంబంధం ఏర్పరచుకున్నాడని పేర్కొన్నారు. సదరు మహిళ దొంగతనానికి పాల్పడ్డ నిందితునికి ఆర్థికంగా సహాయం చేయడమే గాక ఆశ్రయ మిస్తూ దొంగతనం చేయడంలో సహాయం చేస్తుండదని తెలిపారు. జ్యువలరీ షాప్ నుండి కూతవేటు దూరంలో యాజమాని లేని పాత ఇంటిని అద్దెకి తీసుకొని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడపడానికి వచ్చామని నమ్మబలికి రెక్కీ నిర్వహించి ఏ వన్ ప్రకాష్ అనిల్ కుమార్ జార?ండ్ కు చెందిన ఉత్తర ప్రదేశ్ కు చెందిన గుర్తుతెలియని వ్యక్తులతో కలిసి అదును చూసి దొంగతనానికి పాల్పడేవారని అన్నారు. తప్పించుకు తిరుగుతున్న ఇతర నిందితుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని ఇతర రాష్ట్రాల్లో గాలిస్తున్నామని పేర్కొన్నారు. నిందితురాలు నుండి 20 గ్రాముల నెక్లెస్, 44 గ్రాముల బ్లాక్ బీడ్స్ త్రీ పీస్, 29 గ్రాముల నెక్లెస్, నాలుగు గ్రాముల ఫ్యాన్సీ దండ, 16 గ్రాముల బిట్స్ మాల 10 గ్రాముల, వాలు గొలుసు ఏడు గ్రాముల బ్లాక్ బిట్స్ ఒక గ్రామం ఇయర్ టాప్స్ సుమారుగా 14 తులాల బంగారం ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సిఐ వెంకటయ్య ,ఎస్ఐ శివతేజ, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచనా.. పంచాయతీ భవనం

**శిథిలావస్థకు చేరుకున్న ఖానాపురంగ్రామపంచాయతీ**
**క్షణ క్షణం భయం భయంగా విధులు**
**నిర్వర్తిస్తున్న అధికారులు**

**కోదాడ,జూలై 27(నినాదం):** నూతన మండలంగా అనంతగిరి ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు నూతన భవనాలకు నోచుకోవడంలేదు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో,1600 జనాభా కల్గి ఉన్న గ్రామం ఖానాపురం అగ్రగామిగా ఉన్న, పంచాయతీ కార్యాలయానికి పక్కా భవనం మాత్రం లేదు. దీంతో 50 సంవత్సరాలుగా పంచాయతీ కార్యాలయ పనులన్నీ పీర్ల చావడిలోని నిర్వహి స్తున్నారు. అది కూడా నేడు శిథిలావస్థకు చేరింది. ఉన్న రెండు చిన్న గదుల్లో ఒకటి పంచాయతీ కార్యాలయం మరోకటి పంచాయతీ విధులు నిర్వహించడానికి ఉపయోగిస్తున్నారు.భవనం పైకప్పు పెచ్చులూడి, చువ్వలు తేలి ప్రమాదకరంగామారింది. పెచ్చులూడి ఎప్పుడు తమపైపడుతాయోనని రెండు శాఖల అధికారులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. వర్షం వస్తే భవన గోడలకు నెమ్ముచేరి, పంచాయతీ కార్యాలయ రికార్డులు, రెవెన్యూ రికార్డులు తడిసే ప్రమాదం ఉందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారూ. గోడలకు నెమ్ము చేరడంతో అవి ఎప్పుడు కూలుతాయోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామసభలు, రైతులకు అవగాహన సదస్సులు. నిర్వహించాలంటే ఇరుకు గదుల్లో గ్రామస్థులు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోందని గ్రామ పంచాయతీ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యాలయంలో కనీస మౌలిక వసతులైన మరుగుదొడ్లు మూత్రశాలలు కూడా లేవు. ఎప్పుడైనా మహిళా అధికారులు విద్యుత్ కు వచ్చినప్పుడు కానీ, వివిధ సమావేశాలకు హాజరైనప్పుడు కానీ సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. అతి త్వరలోనే గ్రామపంచాయతీ ఎన్నికల సైతం జరుగనున్న నేపథ్యంలో, ఈ గ్రామపంచాయతీలో విధులు నిర్వర్తించడం ఎలా అని అధికారులు మదనపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ పంచాయతీ నూతన భవనానికివెంటనే నిధులు మంజూరు చేసి, పక్కాభవనాన్ని నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.




# ముగిసిన జిపిఓ, లైసెన్స్ సర్వేయర్ పరీక్షలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 27 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిం చిన భూభారతి చట్టం అమలులో భాగంగా భాగంగా గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించుట కొరకు లైసెన్సు సర్వేయర్ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించినందుకు నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి రాంబాబు, కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వి. వెంకటేషులతో కలిసి పరిశీలించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్ పరీక్షకు 238 అభ్యర్థులకు 195 మంది,గ్రామ పరిపాలన అధికారి పరీక్షకు 80 మందికి 77 మంది హాజరయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, పిడి వివి అప్పారావు, ఎడిఎస్ఎల్ఆర్ శ్రీనివాసరెడ్డి ,ఆర్డిఓ వేణుమాధవ,రావు, సూపర్ ఇంటెండెంట్ సంతోష్ కిరణ్, తహసిల్దార్ కృష్ణయ్య, అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఏడాది క్రితం అదృశ్యం... నేడు ప్రత్యక్షం

**ఇతర దేశానికి వెళ్లిన వ్యక్తిని ఇండియాకు రప్పించిన వైనం**
**ఆచూకీ కోసం పోలీసుల ఆరు నెలల కష్టం**
**ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి అడ్రస్ కనుక్కున్న ఎస్సై చలిగంటి నరేష్**

**హుజూర్ నగర్,గరిడేపల్లి జూలై 27 ( నినాదం ) :** ఏడాది క్రితం అదృశ్యమైన వ్యక్తిని ఆరు నెలల పాటు కష్టపడి గరిడేపల్లి ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు బృందం సంబంధిత వ్యక్తి ఆచూకీ తెలుసుకొని కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన సంఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కుతుబ్ షా పురంలో జరిగింది. స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం కుతుబ్ షా పురం గ్రామానికి చెందిన షేక్ జాన్ సైదులు కోదాడలో నివాసం ఉంటూ లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ఏడాది క్రితం భార్య అత్తమామలతో గొడవ జరిగి భార్యని విభేదించి కుతుబ్ షా పురం గ్రామంలో ఉంటున్నారు. అక్కడ నుంచి లారీ డ్రైవర్ గా పనిచేస్తూ ఇతర రాష్ట్రాలకు సమీప దేశాల్లో వివిధ ప్రాంతాలకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మరోసారి భార్య అత్తమామలతో గొడవ జరిగి ఎవరికి చెప్పకుండా లారీ లో లోడును దించేందుకు భూటాన్ దేశానికి వెళ్లి అతను అక్కడే ఉండిపోయి లారీని మరో డ్రైవర్ తో పంపించాడు.తరచూ లారీ లోడ్లు తీసుకుని భూటాన్ పరిసర ప్రాంతాలకు వెళుతుండడంతో అక్కడ వ్యక్తులతో పరిచయమైంది. దీంతో వారి సహకారంతో అక్కడ మొక్కజొన్న ఫ్యాక్టరీలో పనిచేస్తూ జీవనం సాగించాడు. భర్త కనిపించకపోవడంతో భార్య ఆస్మా గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఫిర్యాదు చేసింది. పోలీసులు షేక్ జాన్ సైదులు పై మిస్సింగ్ కేస్ నమోదు చేశారు. ఇక అక్కడి నుంచి జాన్ సైదులు సమాచారం కోసం గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆరు నెలలుగా కష్టపడ్డారు. సదరు జాన్ సైదులు నెలకు ఒక సిమ్ మారుస్తుండటం, భూటాన్ దేశంలో సెల్ పనిచేయకపోవడంతో ఆచూకీ కనుగొనడం కష్టతరంగా మారింది.ఈ నేపథ్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గరిడేపల్లి ఎస్సై చాకచక్యంగా జాన్ సైదులు ను ఇండియాకు రప్పించారు. గత 20 రోజుల క్రితం జాన్ సైదులు హైదరాబాద్ కు చేరిన విషయం గుర్తించిన ఎస్సై నరేష్ అతని కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఇక హైదరాబాదులో అతని ఆచూకీ కోసం తమ సిబ్బందితో గాలించి ఎట్టకేలకు పట్టుకుని గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చారు. జాన్ సైదులు కుటుంబ సభ్యులు, భార్య ఆస్మా, సోదరులు ఎస్.కె జానీ బాబాను పిలిపించి వారికి అప్పగించినట్లు ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు. కాగా ఎస్ఐ చలి కంటి నరేష్ తో పాటు గరిడేపల్లి పోలీస్ సిబ్బంది నగేష్, విష్ణు, వెంకటేశ్వర్లు ఈ కేసులో కీలక పాత్ర పోషించారు.





# కాళేశ్వరంలో.. శ్రావణ సందడి

**భక్తులతో కళ కళ లాడిన కాళేశ్వర క్షేత్రం**

**మహాదేవపూర్ జూలై 27 (నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఆదివారం శ్రావణ సందడి నెలకొంది. శ్రావణమాసం మూడవ రోజు ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం నుండే వివిధ ప్రాంతాల నుండి భక్తులు కాళేశ్వర క్షేత్రానికి చేరుకొని గోదావరి నదిలో పుణ్యస్మానాల ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకాలు, శుభానంద దేవి ఆలయంలో మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. సాయంకాల సంధ్య సమయంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో లక్ష పత్రి పూజలను భక్తులు చేసుకున్నారు. దీంతో కాళేశ్వర క్షేత్రం భక్తులతో కళకళలాడింది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా దేవస్థాన అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో భక్తులు స్నానాల ఆచరించేందుకు గోదావరి నదిలో ఎక్కువ లోపలికి వెళ్లకుండా పోలీసులు తగు జాగ్రత్తలు చేపట్టారు.





**Muthoot Finance**

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: Muthoot Finance Limited, NH Bypass, Palarivattom, Kochi-682 028, Kerala, India. CIN: L65910KL1997PLC011300, Ph:+91 484 4804000, 2396884, 2394712. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

మొదటి వేలం తేదీ : 04.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 317/A - మెయిన్ రోడ్, బస్టాండ్ దగ్గర, భూపాలపల్లి (భూపాలపల్లి తాలూక్)

2వ వేలం తేదీ : 05.08.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.317/A - మెయిన్ రోడ్, బస్టాండ్ దగ్గర, భూపాలపల్లి, జిల్లా: - జయశంకర్ భూపాలపల్లి, 506169 (భూపాలపల్లి జిల్లా)

భూపాలపల్లి - (AP)(4201)- ZIP- 27, MSL- 22502, 26288,

మొదటి వేలం తేదీ : 04.08.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H - నం: 2 - 132 నుండి 2 - 137, ఎదురుగా: నగర పంచాయతీ, మెయిన్ రోడ్ పార్కల్ (పర్కల్ తాలూక్)

2వ వేలం తేదీ : 05.08.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, # 8-7-152 నుండి 158 వరకు, మొదటి అంతస్తు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్ - 506002 (వరంగల్ జిల్లా)

దంతాలు - (AP)(3371)- MHL- 526,

గమనిక:- వేలం వేసే తేదీ (04.08.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : వరంగల్
Date : 28.07.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు ... [illegible] ... SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ... [illegible]

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఏ తేదీ: 7-8-2023 | డిమాండ్ నోటీసు తేదీ: 24.06.2025 |
| --- | --- | --- |
| 1) వెంకటేశ్వర రావ్ కటికిరెడ్డి ... [illegible] 2) కటికిరెడ్డి లక్ష్మి ... [illegible] 3) ... [illegible] | రుణం మొత్తం రూ. 20,00,000/- | రూ. 18,44,215/- ... [illegible] |

KHMAMTF2111270005 ... [illegible]

తేదీ: 27.07.2025, ప్రదేశం: ఖమ్మం
అధీకృత అధికారి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

Chola Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ... [illegible]


| క్ర. సం. | రుణగ్రహీత/ల & సహ రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేదీ బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరాలు |
| --- | --- | --- | --- | --- |
| 1 | Loan A/C. No(S). :HL02HBD000005693 ... [illegible] | Rs. 23,17,739/- | 16.07.2025 10.07.2025 నాటికి రూ. 24,40,422/- ... [illegible] | [illegible] |
| 2 | Loan A/C. No(S). :HL24EIL000128068 ... [illegible] | Rs. 40,00,000/- | 16.07.2025 10.07.2025 నాటికి రూ. 41,74,532/- ... [illegible] | [illegible] |
| 3 | Loan A/C. No(S). :HL24EIL000128068 ... [illegible] | Rs. 25,00,000/- | 16.07.2025 10.07.2025 నాటికి రూ. 26,00,234/- ... [illegible] | [illegible] |

[illegible]

తేది: 16.07.2025
అధీకృత అధికారి, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

# ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ






**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం):** ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో ముందున్నా ఒక రాజకీయ రంగంలో వెనుకపడిపోతున్నామని రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలి ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. శ్రీరామ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఆర్యవైశ్య పట్టణ సంఘం, అనుబంధ సంఘాల విజయోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్షా కార్యదర్శులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ 1944 లో స్థాపించిన ఆర్యవైశ్య సంఘానికి ఒక ఘనమైన చరిత్ర ఉందన్నారు.ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుండి విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందించడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలోకూడా ముందుంటూ 80% పన్నులను ప్రభుత్వలకు చెల్లిస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు అయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని బిజెపి మోదీ అధికారంలోకి వచ్చాక అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ 10% కల్పించిన ఘనత మోదీకి బిజెపి పార్టీకి దక్కుతుందన్నారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం దాని అనుబంధ సంఘాల ఎన్నికల్లో ధర్మం గెలిసింది అనడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. ధర్మాన్ని నిలబెట్టుటకు ఆనాడు కురుక్షేత్ర యుద్ధం జరిగితే ఈనాడు ప్రజాస్వామ్యంలో ప్రజల చేత, ప్రజల కొరకు జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ధర్మం నిలపడి గెలిచింది అనేది వాస్తవమన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఈ ఆర్యవైశ్య పట్టణ సంఘ ఎన్నికల గురించి కొంత మంది ఎక్కువ ఆలోచిస్తున్నారు ఆలా అలోచించి చివరికి నవ్వుల పాలు కావద్దని విజ్ఞప్తి చేసారు. ఓటమిని అంగీకరించడం కూడా విజయానికి తొలిమెట్టు అవుతుందని దానికి తనే నిదర్శనమన్నారు. నూతనంగా గెలిసిన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్షా, కార్యవర్గం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా,మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధానకార్యదర్శి ఇల్లేందుల ప్రభాకర్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద పెయింటింగ్ కళాకారుడికి

## నిత్యావసర సరుకులు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీనియర్ పెయింటింగ్ కళాకారులుగా పనిచేసి ప్రమాదవశాత్తు పెయింటింగ్ చేస్తూ ప్రమాదానికి గురయిన నిరుపేద పెయింటర్ బ్రహ్మకి ఆదివారం ఆయనను పరామర్శించి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, 8000/-ల ఆర్థిక సహాయం అందజేశారు.అలాగే సీనియర్ వయోభారంతో ఇబ్బందులు పడుతున్న మరో పెయింటర్ ప్రకాశ్( సన్ ఆర్ట్స్)ని పరామర్శించి పండ్లను పంపిణీ చేశారు.అనంతరం బుసి ఆర్ట్స్ గా సేవలందించి మృతి చెందిన మరో సీనియర్ పెయింటర్ కళాకారుడు అనంత కృష్ణ స్వామి సంతాప సభ ఏర్పాటుచేసి ఆయన చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ పెయింటింగ్ కళాకారులుగా సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కళాకారులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిస్టులు కిషన్, మహదేవన్,చారి, లింబూరి లక్ష్మణ్, వేణు, సాయిబాబా, శ్రీను, శెట్టి, చందు, గంగాధర్, హన్మండ్లు,రాజు,బలవీర్,గణేష్,రాజ్ కుమార్,దేవ,రవి పాల్గొన్నారు.

### పలు శుభకార్యాలలో పాల్గొన్న

## మల్లి బాబు యాదవ్



**ఖమ్మం, జులై 27(నినాదం):** సింగరేణి మండలం కారేపల్లి కి చెందిన మారబోయిన రామచంద్రయ్య - రమాదేవిల కుమారుడు వంశీకృష్ణ- పావనిల వివాహ నిశ్చయ తాంబూల కార్యక్రమం, కామేపల్లి మండలం పింజరమడుగు తండాకు చెందిన గుగులోత్ సక్రాం- పద్మల కూతురు ఇందు- విజయ్‌ల వివాహ శు భకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ అఖిలభారత మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ వధూవరులకు అక్షింతలు వేసి నిన్ను నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన వీరప్రసాద్ నాగరాజు వెంకన్న, రమేషు ఉపేందర్ శ్రీను, ఎనిక రవీందర్, బాదావత్ నాగరాజు భూక్య నాగేంద్రబాబు పాడిబండ ప్రసాదు నారాయణ ఉపేందర్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆమెకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే





### ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత

**వైరా, జులై 27 (నినాదం):** ఆర్యవైశ్యులకు స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని రకాలుగా అండ దండలు గా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం గాని తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత అన్నారు. స్థానిక హరిహరసత అయ్యప్ప స్వామి మండపం నందు నందు జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యుల రాజకీయ చైతన్య ఆత్మీయ సమ్మేళనం నందు ఆమె పాల్గొని మాట్లాడుతూ. ఆర్యవైశ్యులు ఎక్కడ ఉన్నా ఎలా ఉన్నా తాను అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని. నిరుపేద ఆర్యవైశ్యులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని. రాజీవ్ యువ వికాస్ అందేటట్లు చూస్తానని. ధైర్యంగా మన హక్కుల కోసం మనం పోరాడాలని మన నిష్పత్తి ప్రకారం మనకు రాజకీయ సీట్లు కల్పించాలని రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు అత్యధిక సీట్లు ఇప్పించాలని. ఆర్యవైశ్య యువత రాజకీయాల్లోకి రావాలని తన వంతు కర్తవ్యం గా ఎక్కడినుండి ఏ ఆర్యవైశ్యుడు పోటీ చేసిన తాను వచ్చి వారి తరఫున ప్రచారం చేస్తానని ఆమె తెలియజేసినారు. వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ తాను మొదటి నుండి ఆర్యవైశ్యులకు అండదండగా ఉంటున్నానని. తాను ఈరోజు ఈ స్థానంలో ఉండటానికి ఆర్యవైశ్యులు యొక్క సహాయ సహకారాలు మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఎన్నటికీ నేను వారిని మర్చిపోను అని ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ నుండి రాకేష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయినా ఆర్యవైశ్యుల కోసం కృషి చేయాలని తద్వారా మాత్రమే మంచి ఫలితాలను సాధించగలుగుతామని ఉన్నతమైన పదవులు లభిస్తాయని. రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఆర్యవైశ్యులం కలిసి పోరాడుదాం అని 10 సీట్లు గెలిపించుకుందామని. ఇప్పటికే ప్రభుత్వాలు ఆర్యవైశ్య కార్పొరేషన్ల కోసం స్థలాలు కేటాయించారని వాటి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేసినారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి ఆర్య వైశ్యులు రాజకీయాల్లోకి ముందుకు రావడం లేదని వెనుక ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నారని. ఇకనుండి అయినా ముందుకు వస్తే కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల వాళ్లకి అండగా ఉంటుందని రాజకీయాల్లో ముందుకు వచ్చిన శ్రీ కొణిజేటి రోశయ్య కి ఎన్నో పదవులు ఇచ్చి ముఖ్యమంత్రిని, గవర్నర్ ని, ఆర్థిక మంత్రిని చేసిందని రాబోయే ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్యులకు తగిన స్థానం కల్పిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం అన్న సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు కోడుమూరి దయాకర్, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, బుర్ర రాజశేఖర్, శీలం నర్సిరెడ్డి, సీతారాములు, కొప్పురావూరి వెంకటేశ్వరరావు, రంగా జనార్ధన్, మిట్టపల్లి రాఘవరావు, గ్రంధి ప్రవీణ్ పెనుగొండ ఉపేంద్రరావు, మీట్టపల్లి శ్రీనివాసరావు, తాడికొండ రాము, అనుమోలు భాస్కరరావు, గుండెల రవికుమార్, రాయల నాగేశ్వరరావు, మైలవరపు శ్రీను, కొప్పురావూరి శబరి, వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు రాయల ఈశ్వరి, మిరియాల నాగశ్రీలత, పెండ్యాల రోజా, మిట్టపల్లి మంజుల, అనుములు కుమారి, గుండెల శబరి తదితరులు పాల్గొని ఆర్యవైశ్యుల ఐక్యత కు అందరూ కృషి చేయాలని కొనియాడారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్



**ఖమ్మం, జులై 27(నినాదం):** అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్రమోహన్ వివి పాలెం సొసైటీ నందు యూరియా మరియు డిఏపి స్టాక్ ను పరిశీలించడం జరిగింది. సొసైటీ మరియు ప్రైవేట్ డీలర్లు తప్పనిసరిగా యూరియా, ఇతర ఎరువుల స్టాక్ బోర్డును విధిగా షాప్ నందు తెలిసే విధంగా ఉంచాలని, అదేవిధంగా ఎం ఆర్ పి కంటే ఎక్కువగా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించడం జరిగింది. అదేవిధంగా వివి పాలెం సొసైటీ నందు కొంతమంది రైతులతో ముచ్చటించటం జరిగింది. రైతులను యూరియా, ఇతర ఎరువు కట్టలు సకాలంలో అందుతున్నాయా లేదా సరిపోయినంత ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏంసి చైర్మన్ హనుమంతరావు, వివి పాలెం సొసైటీ చైర్మన్ రావూరు సైదులు బాబు, వైస్ చైర్మన్ రావెళ్ల శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య , ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు , సొసైటీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు , మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, , ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్యాలయ వ్యవసాయ టెక్నికల్ అధికారి పవన్ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారి శిరణ్మయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కౌకూర్ అభివృద్ధికి మైనంపల్లి ప్రత్యేక కృషి

### కాంగ్రెస్ నాయకుడు మల్లికార్జున్



**అల్వాల్, జులై27 (నినాదం):** కౌకూర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అని కాంగ్రెస్ నాయకుడు తడిమెల మల్లికార్జున్ అన్నారు. మౌలాలి విద్యుత్ శాఖ అధికారులు కౌకూర్ కాలనీ పరిసరాల ప్రాంతాలను. బస్తీలలో క్షేత్ర సాయి పరిశీలన విద్యుత్ అధికారులు తో కలిసి మల్లికార్జున్ పర్యవేక్షించారు. కౌకూర్ బస్తీలలో విద్యుత్ ప్రమాదాలను తగ్గించడానికి సురక్షిత విద్యుత్తు అందించడానికి తగిన చర్యలు చేపట్టినట్టు మల్లికార్జున్ తెలిపారు.

# రిజర్వేషన్లు అమలు చేయాలి

### బిఆర్‌పిఎస్ ఫౌండర్ మహంకాళి బిక్షపతి



**జవహర్‌నగర్, జులై 27 (నినాదం):** ప్రైవేట్ రంగంలో బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రైవేటు విద్యాసంస్థలు ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కచ్చితంగా అమలు అయ్యేటట్టు చూడాలని బిఆర్పిఎస్ అధ్యక్షుడు మహంకాళి బిక్షపతి పేర్కొన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థానిక బాలాజీ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ 50 జ్ఞానమాల సందర్భంగా మహనీయులకు పూలమాలవేసి వందనం సమర్పించారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై అవగాహన సదస్సును 50వ వారంలో నిర్వహించాలని తలచామని కార్పొరేషన్ పరిధిలోని బోనాల పండుగ సందర్భంగా ప్రజలు బోనాల పండుగలో నిమగ్నమై ఉన్నందున భారత రాజ్యాంగం పై అవగాహన సదస్సును వాయిదా వేశామని ఈ సదస్సు అతి త్వరలోనే జరుపుతామని రాజ్యాంగంపై ప్రముఖులతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు బహిరంగ సభను ఏర్పాటు చేయడం కోసం అతి త్వరలోనే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ హక్కుల సాధనలో అహర్నిశలు కృషి చేస్తూ సామాజిక న్యాయం కోరుతూ ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లను అమలు అయ్యేటట్టు నాయకులపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టం అమలు చేయాలని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.

# గిరిజన హక్కుల గర్జన కరపత్రాల ఆవిష్కరణ



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9 నుండి 11వ తేదీ వరకు తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తండాలు, మండల కేంద్రాల్లో గిరిజన హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆగస్టు 11వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు గిరిజన హక్కుల గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షుడు ఎం ధర్మనాయక్ ప్రొఫెసర్ శంకర్ నాయక్ పూర్యా నాయక్, మీర్పేట్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు. హాము నాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వి రామ్ కుమార్ నాయక్. మీర్పేట చందానగర్ తాను నాయక్ విగ్రహం దగ్గర విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజ్యాంగంలోని గిరిజన హక్కులను కాపాడుకుందాం,అడవులు, భూముల నుండి గిరిజనులను గెంటివేయడాన్ని ఆపాలి,గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై పోరాడుదాం అనే నినాదాలతో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవాన్ని జరుపుతున్నట్లు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదివాసీ గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవాన్ని హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని 1994 లో ఐక్యరాజ్యసమితి తీర్మానించిందని అన్నారు. అందులో భాగంగా గిరిజనులను చైతన్యం చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా గిరిజన హక్కుల దినోత్సవంగా జరుపుతున్నామని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత రాజ్యాంగంలో ఆదివాసీ గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను గతంలో ఎన్నడులేని విధంగా కాలరాసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టపెట్టేందుకు గిరిజన హక్కులను కాలరాస్తూ నూతన అటవీ సవరణ చట్టాన్ని 2023లో ఆమోదించిందని ఆరోపించారు. దీనివలన కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు అడవుల నుండి గెంటి వేయబడి నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ,క్రిస్టియన్ మతాల ప్రభావం వలనా ఆదివాసి గిరిజనులు తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ప్రత్యేక సంస్కృతి,భాష,ప్రకృతి ఆరాధనా వంటి ఆచారాలు కలుషితం కావడం వలన గిరిజన తెగల ఉనికి ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజన తెగల ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2027లో నిర్వహిస్తున్న జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ విశ్వాసాలు లేక ప్రకృతి ఆరాధికులు అనే ప్రత్యేక కాలాన్ని పొందుపరచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గిరిజనులకు ఇచ్చిన 16 రకాల వాగ్దానాలను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ గిరిజనులను మోసం చేస్తుందని విమర్శించారు. సామాజిక న్యాయాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెపుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు గిరిజన శాఖకు గిరిజన మంత్రిని ఎందుకు నియమించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై రాబోయే కాలంలో పోరాడేందుకు ఉద్యమ కార్యాచరణను ఆగస్టు 11న జరిగే గిరిజన హక్కుల గర్జన లో ప్రకటిస్తామని తెలిపారు. గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాన్య నాయక్ బన్సీలాల్ ,గోపాల్, భాష ,శంకర్, శ్రీనివాస్, నగేష్, రామ్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపద్యంలో.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం) :** జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్న నేపద్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటి నిల్వలు, లోతట్టు ప్రాంతాలలో వరద ముప్పు ఏర్పడే అవకాశం ఉందని,చెరువుల క్రింది భాగంలో మత్తడి పోస్తున్నందున అటువైపు వెళ్లకుండా దూరంగా ఉండాలన్నారు. అందువలన ప్రజలు ముందు జాగ్రత్తలు పాటించాలని, అత్యవసరమయితే తప్ప బయటకు వెళ్ళకుండ ఉండాలన్నారు. విద్యుత్ తీగలు తెగినచోట దూరంగా ఉండాలని, తమ పిల్లలను ఒంటరిగా, స్నేహితులతో ఈతకు పంపవద్దని, పిల్లల గురించి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, కంటికి రెప్పలా చూసుకోవలసిన భాద్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని, స్నేహితులతో కలిసి దూర ప్రాంతాలకు పంపవద్దని, పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ చనిపోయే ప్రమాదం ఉందన్నారు. రోడ్డు పై చెట్లు విరిగి పడిపోవడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరు వేళ్లే మార్గాంలో అప్రమత్తంగా ఉండాలని, ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మేటు దరించాలని, ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వారు తమ పరిధిలోని సంబందిత పోలీస్ వారికి లేదా డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల కోసం నిర్విరామంగా కృషి చేయడానికి పోలీస్ సిబ్బంది ఎల్లవేళల సిద్దంగా ఉందన్నారు.

## మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా రవినాయక్



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ఆదేశం మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర జిల్లా అతిరథ మహా నాయకులకి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి నాతోటి కార్పోరేటర్లకి పార్టీ నాయకులకి మిత్రులకి కార్యకర్తలకి నాయొక్క హృదయపూర్వక ధన్యవాదాలు నాకు నా మీద నమ్మకం తో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్లస్టర్ 1 జనరల్ సెక్రెటరీగా నియమించినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు బిజెపి పార్టీ బలోపేతం కోసం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని నన్ను గుర్తించి జిఎస్ పదవికి అర్హుడని ఇచ్చినటువంటి పెద్ద మనుషులకి పేరు నిలబెడతానని మాటిస్తూ వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# దేశానికే ఆదర్శం తీజ్ వేడుకలు



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** సేవాలాల్ బంజారా సంఘం పీజీ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల బంజారా సంస్కృతి సంప్రదాయాల ఉట్టిపడే విధంగా తీజ్ వేడుకలు సందర్భంగా పెళ్లి కానీ అమ్మాయిలు ఈరోజు గోధుమ నానబెట్టడం జరిగింది. సేవాలాల్ బంజారా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కోర్ర మోతిలాల్ నాయక్ మరియు సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు గిరిజన సంఘం నాయకుడు అంజయ్య నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు అనంతరం మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ బంజారా సంస్కృతి సాంప్రదాయాన్ని చాటి చెప్పే పండుగలలో అతిముఖ్యమైన తీజ్ పండగ ఈ పండుగ దేశవ్యాప్తంగా బంజారాల ఆత్మగౌరవ ప్రతి కలలుగా దర్శనమిస్తాయి కరువు నుండి కాపాడే ప్రకృతి పండగ తొమ్మిది రోజుల సంబరాలు కఠోర నియమాలు పెళ్లి కానీ ఆడపిల్లల ఆటపాటలు అన్న చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధాలు లోకం సుభిక్షంగా ఉండాలని తీజ్ పండగ బంజారా లు నిర్వహిస్తారు అంత పవిత్రమైన పండుగ తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు లేకపోవడం బాధాకరం మా సంస్కృతిని అగౌరపరుస్తూ పవిత్రమైన తీజ్ పండుగను గుర్తించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు ఈ పండగ సెలవు దినంగా ప్రకటించి ఉంటే చదువుకున్న ఆడపిల్లలు తండాలో టీ ఉత్సవాలు జరుపుకునే అవకాశం ఉండేది. అయినప్పటికీ పట్టణ ప్రాంతంలో చదువుకుంటున్నా కాలేజీలో బంజారా ఆడపిల్లలు తమ సంస్కృతి పండుగ అయిన తీజ్ పండుగను జరుపుకుంటున్నారు. తొమ్మిది రోజులు బతుకమ్మ పండుగ మాదిరిగానే మా మొలకల తీజ్ పండగ తొమ్మిది రోజులు పవిత్రంగా జరుపుకుంటాం బతుకమ్మ పండుగ కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే జరుపబడితే మా బంజారా తీజ్ దేశవ్యాప్తంగా జరుపుకుంటారు మా లంబాడి జాతి అడవిలో బ్రతుకుతూ ప్రపంచంలో ప్రకృతిని సేవ చేస్తూ సంస్కృతి సంప్రదాయం నిలుపుకుంటూ ఏడుగురు దేవతలను నిత్యం పూజిస్తారన్నారు.

# బురదమయంగా రోడ్లు..

## వీధి కాలువలు లేక అవస్థలు పడుతున్న కాలనీవాసులు

**అరకులోయ, (నినాదం):** మండలంలోని పద్మాపురం పంచాయతీ ఎండపల్లి వలస టీచర్స్ కాలనీలో వీధి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో ఆ వీధి కాలనీవాసులు రాకపోకలు సాగించడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్డుపై వర్షపు నీరంతా నిల్వ ఉండిపోయి పూర్తిగా బురదమయంగా ఉంటుంది. దీంతో ఆ రోడ్డులో కాళీ నడకన నడచి వెళ్లడానికి, వాహనాలతో వెళ్లడానికి కూడా పలు అవస్థలు పడుతున్నామని అంటున్నారు. కొన్ని సందర్భంలో ద్విచక్ర వాహనదారులు జారి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కాలువ లేకపోవడంతో వర్షం కురిసినప్పుడు మురుగు నీరు అంతా నివాసగృహాల పరిసరాల్లో నిల్వ ఉండి పోతుండడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని కాలనీవాసులు అంటున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు అయింది. అయితే పంచాయతీ రాజ్ శాఖ అధికారులు టీచర్స్ కాలనీలో జనసాంద్రత ఉన్న చోట సీసీ రోడ్డును నిర్మించకుండా ఎండపల్లి వలసలోని గంగమ్మ గుడి సమీపంలో ఉన్న ఒకే ఒక నివాస గృహానికి సీసీ రోడ్డును నిర్మించారు. దీంతో టీచర్స్ కాలనీవాసులు పంచాయతీరాజ్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాసులకు అవసరమైన చోట సీసీ రోడ్డు నిర్మించకుండా, అవసరం లేని చోట రోడ్లు నిర్మించడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులకు సీసీ రోడ్లు వీధి కాలువలు నిర్మించాలని పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి టీచర్స్ కాలనీలో వీధి కాలువలు సీసీ రోడ్లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## తల్లిపై నెట్టింట అసభ్యకర ట్రోలింగ్..

### మాజీ మంత్రి రోజా కొడుకు షాకింగ్ కామెంట్స్



**అమరావతి, (నినాదం):** వైసీపీ నాయకురాలు రోజా సెల్వమణి ఈ మధ్య మీడియా ముందు కన్నీరు పెట్టుకుంది. తన కొడుకును హగ్ చేసుకున్న ఫొటోలను మార్ఫింగ్ చేసి తనకు పంపించారని.. మెంటల్‌గా చాలా డిస్టర్బ్ అయ్యాడని చెప్పింది. ఇలాంటి ఆగడాలు ఆపాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ క్రమంలో ఆ అబ్బాయి ఇంటర్వ్యూ వైరల్ అవుతోంది. ఈ క్రమంలో రోజా ఇతరుల పర్సనల్ విషయాల గురించి మాట్లాడటంపై తన ఉద్దేశాన్ని చెప్పుకొచ్చాడు ఆమె కొడుకు. పొలిటికల్ లీడర్స్ తప్పు చేసిన నాయకుడి గురించి మాట్లాడకుండా వాళ్ల ఫ్యామిలీని లాగడం చాలా పెద్ద మిస్టేక్ అని.. ఈ మధ్య అందరూ ఇదే చేస్తున్నారని చెప్పుకొచ్చాడు. ఈ పద్ధతి మానుకోవాలని కోరుకున్నాడు. దీనిపై కామెంట్స్ చేస్తున్న నెటిజన్లు.. కొడుకుకు ఉన్న బుద్ధి తల్లికి లేదని కామెంట్స్ చేస్తున్నారు. అంటే మా అమ్మ తప్పు చేసిందని చెప్తున్నావా అని ఇంకొందరు పోస్టులు పెడుతున్నారు. ఇక తన కెరీర్‌ను ఎలా మలుచుకోబోతున్నాడని అడగ్గా.. ఇరవై ఏళ్ల వయసు వచ్చే సరికి సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇస్తానని, హీరోగా మారుతానని తెలిపాడు. ఆ తర్వాత అవకాశం చూసుకుని రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తానని చెప్పుకొచ్చాడు. తన తల్లిదండ్రులతో ఈ విషయం గురించి ఇప్పటికే చర్చించినట్లు చెప్పాడు. దీంతో నెటిజన్లు తన ముందు చూపు గురించి ప్రశంసిస్తున్నారు. యూత్ ఇలా లైఫ్‌ను డిజైన్ చేసుకోవాలని సూచిస్తున్నారు.

## వైజాగ్‌లో ఘనంగా కావడి యాత్ర



**అమరావతి, (నినాదం):** శ్రావణమాసం తొలి ఆదివారం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన కావడి యాత్ర ఘనంగా జరిగింది. ఇందులో నగరానికి చెందిన మార్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాధవధార వద్ద ప్రారంభమైన కావడియాత్రలో సుమారు 1000 మందికి పైగా మార్వాడీలు పాల్గొన్నారు. మాధవధార, కంచరపాలెం, తాడిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, గురుద్వారా, మద్దిలపాలెం మీదుగా బీచ్ రోడ్ వరకూ జరిగిన కావడియాత్రలో పిల్లలు, పెద్దలు, మహిళలు అంతా కాషాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. ప్రకృతి పట్ల మనకున్న నమ్మకాన్ని చూపించడం, కృతజ్ఞత తెలుపడమే ఈ యాత్ర లక్ష్యమని మార్వాడీలు పేర్కొన్నారు.

## రూ.4,500 కోట్లతో కడప స్టీల్‌ప్లాంట్

# తొలి దశ పనులు ప్రారంభం




**అమరావతి, (నినాదం):** కడప జిల్లా సున్నపురాళ్లపల్లెలో స్టీల్ ప్లాంట్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం చర్యలు చేపట్టింది. ప్లాంట్ ఏర్పాటుపై JSW ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. దీంతో రూ.4,500 కోట్ల పెట్టుబడితో స్టీల్‌ప్లాంట్ తొలి దశ పనులు ప్రారంభించబోతున్నారు. ఈ ప్లాంట్ కోసం ప్రభుత్వం సున్నపురాళ్లపల్లెలో 1,100 ఎకరాలు కేటాయించింది. ఇక తొలి దశలో ప్లాంట్ ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి యూనిట్ల స్థాపన జరుగుతుంది. ఈ ప్లాంట్ రాష్ట్రంలో ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి దోహదపడనుంది. అలాగే, రూ.11,850 కోట్ల పెట్టుబడితో రెండో దశ పనులు పూర్తి చేయనున్నారు. ఈ దశలో ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం, అదనపు యూనిట్ల నిర్మాణం జరుగుతుంది. సంవత్సరానికి 1 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ ప్రారంభం కానుంది. రెండో దశ పూర్తయిన తర్వాత, మొత్తం ఉత్పత్తి సామర్థ్యం సంవత్సరానికి 3 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి.. తెలుగు ప్రజల సహకారం కీలకం

## సీఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** సింగపూర్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తెలుగు ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు. పెట్టుబడుల ప్రోత్సాహం లక్ష్యంగా ఆయన పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా సౌత్‌ఈస్ట్ ఆసియా నుంచి వచ్చిన తెలుగు ప్రజల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తన హయాంలో మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు స్థాపించామని గుర్తుచేశారు. అప్పట్లో ఈ చర్యపై విమర్శలు వచ్చినప్పటికీ, భవిష్యత్తు అంతా ఐటీ, నాలెడ్జ్



ఎకానమీదేనన్న దృష్టితో ముందడుగు వేశానన్నారు. తెలుగు జాతి నాలెడ్జ్ ఎకానమీలో ముందుండాలంటే ఐటీ రంగాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ దృష్టికోణంతో ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు స్థిరపడే అవకాశాలు ఏర్పడ్డాయని చెప్పారు. ప్రస్తుతం సింగపూర్‌లో 40 వేల మంది తెలుగు ప్రజలు ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్ ప్రభుత్వం ఉచితంగా రూపొందించి అందించిందని గుర్తు చేశారు. 2019 తర్వాత ఏర్పడిన పరిస్థితుల వల్ల సింగపూర్ ప్రభుత్వానికి రాష్ట్రంపై నమ్మకం తగ్గిందని, రాష్ట్ర బ్రాండ్ ప్రతిష్ఠ క్షీణించడం వల్ల నష్టాలు జరిగాయని తెలిపారు. గతంలో జరిగిన పొరపాట్లు సరిచేసే ఉద్దేశంతోనే తన ఈ పర్యటన చేపట్టినట్లు వెల్లడించారు.

## మీరు ఆట మొదలు పెట్టారు.. మేం ముగిస్తాం

### టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య తెలిపారు. ఈ క్రమంలో పెట్టుబడుల కోసం సీఎం సింగపూర్ పర్యటనకు వెళ్లారని పేర్కొన్నారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ పాలన పై ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య విమర్శలు గుప్పించారు. ఈ తరుణంలో ఇవాళ(ఆదివారం) రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు జరుగుతుందని తెలిపారు. ఇటీవల మద్యం కుంభకోణం కేసులో అరెస్టైన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి రేషన్ బియ్యం అక్రమాలతోనూ లింకులు ఉన్నాయని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య ఆరోపించారు. ఈ క్రమంలో లిక్కర్ స్కామ్‌లో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు జరిగిన లావాదేవీలన్నీ బయటపడుతుననాయని అన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. "మీరు ఆట మొదలు పెట్టారు.. మేం ముగిస్తాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో జే బ్రాండ్ మద్యంతో రాష్ట్ర ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వారికి ఉరిశిక్ష వేయాలని గోరంట్ల బుచ్చయ్య కోరారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎందుకు అడ్డుకోలేదు? అని బుచ్చయ్య చౌదరి ప్రశ్నించారు.

# వైఎస్ జగన్‌కు ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేదు



## మంత్రి నిమ్మల సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, (నినాదం):** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి ఆరోపించారు. ఈ క్రమంలో గత ఏడాది జరిగిన ఎన్నికల్లో వైసీపీకి కేవలం 11 సీట్లు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని మంత్రి నిమ్మల ఫైరయ్యారు. ఈ క్రమంలో వైఎస్ జగన్‌కు ప్రజాస్వామ్యంలో ఉండే అర్హత లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తోందని తెలిపారు. ఈ తరుణంలో సీఎం చంద్రబాబు కావాలా.. వైఎస్ జగన్ కావాలో ప్రజలే తేల్చుకోవాలి అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

# ఆ క్రెడిట్ సీఎం చంద్రబాబుకే..

## మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

**అమరావతి, (నినాదం):** ఏపీలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నష్టపోయిన రాష్ట్రాన్ని.. పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతుందో అందరూ చూస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో %ూాచీ=%  ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడ చూసినా తెలుగువారు ఉన్నారంటే ఆ క్రెడిట్ సీఎం చంద్రుబాబుకే దక్కుతుందన్నారు. ప్రపంచంలో తెలుగు ప్రజలు శాసించేందుకు ఆయన విజనరీ కారణమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది తెలుగు ప్రజలు ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టింది నందమూరి తారక రామారావు అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఆనాడు ఐటీ అంటే కంప్యూటర్లు తిండి పెడతాయా? అని కొందరు విమర్శలు చేశారు. అలాగే, సీఎం చంద్రబాబు ఇంజినీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసినప్పుడు కూడా విమర్శించారు. కానీ ఈ రోజు ఆ కంప్యూటర్లతోనే తెలుగు వాళ్ళు ప్రపంచాన్ని శాసిస్తున్నారు. ఆది విజనరీ అంటే.. అదీ సీబీఎన్ బ్రాండ్ అని మంత్రి నారా లోకేష్ పునరుద్ఘాటించారు. సింగపూర్‌లో జరుగుతున్న ఈ తెలుగు ప్రవాసుల సమావేశానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, ఇతర ఫార్ ఈస్ట్ దేశాల నుంచి పెద్ద ఎత్తున తెలుగువారు తరలి వచ్చారని తెలిపారు. ఇక,



ఏపీలో గత ఐదేళ్లలో సైకో పాలన, విధ్వంస పాలన చూశాం అన్నారు. ఎన్నికల సమయంలో కొందరు దాదాపు ఆరు నెలలు ఏపీకి వచ్చి కష్టపడ్డారు. గతంలో చంద్రబాబు అరెస్టయినప్పుడు ఇదంతా మనకు అవసరమా అని నారా బ్రాహ్మణి అడిగింది. అదే సమయంలో హైదరాబాద్‌లో 45 వేల మంది ఐటీ నిపుణులు చంద్రబాబు వెంట ఉంటామని చెప్పారు. ఐటీ నిపుణులు అండగా నిలబడ్డారు. అదే మాకు కొండంత ధైర్యం ఇచ్చిందని మంత్రి లోకేష్ వెల్లడించారు. తెలుగు జాతి అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా నిలిచేందుకు కష్టపడాలని ఆ రోజే నిర్ణయించుకున్నా అన్నారు. దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# సింగపూర్‌లో భారత హైకమిషనర్‌తో ఏపీ సీఎం భేటీ..

## కీలక అంశాలపై చర్చలు

**అమరావతి, (నినాదం):** భారత హైకమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. సమావేశంలో మంత్రులు పి.నారాయణ, నారా లోకేష్, టీజీ భరత్‌తో పాటు ఏపీ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. వివిధ రంగాల్లో సింగపూర్ ప్రగతి, గ్రోత్ రేట్ , ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాలను భారత్ హై కమిషనర్ శిల్పక్ అంబులేకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను తెలియజేశారు. ఈ సందర్భంగా శిల్పక్ అంబులే మాట్లాడుతూ.. ఇండియాతో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని తెలిపారు. భారత్ లో ప్రత్యేకించి ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని తెలిపారు. సింగపూర్ ప్రభుత్వంలో, స్థానిక పారిశ్రామిక వర్గాల్లో సీబీఎన్ బ్రాండ్ కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గతంలో సింగపూర్ తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని సీఎం గుర్తు చేశారు. కొన్ని కారణాల వల్ల రాజధాని అమరావతి ప్రాజెక్టు నుంచి సింగపూర్ బయటకు వెళ్లిందని తెలియజేశారు. సింగపూర్ తో రాజధాని నిర్మాణ భాగస్వామ్యం విషయంలో అలా జరిగి ఉండకూడదని.. తన పర్యటనలో కొన్ని రికార్డులను సరి చేసేందుకు ప్రయత్నం చేస్తానని చంద్రబాబు అన్నారు. ఏపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలు, పెట్టబడులకు గల అవకాశాలను ఆయన వివరించారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు ఏపీలో ఇప్పటికే పట్టాలెక్కాయని వివరించారు. ఇండియా క్వాంటం మిషన్ లో క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు




వెల్లడించారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని తెలియజేశారు. డిఫెన్స్, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్ సంస్థలకు రాయలసీమ ప్రాంతంలో అనువైన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఇండియాకు సింగపూర్ నుంచి పెట్టుబడులు రావాలి.. వాటికి ఏపీ గేట్ వేగా ఉంటుందని సీఎం చెప్పారు. ఏపీలో చేపడుతున్న ప్రాజెక్టులు గురించి మంత్రి నారాయణ వివరించారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమై సహకారాన్ని అందించాలని కోరారు. విద్యా రంగంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, తమ ఆలోచనలను మంత్రి నారా లోకేష్? వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి వివరించి.. ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## ఆగస్టు 15 నుంచే మహిళలకు

# ఉచిత బస్సు ప్రయాణం

**అమరావతి, (నినాదం):** ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తుంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను అమలు చేసింది. ఈ తరుణంలో సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకటి. ఈ పథకం ఎప్పుడెప్పుడు అమలవుతోందా అని రాష్ట్రంలోని మహిళలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు ఇటీవల వచ్చే నెల(ఆగస్టు) 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించిన విషయం విదితమే. ఈ తరుణంలో తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మహిళలకు ఉచిత బస్సు పథకం పై కీలక విషయాన్ని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్నవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. 5 రకాల బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ తరుణంలో ఆటో డ్రైవర్లకు కూడా ఆగస్టు 15న ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీన అర్హులైన



వితంతువులకు పెన్షన్ పంపిణీ చేస్తామన్నారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం జిల్లా పరిధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి అచ్చెన్నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం వర్తిస్తుందని క్లారిటీ ఇచ్చారు.

## 25 ఏళ్ళ చరిత్రలో.. తొలిసారి

# శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు విడుదల చేశాం

## మంత్రి నిమ్మల


**తిరుమల, (నినాదం):** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారిని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఇవాళ(ఆదివారం) తెల్లవారుజామున కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గం ద్వారా కాలినడకన తిరుమల కొండకు చేరుకొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక, తిరుమల పవిత్రతను కాపాడేలా, పూర్వ వైభవం వచ్చిందని ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఈ క్రమంలో దైవ దర్శనానికి వచ్చే లక్షలాది భక్తులకు, అన్నదానం తో పాటు ఇతర అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. తిరుమల ఆధ్యాత్మికతను, పవిత్రతను కాపాడేలా కూటమి ప్రభుత్వం(%ూా +శీజవతీఅవవత్%) చర్యలు తీసుకుంటోంది. ఈ తరుణంలో ఇవాళ తిరుమల(%ఱఅతీబఝఱశ్రీఝ%) శ్రీవారిని దర్శించుకుని యువతకు లక్షలాది ఉద్యోగాలు రావాలని, అమరావతి పోలవరం ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి కావాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో గతేడాది రాయలసీమలో రిజర్వాయర్లన్ని నిండి, ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. హంద్రీనీవా ద్వారా



3850 క్యూసెక్కుల కృష్ణా జలాలను అడివిపల్లి రిజర్వాయర్ నింపి, హంద్రీనీవా కాలువ ద్వారా భవిష్యత్తులో తిరుపతికి తాగు పారిశ్రామిక అవసరాలకు నీటిని అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. 25 ఏళ్ళ చరిత్రలో మొదటి సారి జులైలో శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు విడుదల చేసాం. శ్రీశైలం మల్లన్న చెంత నుంచి కృష్ణా జలాలను తీసుకొచ్చి, బాలాజీ రిజర్వాయర్లను అన్నింటిని నింపి, తిరుమలకు వచ్చే భక్తులకు తాగునీటి కొరత లేకుండా గోవిందుని చెంతకు తరలిస్తామని మంత్రి నిమ్మల వెల్లడించారు.

## కాలేయ వ్యాధి పట్ల
# అవగాహన అవసరం

కాలేయం మెదడు తరువాత శరీరంలో రెండో అతిపెద్ద, రెండో అత్యంత క్లిష్టమైన అవయవం. కాలేయం జీవక్రియలను, జీర్ణవ్యవస్థను నియంత్రించుటలో, శరీరంలోని వ్యర్ధపదార్థాలను తొల గించుటలో ఎంతగానో సహాయం చేస్తుంది. రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియ, జీవక్రియ, గ్రహించిన పోషకాల నిల్వ, విసర్జనకు సంబంధించిన కీలకమైన విధులను నిర్వహించడానికి ఇది బాధ్యత వహిస్తుంది. ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం (హెపటైటిస్) ప్రతి ఏటా జూలై 28న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వైరల్ హెపటైటిస్ గురించి అవగాహన పెంచడం, హెపటైటిస్ నిర్మూలిం చేలా ప్రపంచం నలుమూలల ఉన్న ప్రజలను ప్రోత్సహించడం, అలాగే హెపటైటిస్ తో బాధపడు తున్న లక్షలాది మందిని గుర్తించే లక్ష్యంతో ఈ రోజును ఏర్పాటు చేశారు. హెపటైటిస్-బి వైరస్ ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజు (జూలై 28) నాడు జరుప బడుతుంది. ప్రతి సంవత్సరం 100కి పైగా దేశాలలో ప్రదర్శనలు, ప్రచారాలు, కచేరీలు, టాక్ షోలు, ఫ్లాష్ మాబ్స్, టీకా డ్రైవ్‌లు వంటి కార్య క్రమాలు నిర్వహించ బడుతాయి. 2004, అక్టోబరు 1న యూరోపియన్, మిడిల్ ఈస్టర్న్ పేషెంట్ గ్రూప్స్, బేబీ మురియెల్ సమన్వయంతో అంతర్జాతీయ హెపటైటిస్ సి అవగాహన దినోత్సవం జరిగింది. వేరువేరు సమూహాలు వేర్వేరు తేదీలలో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఈ కారణంగా 2008లో వివిధ ప్రాంతాలలోని రోగుల సమూహాల సహకారంతో ప్రపంచ హెపటైటిస్ అలయన్స్ సంస్థ మే 19ను మొదటి ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించింది. కాలేయ వ్యాధి దినోత్సవం నిర్వహించాలన్న ఆలోచన కటక్ లో వచ్చింది. హెపటైటిస్-బి వైరస్ ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టినరోజైన జూలై 28న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని కటక్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ ప్రతిపాదించాడు. 2010, మే నెలలో జరిగిన 63వ ప్రపంచ ఆరోగ్య సభలో ఈ ప్రతిపాదన ఆమోదించబడి, జూలై 28న పంచ కాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించ బడింది. కాలేయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ల ప్రజలపై ప్రభావితం



చూపిస్తుంది. ఈ వ్యాధి తీవ్రత వల్ల దీర్ఘకాలిక వ్యాధికి గురై ప్రతి సంవత్సరం 1.34 మిలియన్ల మంది చనిపోతున్నారు. బాధితుల్లో 12.22 శాతం మంది 30 ఏళ్లలోపు వారుంటే... 40 ఏళ్లలోపు వారు 25.8 శాతం, 50 ఏళ్లలోపు వారు 28.10 శాతం, 60 ఏళ్లలోపు వారు 21.74 శాతం ఉండడం గమనార్హం. సాధారణంగా మద్యం, మాంసం, ఆయిల్ ఫుడ్ అతిగా తీసుకునేవారే ఎక్కువగా కాలేయ జబ్బుల బారిన పడుతుంటారు. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే కనీస/తక్కువ బరువుతో ఉన్నవారు... ఎలాంటి దురలవాట్లు లేనివారు సైతం ప్రస్తుతం ఫ్యాటీ లివర్‌తో బాధ పడుతున్నారు. ఇలా ప్రతి 10 మందిలో ఐదారుగురు ఈ సమస్యతో బాధ పడుతుండడం ఆందోళన కలిగించే అంశం. మద్యపానం, ధూమపానం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఊబకాయం మొదలైన వాటితో సహా జన్యు లేదా జీవనశైలి కారకాలు కాలేయానికి హాని కలిగిస్తాయి. కాలేయ మార్పిడి తప్పనిసరి అయిన పరిస్థితుల్లో, కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన వారికి తమ కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చినా... వయసు, బ్లడ్‌గ్రూప్ మ్యాచింగ్ కావడం లేదు. ఒకవేళ మ్యాచ్ అయినా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా లైవ్ డోనర్ సర్జరీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో చికిత్సలు జరగడం లేదు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలలో ఎక్కువ శాతం కృత్రిమ క్రొవ్వులు, కృత్రిమ చక్కెరలు ఉంటాయి, ఇవి ఆరోగ్యం పై పెను ప్రభావాన్ని చూపించ గలవు. ఊబకాయం, అస్తవ్యస్త జీవ క్రియలు, జీర్ణాశయ పని తీరు మందగింపు, మూత్రాశయ సంబంధిత సమస్యలు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హెచ్చు మీరడం, రక్త పోటు, హృదయ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికి కారణం అవుతుంటాయి. ఉప్పు అధికంగా తీసుకోవడం కాలేయ కణాలకు కూడా అసౌకర్యాన్ని కలిగించి ఫైబ్రోసిస్ కు దారితీస్తుంది. ముఖ్యంగా డీప్ ఫ్రై చేసిన , నిల్వ ఉంచిన ఆహార పదార్థాల కారణంగా శరీరంలో అధిక క్రొవ్వులు పేర్కొని పోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. మాంసంలో ఉండే అధిక ప్రోటీన్, అధిక క్రొవ్వులు కాలేయానికి తీవ్రమైన ప్రభావాలను ఇస్తుంటాయి. సాఫ్ట్ డ్రింక్స్ లో ఎక్కువ మోతాదులో కృత్రిమ చక్కెరలు, కార్బోనేటెడ్ మిశ్రమాలతో నిండి ఉంటుంది. అనగా కార్బన్ డై ఆక్సైడ్ మోతాదు ఎక్కువగా ఉంటుంది. ఈ కృత్రిమ చక్కెరలు, మరియు కార్బన్ డై ఆక్సైడ్ రెండూ ఆరోగ్యానికి మంచివి కావు. ముఖ్యంగా వీటి ప్రభావం కాలేయం మీద ఖచ్చితంగా ఉంటుంది. నోటిద్వారా తీసుకున్న ఏ ఆహారమైనా అది ఖచ్చితంగా కాలేయానికి ఏదో ఒకరూపంలో చేరుతుంది. కావున తీసుకునే ఆహార ప్రణాళికలో భాగంగా తృణ ధాన్యాలు, ప్రోటీన్లు, పాల పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ఆరోగ్యకర క్రొవ్వు పదార్థాలు ఉండేలా చూసుకోవడం ద్వారా కాలేయం ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్త తీసుకోవచ్చు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి సూదిని జైపాల్ రెడ్డి

రాజకీయాల్లో ఆయనది ప్రత్యేక శైలి. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. ఐదుసార్లు ఎంపీగా.. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, దశాబ్దాల రాజకీయ జీవితంలో మేధావిగా, సకల విషయ పరిజ్ఞానిగా, నిగర్విగా, నీతి, నిజాయితీలకు మారు పేరుగా అవిభక్త ఆంధ్ర ప్రదేశ్, దేశ రాజకీయాల్లో తన ప్రత్యేకత చాటిన అనుభవ శాలి ఆయన. విధి ఆయనపై చిన్నచూపు చూసినా, అంగవైకల్యమును జయించి, మానసిక స్థైర్యాన్ని వశం చేసుకుని, సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో కొనసాగిన అలుపెరగని యోధుడు ఆయన. భారత ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా విధించబడిన అత్యాయక స్థితి నిర్ణయాన్ని వ్యతిరేకించి, తామున్న పార్టీకి రాజీనామా చేసి, ఏకంగా పార్టీ అధినేత్రి ఇందిరా గాంధీనే ఎదిరించి ఆమెపై ఎంపీ స్థానానికి ఎన్నికల్లో పోటీకి నిలబడ్డ ధీశాలి ఆయన. ఆయనే రాష్ట్ర రాజకీయాలతో పాటు జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న తెలంగాణ గర్వించ దగిన మేధావి సూదిని జైపాల్ రెడ్డి. సూదిని దుర్గారెడ్డి, యశోదమ్మ దంపతులకు జైపాల్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మాడుగులలో 1942 జనవరి 16న జన్మించారు. 18 నెలల వయసులో ఉండగానే పోలియో కారణంగా వైకల్యానికి గురయినా, అది ఆయన రాజకీయ జీవన ఆరోహణకు ఎన్నడూ అవరోధం కాలేక పోయింది. మాడుగులతో పాటు నల్గొండ జిల్లా దేవరకొండలో ప్రాథమిక విద్యాభ్యాసం కొనసాగించారు. ఉస్మానియా నుండి ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్‌లో పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. జైపాల్ రెడ్డి నాలుగు సార్లు శాసన సభ్యునిగా, జనతా పార్టీ జనరల్ సెక్రెటరీగా, మహబూబ్‌నగర్ ఎంపీగా, మిర్యాలగూడ ఎంపీగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా , రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, పాలు మార్లు కేంద్ర మంత్రిగా, పని చేసిన విశేష అనుభవ శాలి. ఎమర్జెన్సీ ప్రకటనను వ్యతిరేకించడం, కాంగ్రెస్ హైకమాండ్‌కి ఆయన ఎదురు తిరగడం, ఇందిరా గాంధీ కి ఎంపీ స్థానానికి పోటీ చేయడం ఆయన ప్రత్యేకతలు. చట్ట సభలలో చేసిన డిబేట్లు అత్యంత కీలకమైనవిగా ఉంటాయని ప్రశంసలు అందుకున్నారు. పార్టీలకు అతీతంగా నేతలతో చనువు పెంచుకున్న, ప్రేమను పంచుకున్న గొప్ప నాయకుడు జైపాల్ రెడ్డి. నల్గొండ జిల్లా దేవరకొండలో ప్రాథమిక విద్యాభ్యాసం సాగించిన జైపాల్ రెడ్డి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి ఎంఏ ఇంగ్లీష్ పట్టా తీసు కున్నారు. ఉస్మానియాలో విద్యార్థి నాయకుడిగా ఉండగానే జైపాల్ రెడ్డి రాజకీయ జీవితం ప్రారంభం అయింది. కాంగ్రెస్ పార్టీలో చేరి, 1969లో కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఆయన ఎన్నికయ్యారు. ఆ తర్వాత మరో మూడు సార్లు కూడా ఇదే నియోజక వర్గానికి ఆయన ఎమ్మెల్యేగా పని చేశారు. 1975లో ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించగా, దీన్ని వ్యతిరేకిస్తూ జైపాల్ రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. జనతా పార్టీలో చేరి, 1980లో ఇందిరా గాంధీపై మెదక్ ఎంపీ స్థానంలో పోటీకి దిగారు. అయితే, ఆయనకు ఓటమి చవి చూశారు. 1984లో జైపాల్ రెడ్డికి పార్లమెంటులో సభ్యుడిగా అడుగుపెట్టే అవకాశం తొలిసారి వచ్చింది. మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఆయన గెలిచారు. 1985 నుంచి 1988 వరకు జైపాల్ రెడ్డి జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆ తర్వాత విభేదాల వల్ల ఆయన జనతా దళ్‌లో చేరారు. 1990, 1996లో రాజ్యసభ ఎంపీగా ఎంపికయ్యారు. 1991 నుంచి 1992 వరకూ రాజ్య సభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 1998లో జనతాదళ్ (సెక్యులర్) తరపున మహబూబ్ నగర్ ఎంపీగా రెండో సారి ఎన్నికయ్యారు. అదే ఏడాది ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పురస్కారం కూడా ఆయన అందుకున్నారు. ఈ పురస్కారం అందుకున్న తొలి దక్షిణ భారత ఎంపీ ఆయనే. 1999లో జైపాల్ రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. వరుసగా 1999, 2004లలో ఆ పార్టీ తరపున మిర్యాలగూడ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి ఎన్నికయ్యారు. 1999 నుంచి 2000 వరకు సభా హక్కుల ఉల్లంఘన కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. జైపాల్ రెడ్డి పలుమార్లు కేంద్ర మంత్రిగానూ పనిచేశారు. ఇంద్ర కుమార్ గుజ్రాల్ నేతృత్వంలో ఏర్పడ్డ యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో, ఆ తర్వాత మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వాల్లో జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రి పదవులు చేపట్టారు. 2004లో యూపీఏ తొలి ప్రభుత్వ హయాంలో మిర్యాలగూడ నుంచీ గెలిచి, తిరిగి కేంద్ర మంత్రిగా పనిచేశారు జైపాల్ రెడ్డి. 2009లో యూపీఏ రెండో ప్రభుత్వ హయాంలో చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచీ ఎన్నికై... పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రిగా పని చేశారు. 2012-2014 మధ్య కాలంలో సైన్స్



అండ్ టెక్నాలజీ మంత్రిగా కూడా చేశారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ, పట్టణాభివృద్ధి శాఖ, పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహా మరికొన్ని శాఖలకు మంత్రిగా పని చేశారు. పని చేయడమే తప్ప ప్రతిఫలం ఆశించని నేతగా ముద్రపడ్డ జైపాల్ రెడ్డికి పదవులు వెతుక్కుంటూ వచ్చాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన ప్రధాన అంతర్గత పాత్ర పోషించారు. తెలంగాణ నుండి కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా, సోనియా గాంధీ కి విశ్వసనీయునిగా, ప్రత్యేక రాష్ట్ర సాధనలో బహిర్గతం కానీ ఆయన పాత్ర ఎన్నదగినది. రాష్ట్ర విభజన నివారణకై, ఆయనకు ముఖ్య మంత్రి పదవి ఇవ్వ జూపినా, ప్రజల ఆకాంక్షల దృష్ట్యా ఆ అవకాశాన్ని సున్నితంగా తిరస్కరించారనే ప్రచారం ఉంది. జైపాల్ రెడ్డి హైదరాబాదు గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీలో చికిత్స పొందుతూ 2019, జూలై 28న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# ప్రకృతిని కాపాడుకుంటేనే మానవాళి మనుగడ !

సౌర మండలంలోని నవగ్రహాల్లో ఏకైక భూగ్రహం మాత్రమే జీవుల ఆవాసానికి అనువుగా ఉన్నది. భూమిపై అవసరమైన గాలి, సూర్యరశ్మి, ఖనిజ నిక్షేపాలు, ఇంధన సహజ నిధులు, జల వనరులు లాంటివి సమృద్ధిగా ఉన్నాయి. నేడు ఈ భూగృహంపై 820 కోట్ల మానవాళి నివసిస్తున్నది. 2037 నాటికి ప్రపంచ జనాభా 900 కోట్ల మార్కు తాకనున్నదని అంచనా. నేడు భూమిపై నివసిస్తున్న 820 కోట్ల ప్రజలతో పాటు సకల జీవరాసులు సురక్షితంగా మనుగడ సాధించడానికి తగిన ప్రకృతి వనరులు కావాలి. నిత్యం మనం వినిగించు కుంటున్న ప్రకృతి వనరులు దినదినం తరుగు తున్నాయి లేదా నాణ్యతను కోల్పోతున్నాయి. వాతావరణ మార్పులు, జీవ వైవిధ్య విఘాతాలు, అడవుల నరికివేత, కాలుష్యం పెరగడం, శిలాజ ఇంధనాల వాడకం లాంటివి ప్రకృతి పరిరక్షణకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. గాలి, నీరు, నేల నివాస యోగ్యతను కొల్పోతున్నదనే నిపుణులు హెచ్చరిక నడుమ డిజిటల్ మానవుడు తనకేమీ పట్టనట్టుగా ప్రకృతి విధ్వంసం కొనసాగిస్తూ, వాతావరణ ప్రతికూల మార్పులకు కారణం అవుతున్నాడు. ప్రకృతి ప్రసాదించిన అమూల్య వనరులను పరిమితుల్లో వాడుకుంటూ, పరిరక్షణ చర్యలను తీసుకుంటూ, రేపటి తరానికి ఆస్తితో పాటు నివాసానికి అనువైన ప్రకృతిని కూడా అందించడానికి పూనుకోవాలి.

**ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం-2025**

**ఇతివృత్తం:**
ఆరోగ్యకర జీవకోటి జీవనానికి కావలసిన ప్రకృతి సహజత్వాన్ని కాపాడుకోవాలనే నినాదంతో ప్రజల్లో కనీస అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 28 జూలై రోజున "ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం(వరల్డ్ నేచర్ కన్జర్వేషన్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినం -2025 ఇతివృత్తంగా "ప్రజలతో ప్రకృతి అనుసంధానం, వన్యప్రాణుల పరిరక్షణలో డిజిటల్ ఆవిష్కరణల వాడకాన్ని ప్రోత్సహించడం" అనే అంశాన్ని తీసుకొని అలడవగాహన కల్పిస్తున్నారు. ఈ రోజున "పునరుద్ధరణ, నిలకడ, బాధ్యత (రీస్టొరేషన్, రెసిలియెన్స్, రెస్పాన్సిబులిటీ)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించాలి. భూగృహంపై ఉన్న జలం 2050 వరకు మాత్రమే సరిపోతుందని, నేడు తగు జాగ్రత్తలు తీసుకోని యెడల తర్వాత నీటి కొరత కోరల్లో జీవకోటి సతమతం కానున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ప్రకృతి పరిరక్షణ చర్యలు:**
నేడు మనకు అందుబాటులో ఉన్న నీటిని పరిమితంగా వాడుకోవాలని, గాలి కాలుష్యాన్ని తగ్గించుకోవాలని, నేలల్ని ఎడారులుగా మార్చ వద్దనే ఇంగితంతో పర్యావరణ హిత మానవ జీవనశైలిని అవలంబించాలి. మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణకు ప్రతిన బూనడం, అడవుల నరికివేతను



కట్టడి చేయడం నిరంతరం కొనసాగాలి. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సూత్రాలకు కట్టుబడి ఉండాలి. పవర్ వినియోగంతో పాటు శిలాజ ఇంధన వాడకాలను పరిమితం చేయాలి. పేపర్‌లెస్ వ్యాపారాలను ప్రోత్సహించాలి. పౌర సమాజంలో పర్యావరణ పరిశుభ్రతను కాపాడాలి. మన ఇంటి జీవవిచ్ఛిన్న వ్యర్థాలను ఎరువులుగా మార్చుకోవాలి. గృహ శుభ్రతకు ప్రకృతి విధ్వంసం చేసే విష రసాయనాలను వాడరాదు. తరగని పునరుత్పాదక ఇంధనాలను మాత్రమే విధిగా వాడుకోవాలి. ప్రకృతిని కాపాడడం అందరి బాధ్యత. మనం చేసే చిన్న చిన్న చర్యలు రేపటి ఆరోగ్యకర ప్రకృతికి ప్రాణాధారం అవుతాయని తెలుసుకోవాలి. ప్రజల్లో ప్రకృతి విధ్వంస దుష్ప్రభావాలను, పరిరక్షణ మార్గాలను వివరించాలి. హిత ప్రకృతి మాత్రమే మన ఆరోగ్య సౌభాగ్యమని గమనించాలి. భారత ప్రభుత్వం ప్రకృతి పరిరక్షణ యజ్ఞానికి "నేషనల్ గ్రీన్ ఇండియా మిషన్", "నమామి గంగే మిషన్", "పర్యావరణ హిత జీవనశైలి (లైఫ్)" అనబడే పథకాలను తీసుకొని అమరులు పరుస్తున్నది. ప్రకృతిని రక్షిద్దాం, రేపటి తరాన్ని కాపాడుదాం. ప్రకృతి పరిరక్షణే జీవకోటి సంరక్షణ అని నినదిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి,**
**9949700037**

# రోటరీ క్లబ్ విశిష్ట సేవ

నేడు మనం స్వేచ్ఛగా ఉన్నాం అంటే అది మన స్వాతంత్ర పోరాటం లో ఎందరో దేశ నాయకుల ఫలితమే. ప్రతి దేశానికి ఓ జాతీయ గీతం ఉంది. దేశ జాతీయ గీతాన్ని ప్రతి వారు గౌరవిస్తారు. ప్రతి దేశం వారికి మాతృదేశం పట్ల గౌరవ భావం ఉంటుంది. మన దేశానికి ఓ ప్రత్యేక గీతం ఉండటం,ఆ గీతాన్ని ప్రతి భారత పౌరుడు గౌరవించడం చూస్తున్నదే.ఆనాడు స్వాతంత్ర సమరం లో మొక్కవోని దీక్షతో, ఎన్ని కష్టాలు ఉన్న వెనకడుగు వేయకుండా అవిశ్రాంతంగా పోరాటం చేసి నిస్వార్థముగా సేవ చేసిన దేశ భక్తులు ఎందరో. అటువంటి వారిలో అతివాద నాయకుడైయిన తిలక్, పూర్తి పేరు బాలగంగాధర్ తిలక్ ఒకరు. "స్వాతంత్ర మే ఊపిరిగా బ్రిటీష్ వారిని మూడు చెరువుల నీళ్ళు తాపిన, అవిశ్రాంత జనకుడు గా బిరుదు పొందిన తిలక్ దేశ భక్తి ఎన్న దగినది. విశ్రాంతి అన్నదే ఆయన ఎరుగడు. ఎల్లప్పుడు దేశం కొసం పరితపించిన నాయకుడు. అతివాద నాయకుడిగా పేరు పొందిన నాయక త్రయం లో లాల్, బాల్, పాల్ లలో బాల్ గా ప్రసిద్ధి చెందాడు. ఇలా ఒక్క తిలకే కాదు. ఎందరో నాయక మన్యులు ఉన్నారు. తొలి స్వాతంత్ర పోరాటం లో ఉయ్యాల వాడ నరసింహ రెడ్డి ఆశ యాలు ముందుకు తీసుకు వెళ్తూ, తాడిపత్రి పట్టణం లో ఆయన విగ్రహం పెట్టడం అభినందనీయం. విగ్రహాలు పెడుతున్నామే కాని రోజు వారి త్యాగాలను స్మరించు కోవటం లో విఫలమవుతు న్నాం. దేశ ప్రజలలో ఒక రకమైన నిద్రాణా మైన అలసత్వం నెలకొంది. వారిని మేలుకొలపాలి అంటే ఒక శక్తి కావాలి. దేశ స్వాతంత్రం లో ఒక అల్లూరి, ఒక గాంధీ, సుభాష్ చంద్ర బోస్, అజాద్, భగత్ సింగ్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో స్వాతంత్ర సమర యోధులు గుర్తుకు వస్తారు. వారందరిని మనం వారి జయంతు లప్పుడు, వర్ధంతు లప్పుడు కొందరు స్మరించు కుంటున్నారు, కొందరు విస్మరిస్తున్నారు. ఇది చాలా శోచనీయం. దాదాపు రెండువందల సంవత్సరాలు మన దేశం పై కాలు పెట్టి, మనలను దాసులుగా చేసుకుని, ప్రజలను పీడించి దేశ సంపదను హరించి వేసిన బ్రిటీష్ వాళ్ళతో పోరాడి అసువులు బాసిన దేశ భక్తులు ఎందరో. బ్రిటీష్ వాళ్ళ ఏలుబడిలో మనం హీనాతి హీనంగా బతికాం. మన భారతీయులను చూసి, వారు పడుతున్న బాధలను చూసి "క్విట్ ఇండియా" అని పిలుపు నిచ్చిన మన మహాత్మ గాంధీ గారిని మనం మననం చేసుకోవడం మన కర్తవ్యం. అందుకే దేశ ప్రజలను ఉత్తేజితులు చేసేందుకు ఎన్నో మార్పులతో త్రివర్ణ పతాకం ఏర్పడింది. దేశానికి ఒక జాతీయ గీతం కావాలి అని నాయకులు తీర్మానించారు. ఆ బాధ్యతను శ్రీ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గారికి అప్పగించారు. శ్రీ ఠాగూర్ ఒక మహోత్తరమైన, ఉత్తమోత్తమమైన, గీతాన్ని దేశ ప్రజలకు, దేశం లోని పలు ప్రాంతాలను, స్పృశిస్తూ, జీవ నదులను తల పోస్తూ, అందరి కంటే మిన్నగా దేశ నాయకులను తలచుకుంటూ దేశ ఔన్నత్యం కీర్తిస్తూ 'జనగణ మన'అంటూ ఒక గీతం లిఖించారు. ఈ గీతం వివిధ ప్రభుత్వ కార్యక్రమాలలో, విద్యా సంస్థలలో కేవలం ఆగష్టు 15, జనవరి 26 మాత్రమే మనం పాడుకుంటున్నాం. కొన్ని విద్యా సంస్థలలో ప్రేయరే ఉండదు. ఇక జాతీయగీతం ఎక్కడ పాడుతారు?.దేశానాయకులను ఎక్కడ స్మరిస్తారు? అది తెలిసే ప్రజలలో జాతీయ భావాలు ఉండాలని, జాతీయ గీతం లో ప్రతి ఒక్కరూ పాలు పొందాలని 'రోటరీ'క్లబ్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానేప్రతిరోజు తాడిపత్రి పట్టణంలో స్వచ్ఛంద సంస్థ అయిన రోటరీ క్లబ్ ఉదయం 8.30 నిమిషాలకు కేవలం ఒక్క నిమిషం వివిధ కూడళ్ళలో అనగా తాడిపత్రి పట్టణం బస్ స్టాండ్ సమీపంలో, పోలీస్ స్టేషన్ సమీపంలో, అశోక్ పిల్లర్ సమీపంలో ఓకే సారి జాతీయ గీతం ఆలపిస్తారు. ఆ క్షణంలో ఎక్కడి వారు అక్కడ నిలబడి సెల్యూట్ చేస్తూ జాతీయగీతం పాడతారు. ఈ విధంగా ప్రతి రోజు జరుగుతుంది. ఈ మంచి కార్యక్రమానికి శ్రీ కారం చుట్టిన రోటరీ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు.మనం ఒక్క అడుగు వేస్తే ఎన్నో అడుగులు పడతాయి. అందుకు నిదర్శనమే దేశ జాతీయగీత ఆలాపన. ప్రతి రోజు పాలు పొంది తున్న తాడిపత్రి వాసులకు కృతజ్ఞతలు.ఇటువంటి మంచి కార్యక్రమం దేశమంతటా జరగాలని, జరుగుతుందని రోటరీ క్లబ్, మరియు దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇది త్వరలోనే యావద్ భారత దేశం లో ప్రారంభం అవుతుందని ఆశీద్దాం. అందుకు ఆగష్టు 15 నే ఈ మహోన్నత కార్యక్రమం దేశ ప్రజలలో ఒక మంచి ఒరవడిని సృష్టిస్తుందని కోరుకుందాం.

**కనుమ ఎల్లారెడ్డి, 93915 23027.**

## అలుపెరుగని కమ్యూనిస్టు
# యోధుడు తరిమెల

తరిమెల నాగిరెడ్డి (ఫిబ్రవరి 11, 1917 – జులై 28, 1976) అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన కమ్యూనిస్టు నాయకులలో ఒకరు. ఆయనను అందరూ టి.ఎన్ అని పిలిచేవారు. అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11, 1917 న రైతు కుటుంబములో జన్మించారు. పాఠశాల రోజుల నుండే సమాజం లోని అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లక్షణాలు కనబరిచారు. మద్రాసు లోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో తన జాతీయతా భావాల కారణంగా కళాశాల యాజామాన్యానికి, ఆచార్యులతో నాగిరెడ్డికి పొసగ లేదు. లయోలా కళాశాల యాజమాన్యం నాగిరెడ్డికి జవహర్ లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుకూ, రామస్వామి ముదలి యారుకు, సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు, వ్యాసరచనా పోటీలలో మహమ్మద్ బిన్ తుగ్లక్‌ను ప్రశంసించినందుకు, అనేకసార్లు జరిమానా విధించింది. నాగిరెడ్డి లయోలా కళాశాల తరువాత వారణాసి, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో విద్య నభ్యసించారు. వారణాసిలో ఉన్న నాలుగేళ్ళలో నాగిరెడ్డి కమలాదేవి ఛటోపాధ్యాయ, జయప్రకాశ్ నారాయణ్,అచ్యుత్ పట్వర్ధన్ వంటి వారిచే ప్రభావితు డయ్యారు. కమ్యూనిజం, మార్క్సిజంతో ఈయనకు వారణాసిలోనే పరిచయ మయ్యింది. రష్యన్ విప్లవము, స్టాలిన్ నాయకత్వం గురించి విస్తృతముగా చదివి, భారత దేశశంలో కూడా మార్క్సిజాన్ని అమలు చేయ వచ్చని నమ్మటం ప్రారంభించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉపకులపతిని నిలదీశారు. మహాత్మా గాంధీకి అది తెలిసి తరిమెల నాగిరెడ్డి వైస్ ఛాన్సలర్‌కి క్షమాపణలు చెప్పాలని ఉత్తరం రాశారు. నాగిరెడ్డి అందుకు ఒప్పుకోలేదు. తిరస్కరించారు. నాగిరెడ్డి తన ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కలాపల వల్ల అనేకమార్లు జైలుకు వెళ్లారి. 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అన్న పుస్తకం వ్రాసి ప్రభుత్వము యొక్క ఆగ్రహానికి గురై జైలుకు వెళ్ళారు. తిరుచిరా పల్లి జైలునుండి విడుదల కాగానే తిరిగి 1941లో భారతీయ రక్షణ చట్టము కింద అరెస్టయ్యారు. 1946లో ప్రకాశం ఆర్డినెన్సు కింద అరెస్టయ్యి 1947లో విడుదల చేయబడ్డారు. 1952లో నాగిరెడ్డి మద్రాసు శాసన సభకు సి.పి.ఐ అభ్యర్థిగా అనంతపురం నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు. జైలులో ఉండి కూడా, ప్రముఖ కాంగ్రెస్ కాంగ్రెసు నాయకులు, తన బావ అయిన నీలం సంజీవరెడ్డిపై విజయం సాధించి సంచలనం సృష్టించిన ఘనత ఆయనకే దక్కింది. 1955లో కొత్తగా ఏర్పడిన పుట్లూరు నియోజక వర్గం నుంచి శాసనసభకు పోటీ చేసి తరిమెల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1957లో అనంతపురం లోక్‌సభ నియోజక వర్గం నుండి 2వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. తిరిగి 1962లో పుట్లూరు నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సి.పి.ఐ అభ్యర్థిగా పోటీచేసి తరిమెల రామచంద్రారెడ్డి ఓడించి ఎన్నికైనారు. 1967లో నియోజక వర్గాల పునర్విభజనలో పుట్లూరు నియోజకవర్గం రద్దుకాగా, సి.పి.ఐ (ఎం) అభ్యర్థిగా అనంతపురం నియోజకవర్గం నుండి మూడో సారి శాసన సభకు ఎన్నికయ్యారు. 1969లో మార్చి నెలలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాగిరెడ్డి రచనలలో ముఖ్యమైనది ఇండియా మార్ట్‌గేజ్డ్ (తాకట్టులో భారతదేశం). 1968లో నాగిరెడ్డి సి.పి.ఐ (ఎం) నుండి విడిపోయి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రెవల్యూషనరీస్ (ఎ.పి.సి.సి.ఆర్) – ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీని స్థాపించారు. సి.పి.ఐ (ఎం) కార్యకర్తలను కొత్తపార్టీలోకి ఆకర్షించడంలో సఫలం అయ్యారు. కొద్దికాలం ఎ.పి.సి.సి.ఆర్ అఖిల భారత కమ్యూనిస్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీలో కలసివుంది. రెడ్డి 1976లో తను మరణించేదాకా ఎ.పి.సి.సి.ఆర్ నాయకునిగా కొనసాగారు. నాగిరెడ్డి 1976, జులై 28న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**


# నేనెరిగిన లావణ్యం




అది దీపావళి రోజు సాయంత్రం ప్రదోష వేళ.
గాలిలో తేమ కారణంగా అనుకుంటా కాంతి
చాలా నెమ్మదిగా ప్రయాణిస్తున్నట్లనిపిస్తుంది.
ఇంటి చుట్టూ దీపాలు.
ఇల్లే నువ్వైతే ప్రహరి మీద దీపాలన్నీ
నీ మెడలో గొలుసులా తనకులీనుతున్నాయి.
అప్పుడే అర్థం అయ్యింది
ఆడాళ్ళున్న ఇంటినే గృహం
అని ఎందుకంటారు, ఎందుకనాలి అని....
ఓయ్ అమ్మాడి... సింగారించుకోవడం అయ్యిందా...?
హా! అయ్యింది. వస్తున్నానే...
అలా మెల్లిగా గుమ్మం వైపుగా చూసా
అంతే 9 గజాల నేరేడు రంగు జరీ చీర
కుచ్చిళ్ళు సర్దుతూ, అలా గుమ్మంలో కనబడ్డావు.
పండగ రోజని కట్టిన పూల తోరణాన్ని
పండగ పూట అని కూడా దయ లేకుండా
అందవిహీనంగా చేసిన క్షణాలవి.
నేరేడు రంగు చీర బెత్తెడు బంగారు రంగు అంచు
దాని మీద మామిడి పిందెలు, అదే రంగు జాకెట్టు
దాని అంచూ బంగారు రంగే నీకు మల్లే...!
చుట్టూ దీపాలు. వాటి శక్తినంతా
నిన్ను చూపించడానికి దారపోస్తున్నాయి.
చామన ఛాయ రంగు.
ఆ వెలుతురికి ఇంకా వెలిగిపోతుంది
నీ నిరుపమాన వదనం.
అలా కుచ్చిళ్ళ నుండి పైకి వెళ్ళాయి నా చూపులు
కవులెందరో లత లాంటి నడుము,
వీణతీగ లాంటి నడుము అని వర్ణించారు గానీ
మరీ అంత సన్నగా అంటే బాగోదేమో!!
కనిపించి కనిపించినట్టు, చూపించి
చూపించినట్టు భలే కట్టావే..!!
"అవి నడుము మడతలా నా కవితకు కాగితాల"
నాకర్థం కాలేదు కొన్ని క్షణాలు.
ఏమనడిగావ్ నన్ను. బాగున్నానా అని కదా...
నేను నీకై అల్లుకున్న ఊహలన్ని
నీ జడ అల్లికల్లో కనీసం ఊహాగా
మిగలడానికి అలాడుతున్నాయి.
పిల్లకాలువ ఇరుకులో మేట వేసిన
ఎర్రటి ఇసుకలా ఆ నుదురు.
ముద్దెడితే కంది పోద్దీ, ముట్టుకుంటే
మాసిపోద్దీ అన్నట్టు భలే ఉంటుంది.
సెంటీమీటర్ బుట్ట కమ్మలు.
బహుశా వాటికి ప్రాణం ఉంటే మోక్షం గీక్షం
అని తప్పస్సు చేసేవి కావేమో! నాకు మల్లే.. !
దిగంతాల్లో పరివ్యాపించి ఉన్న
ఆ నల్లటి చీకటిని నీ కనుబొమ్మల్లో దాచేసినట్టు
దట్టమైన నల్లటి కనుబొమ్మలు ,
ఆ కళ్ళు కవులు వర్ణిస్తూ ఉంటారు
ఆడాళ్ళ కళ్ళ గురించి చూపుల గురించి
నేనంత బాగా చెప్పలేను గాని ఈ ప్రపంచం నుండి
నన్ను అమాంతం లాగేసే అందమైన అగాధాలే...అవి.
ముక్కు అది చిలక ముక్కు కాదు
చిలక చూసిన అసూయ పడే ముక్కు.
దానికి పోలిక వెతకడం నా పిచ్చి.
పెదాలు వాటిని వర్ణించడం కంటే వరించడమే నాకిష్టం.
ముడితే ఆశ చాలదు, కొరికితే కోరిక చావదు.
ఆస్వాదించడమే సమంజసం #బుగ్గలు.
ఆ మెడ ఒంపు అలా చెవుల వెనక భాగం నుండి
భుజాల మీదుగా ముందుకు ఉండే ఆ మెడ ఒంపు
నీ గురించి నీకు తెలీని రహస్యాలన్నీ
అక్కడే రాసుంచా... కలిసి చదువుకుందాం !!
ఏదో గమ్మత్తైన పరిమళాన్ని
ఒంపుకున్నావే నీ మెడ ఒంపులో...!

**రంజిత్... విద్యార్థి, 8919989060**
**ఎం. ఏ రెండవ సంవత్సరం,**
**హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం.**

# నిద్రలేవగానే శరీరంలో ఈ లక్షణాలు ఉంటే
# ఈ వ్యాధి బారిన పడ్డట్టే



ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ కేసులు పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఇప్పటికే.. కోట్లాది మంది ఈ మధుమేహం వ్యాధి బారిన పడినట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు.మధుమేహం లేదా చక్కెర వ్యాధి అనేది ఒక దీర్ఘకాలిక జీవక్రియ రుగ్మత.. ఇందులో రక్తంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. ఇన్సులిన్ హార్మోన్ సరిగా ఉత్పత్తి కాకపోవడం లేదా శరీరం ఇన్సులిన్‌ను సరిగా ఉపయోగించలేకపోవడం వల్ల ఈ వ్యాధి సంభవిస్తుంది. దీర్ఘకాలిక మధుమేహం గుండె, రక్త నాళాలు, కళ్ళు, మూత్రపిండాలు, నరాలకు హాని కలిగించవచ్చు. అయితే.. డయాబెటిస్ వ్యాధి ఉన్న వారు.. రక్తంలో అధిక చక్కెర స్థాయి సమస్యను సకాలంలో గుర్తించడం చాలా ముఖ్యం.. లేకుంటే మీ ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమవుతుంది. రక్తంలో అధిక చక్కెర స్థాయి కారణంగా శరీరంలో కనిపించే కొన్ని లక్షణాలను చాలామంది తెలిసి లేదా తెలియకుండానే విస్మరిస్తుంటారు.. ఇది ఇంకా ప్రమాదంలో పడేలా చేస్తుంది.. రక్తంలో చక్కెర స్థాయి పెరిగితే.. ఉదయాన్నే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.. అలాంటి కొన్ని లక్షణాల గురించి అవగాహనతో ఉండటం చాలా ముఖ్యం.. ఆ లక్షణాలు ఏంటో తెలుసుకోండి..

**అలసిపోయినట్లు అనిపించడం..**
మీరు ఉదయం నిద్రలేవగానే అలసిపోయినట్లు అనిపిస్తుంటే.. ఈ లక్షణాన్ని చిన్నదిగా భావించి విస్మరించకూడదు. నిజానికి, రక్తంలో చక్కెర స్థాయి పెరిగినప్పుడు, మీ శక్తి స్థాయిలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో మీరు అలసిపోయి బలహీనంగా అనిపించవచ్చు. దీనితో పాటు, అధిక రక్తంలో చక్కెర స్థాయి కారణంగా మీకు తల తిరుగుతున్నట్లు కూడా అనిపించవచ్చు.

**ఎక్కువ దాహం వేస్తున్నట్లు అనిపించడం..**
ఉదయం నిద్రలేవగానే చాలా దాహం వేస్తే, ఈ లక్షణం రక్తంలో చక్కెర స్థాయి ఎక్కువగా సూచిస్తుంది. మీ నోరు కూడా పొడిగా ఉంటే, రక్తంలో చక్కెర స్థాయి పెరిగే అవకాశం చాలా వరకు పెరుగుతుంది. వీటితోపాటు.. ఉదయం తలనొప్పిగా అనిపించడం కూడా చక్కెర స్థాయికి పెరిగిన సంకేతమని నిపుణులు చెబుతున్నారు.

**అస్పష్టమైన దృష్టి సమస్య..**
అధిక రక్తంలో చక్కెర స్థాయి కారణంగా మీ కంటి చూపు కూడా తీవ్రంగా ప్రభావితమవుతుంది.. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల, దృష్టి మసకబారడం వంటి సమస్య తలెత్తవచ్చు. అంతేకాకుండా, కళ్ళలో మంటగా అనిపించడం కూడా రక్తంలో చక్కెర స్థాయి పెరిగిందని సూచిస్తుంది. మీరు అలాంటి లక్షణాలను గమనించినట్లయితే.. వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలి..



## వీటిని చిన్న చూపు చూస్తున్నారా..?
# పోషకాల పవర్‌హౌస్



బీట్‌రూట్‌లో ఎన్నో విటమిన్లు, ఖనిజాలు దాగున్నాయి.. దీనిని రెగ్యులర్‌గా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగుపర్చుకోవచ్చు.. ఈ దుంప కూరగాయ ఆరోగ్యకరమైన ఆహారమని..ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో విటమిన్లు, ఖనిజాలతోపాటు.. యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా, విటమిన్ ఏ, విటమిన్ సి, ఫోలేట్, మాంగనీస్, పొటాషియం, మెగ్నీషియం.. ఐరన్ వంటి పోషకాలు బీట్‌రూట్‌లో లభిస్తాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, వ్యాయామ సామర్థ్యాన్ని పెంచడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి.ఇంకా రక్తహీనతతో బాధపడే, అలాగే.. పలు సమస్యలతో బాధపడే వారు బీట్‌రూట్ తీసుకుంటే.. ఆ సమస్యల నుంచి బయటపడొచ్చు.. వీటితో పాటు, బీట్‌రూట్ మీ ఆరోగ్యానికి అనేక ఇతర ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌ను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకోండి..

గుండె – మెదడుకు మేలు చేస్తుంది: బీట్‌రూట్‌లో లభించే మూలకాలు రక్తపోటును నియంత్రించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. బీట్‌రూట్‌ను సరైన పరిమాణంలో.. సరైన మార్గంలో తీసుకోవడం ద్వారా, తీవ్రమైన, ప్రాణాంతక గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.. దీనితో పాటు, బీట్‌రూట్ మీ మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయకారిగా ఉంటుంది. బీట్‌రూట్ మీ మొత్తం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..పేగు ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది: మీ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలనుకుంటున్నారా? అయితే, మీరు బీట్‌రూట్ తీసుకోవడం మంచిది.. ఫైబర్ అధికంగా ఉండే బీట్‌రూట్ కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో ప్రభావవంతంగా ఉంటుందని పేర్కొంటున్నారు. పోషకాలు అధికంగా ఉండే బీట్‌రూట్‌లో క్యాన్సర్ నిరోధక లక్షణాలు కూడా ఉన్నాయి. ఇది ఈ ప్రాణాంతక వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు. శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది: బీట్‌రూట్ శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది.. మీ శరీరం నుండి విష పదార్థాలను తొలగించాలనుకుంటే, మీరు బీట్‌రూట్‌ను మీ ఆహార ప్రణాళికలో భాగంగా చేసుకోండి.. అయితే, మెరుగైన ఫలితాలను పొందడానికి సరైన మార్గంలో ఆహార ప్రణాళికలో చేర్చడం చాలా ముఖ్యం.. ఉదయాన్నే తీసుకుంటే.. ప్రయోజనాలను పొందవచ్చు..



# ఉదయం పూట నిమ్మరసం ఎవరు తాగొద్దు?



నిమ్మకాయ నీరు.. రిఫ్రెష్ చేసే సహజమైన డ్రింక్. ఇది శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో బాగా పనిచేస్తుంది.ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. నిమ్మకాయ నీరు జీవక్రియను పెంచడం ద్వారా బరువును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఉదయం నిమ్మకాయ నీరు తాగడం వల్ల శరీరానికి హైడ్రేషన్ లభిస్తుంది. ఇది అలసటను తగ్గించి.. శక్తి స్థాయిలను పెంచుతుంది.నిమ్మకాయ నీటతో అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ ఖాళీ కడుపుతో దీన్ని త్రాగడం సరైనది కాదు. నిమ్మకాయలో అధిక మొత్తంలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీరం యొక్క సమతుల్యతను దెబ్బతీస్తుంది. అధిక ఆమ్లత్వం గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్, గ్యాస్ సమస్యలను కలిగిస్తుంది. ఇది దంతాల ఎనామిల్‌ను బలహీనపరుస్తుంది. దంతాల సున్నితత్వం, కావిటీస్ అవకాశాలను పెంచుతుంది. అందువల్ల, నిమ్మకాయ నీటిని సరైన మార్గంలో తీసుకోవడం ముఖ్యం.

**నిమ్మకాయ నీటిని ఎవరు తాగకూడదు?**
కడుపు సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు తాగొద్దని నిపుణులు అంటున్నారు. గ్యాస్ట్రిక్ అల్సర్లు, యాసిడ్ రిఫ్లక్స్ లేదా గుండెల్లో మంటతో బాధపడేవారు ఖాళీ కడుపుతో దీన్ని తాగకూడదని సూచిస్తున్నారు. ఎందుకంటే నిమ్మకాయలోని ఆమ్లం కడుపు పొరను మరింత సున్నితంగా చేస్తుంది. తరచుగా ఆమ్లత్వం లేదా కడుపు ఉబ్బసం సమస్యలు ఉన్నవారు ఉదయం నిమ్మకాయ నీరు తాగడం హానికరమని నిపుణులు అంటున్నారు. సున్నితత్వం లేదా దంతాలలో బలహీనమైన ఎనామిల్ ఉన్నవారు కూడా నిమ్మకాయ నీటిని తీసుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు అంటున్నారు. ఎందుకంటే నిమ్మకాయలోని ఆమ్లం ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. మూత్రపిండాల సమస్యలు లేదా తక్కువ రక్తపోటు ఉన్నవారు ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు తాగే ముందు వైద్యుడిని సంప్రదించాలి. గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయను పిండి త్రాగాలి. నిమ్మకాయ పరిమాణాన్ని సమతుల్యంగా ఉంచుకోవాలి.

**ఈ విషయాలను గుర్తుంచుకోండి**
నిమ్మకాయ నీరు తాగిన తర్వాత, మీ దంతాలు దెబ్బతినకుండా శుభ్రమైన నీటితో నోటిని శుభ్రం చేసుకోండి.
మీకు ఆమ్లత సమస్య ఉంటే ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు తాగవద్దు.
ఎక్కువ నిమ్మకాయను ఉపయోగించవద్దు.
గోరువెచ్చని నీటిలో నిమ్మకాయను కలుపుకుని తాగడం మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.
అలెర్జీలు, తక్కువ రక్తపోటు సమస్యలు, మూత్రపిండాల సంబంధిత సమస్యలు ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దీనిని తీసుకోవాలి.
దంతాల సున్నితత్వం ఉంటే స్ట్రా ఉపయోగించండి.

## నినాదం మార్కెట్

## దుబాయ్‌లో బంగారం
# ఎంత చౌకగా ఉంటుంది?



దుబాయ్ ప్రపంచం నలుమూలల నుండి వచ్చే ప్రజలకు స్వర్గధామం. లాంటిది. ఇది ఆధునిక భవనాలు, లగ్జరీ షాపింగ్, అద్భుతమైన నైట్ లైఫ్, బుర్జ్ ఖలీఫా వంటి చూడదగ్గ ప్రదేశాలకు ప్రసిద్ధి చెందింది.దీనితో పాటు, దుబాయ్ దాని ప్రసిద్ధ బంగారు మార్కెట్లకు కూడా ప్రసిద్ధి చెందింది. అందుకే దీనిని బంగారు నగరం అని కూడా పిలుస్తారు.
భారతదేశంలో కంటే దుబాయ్‌లో బంగారం చౌకగా ఉంటుందా?
దుబాయ్‌లో ఒక్క బంగారు గని కూడా లేదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. అయితే బంగారం ఎక్కడి నుండి వస్తుంది? దుబాయ్‌లో మీరు చూసే మెరిసే బంగారం ఎక్కువగా ఆఫ్రికన్ దేశాలు, టర్కీ, స్విట్జర్లాండ్, రష్యా నుండి వస్తుంది. దానిని ఎవరు కొంటారు? ప్రపంచవ్యాప్తంగా ఉన్న గనుల నుండి బంగారాన్ని తీసుకువస్తారు. శుద్ధి చేసి, దుబాయ్ నుండి ఎక్కువగా భారతదేశం, చైనాకు విక్రయిస్తారు. ఇవి ప్రపంచంలో అత్యధికంగా బంగారాన్ని ఉపయోగించే దేశాలు. ఇప్పుడు భారతదేశం, దుబాయ్‌లో బంగారం ధరను పోల్చడానికి ముందు దుబాయ్‌లో బంగారం స్వచ్ఛతను ఎలా లెక్కిస్తారో తెలుసుకుందాం.

**దుబాయ్‌లో బంగారం స్వచ్ఛత:**
బంగారం స్వచ్ఛతను క్యారెట్ ద్వారా కొలుస్తారు. 24 క్యారెట్ బంగారం అంటే పూర్తిగా స్వచ్ఛమైన బంగారం. 22 క్యారెట్ అంటే 22 భాగాలు, బంగారం, 2 భాగాలు ఇతర లోహాలు. అదేవిధంగా 21, 18 క్యారెట్లలో ఇతర లోహాలు కూడా కలిసి ఉంటాయి.

**దుబాయ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర ఎంత?**
దుబాయ్ జ్యువెలరీ గ్రూప్ దుబాయ్ జ్యువెలరీ మార్కెట్‌లో బంగారం సరైన ధరను అందిస్తుంది. చాలా దుకాణాలలో కొత్త ధర రోజుకు 3 సార్లు స్క్రీన్‌పై డిస్‌ప్లే అవుతుంటుంది. మీరు భారతీయులైతే దుబాయ్‌లో బంగారం కొనడానికి మీకు దిర్హం అవసరం. ప్రస్తుత రేటు ప్రకారం, 1 దిర్హం కొనడానికి దాదాపు రూ. 23.50 ఖర్చవుతుంది. జూలై 23న దుబాయ్‌లో 24 క్యారెట్ల బంగారం 1 గ్రాము 405.25 అంటే దాదాపు రూ. 9,523. భారతదేశంలో, అదే బంగారం గ్రాముకు దాదాపు రూ. 9,888. క్యారెట్ తగ్గినప్పుడు ధర కూడా తగ్గుతుంది. 22 రేటు 375.25, 21ఖ% రేటు 359.75, అలాగే 18 రేటు 308.50. మీరు దుబాయ్ నుండి రూ. 2 లక్షల (సుమారు 20 గ్రాములు) విలువైన బంగారాన్ని కొనుగోలు చేస్తే, మీరు రూ. 7,000 వరకు ఆదా చేయవచ్చు. నేడు భారతదేశంలో బంగారం ధర 10 గ్రాములకు రూ. 99,930. 2025లో మొదటిసారిగా జూలై 23న, బంగారం ధర రూ. 1 లక్ష దాటింది. ఇది ఇప్పటివరకు రికార్డు.

**దుబాయ్ నుండి మనం ఎంత బంగారం తీసుకురావచ్చు?**
దుబాయ్ నుండి బంగారం తీసుకురావడం అంత సులభం కాదు. మీరు నియమాలను పాటించడం తప్పనిసరి. మీరు 6 నెలలకు పైగా విదేశాలలో ఉంటే మీరు చెక్ బ్యాగుల్లో 1 కిలోల వరకు బంగారం తీసుకురావచ్చు, అది కూడా నిబంధనల ప్రకారం కస్టమ్స్ సుంకం చెల్లిస్తేనే. భారతీయ మహిళలు 40 గ్రాముల వరకు లేదా రూ. 1 లక్ష వరకు బంగారం సుంకం లేకుండా తీసుకురావచ్చు. పురుషులు 20 గ్రాముల వరకు లేదా రూ. 50,000 వరకు బంగారం తీసుకురావచ్చు.

# 80 శాతం డిస్కౌంట్..

**అమెజాన్‌లో అదిరిపోయే ఆఫర్లు! ఎప్పటి నుంచి అంటే..?**
అమెజాన్ కూడా తన ఫ్రీడమ్ సేల్‌ను ప్రకటించింది. ఫ్లిప్‌కార్ట్ తన ఫ్రీడమ్ సేల్‌ను ప్రకటించిన తర్వాత అమెజాన్ కూడా ఈ ప్రత్యేకమైన సేల్‌ను ప్రకటించింది.అమెజాన్ సేల్ త్వరలో ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లో ప్రారంభం కానుంది. ఈ సేల్ సమయంలో కొనుగోలుదారులు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, గృహోపకరణాలతో సహా అనేక రకాల వస్తువుల ధరలపై భారీ తగ్గింపు ఇవ్వనుంది. ప్రైమ్ వినియోగదారులు 12 గంటల ముందుగానే యాక్సెస్ పొందుతారు. ఈ సేల్‌లో గోల్డ్ రివార్డులు, గిఫ్ట్ కార్డ్ వోచర్లు, ట్రెండింగ్ డీల్స్, రాత్రి 8 గంటల డీల్స్, బ్లాక్‌బస్టర్ డీల్స్ వంటి ప్రత్యేక ఆఫర్‌లు కూడా ఉంటాయి.

**సేల్ ప్రారంభ తేదీ..**
అమెజాన్ ఫ్రీడమ్ సేల్ జూలై 31న మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రైమ్ వినియోగదారులకు ఈ సేల్ 12 గంటల ముందుగానే అంటే జూలై



31 అర్ధరాత్రి ప్రారంభమవుతుంది. %ాదీ×% కార్డ్‌తో షాపింగ్ చేసేటప్పుడు వినియోగదారులు తక్షణ 10 శాతం తగ్గింపును కూడా పొందవచ్చు. ఈ సేల్ కోసం కంపెనీ ఒక ప్రత్యేక మైక్రోసైట్‌ను సృష్టించింది, అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి సమగ్ర సమాచారాన్ని అందిస్తుంది.అదనంగా బంగారం బహుమతులుగా అదనంగా 5 శాతం తగ్గింపు లభిస్తుంది. గిఫ్ట్ కార్డ్ వోచర్ల ద్వారా అదనంగా 10 శాతం ఆదా చేసుకోవచ్చు. ఈ నెల ప్రారంభంలో అమెజాన్ తన ప్రైమ్ డే సేల్‌ను కూడా నిర్వహించింది. ఆ ఈవెంట్ స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్‌లతో సహా గృహోపకరణాలపై ఆకర్షణీయమైన డీల్‌లను అందించింది, కానీ ప్రైమ్ వినియోగదారులకు మాత్రమే. దీనికి విరుద్ధంగా అమెజాన్‌లో రాబోయే ఫ్రీడమ్ సేల్ ప్రైమ్, సాధారణ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది.

**అమెజాన్ ఫ్రీడమ్ సేల్ డీల్స్, ఆఫర్లు**
ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లోని 'బజార్' విభాగంలో ఫ్యాషన్, గృహోపకరణాలపై 80 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, రిఫ్రిజిరేటర్‌లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులపై "ట్రెండింగ్ డీల్స్", "8 %ాఖీ% డీల్స్" "బ్లాక్‌బస్టర్ డీల్స్" కింద గణనీయమైన తగ్గింపులు లభిస్తాయి. అనేక ఉత్పత్తులపై ఎక్స్ఛేంజ్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది.ఈ సేల్‌కు ముందస్తు యాక్సెస్ ప్రత్యేకంగా ప్రైమ్ సభ్యులకు మాత్రమే. అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ షాపింగ్ ఎడిషన్ ప్లాన్ రూ.399 నుండి ప్రారంభమవుతుంది. ఈ రూ.399 ప్లాన్ అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్‌ను పూర్తి 12 నెలల పాటు అందిస్తుంది. అమెజాన్ ప్రైమ్ లైట్ వార్షిక ప్లాన్ రూ.799 కాగా, స్టాండర్డ్ ప్రైమ్ మెంబర్‌షిప్ వార్షికంగా రూ.1,499 ఖర్చవుతుంది. నెలవారీ చెల్లింపులను ఇష్టపడే వారికి, స్టాండర్డ్ ప్లాన్ నెలకు రూ.299 నుండి ప్రారంభమవుతుంది.

# పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు

## ట్రైన్ ఎలా ఉంటుందో తెలుసా?

భారతీయ రైల్వేలు ఇప్పుడు రైల్వే ప్రయాణికులకు మరో పెద్ద సౌకర్యాన్ని అందించడానికి సన్నాహాలు చేస్తోంది. త్వరలో దేశంలో వందే భారత్ స్లీపర్ రైళ్లు నడుస్తున్నట్లు కనిపిస్తుంది.ఈ రైళ్లను సుదూర, మధ్యస్థ దూర ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, వేగంగా, ఆధునికంగా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఇప్పుడు ప్రయాణికులకు గొప్ప సౌకర్యాలు లభించడమే కాకుండా ప్రయాణ అనుభవం కూడా పూర్తిగా కొత్తగా, మెరుగ్గా ఉంటుంది.

**వందే భారత్ స్లీపర్ రైలు ఎలా ఉంటుంది?**
వందే భారత్ స్లీపర్ రైళ్లలో సాధారణ రైళ్లలో ఇంకా అందుబాటులో లేని అనేక ఫీచర్లు ఉంటాయి. ఈ రైళ్లలో ఆటోమేటిక్ డోర్లు ఉంటాయి. అంటే, రైలు ఆగి స్టార్ట్ అయినప్పుడు తలుపులు ఆటోమేటిక్‌గా తెరుచుకుని మూసుకుపోతాయి. బెర్తులు అంటే స్లీపింగ్ సీట్లు చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రయాణికులకు ఆన్-బోర్డ్ వై-ఫై సౌకర్యం కూడా ఉంటుంది. రైలు డిజైన్ విమానం లాగా ఉంటుంది. ఇది ప్రయాణికులకు ప్రయాణ సమయంలో శాంతి, భద్రత, సౌలభ్యం మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది సెమీ-హై-స్పీడ్ రైలు అవుతుంది. ఇది వేగంగానే ఉంటుంది. కుదుపుల అనుభూతి తక్కువగా ఉంటుంది.వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కేందుకు సిద్ధంగా ఉందని, త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి రానుందని రైల్వే మంత్రి శుక్రవారం రాజ్యసభకు తెలిపారు. ఈ రైలు మొదటి నమూనా సిద్ధం చేసిందని, దాని ఫీల్డ్ ట్రయల్ కూడా విజయవంతమైందని ఆయన



తెలిపారు.వందే భారత్ స్లీపర్ రైలు రూపకల్పన ఇప్పుడు పూర్తిగా ఖరారు చేసినట్లు రైల్వే మంత్రి తెలిపారు. ప్రస్తుతం 10 రైళ్లు తయారీ ప్రక్రియలో ఉన్నాయి. వీటితో పాటు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో మరో 50 రైళ్లు ఉత్పత్తి అవుతున్నట్లు చెప్పారు. అదే సమ యంలో మొత్తం 200 వందే భారత్ స్లీపర్ రైళ్ల తయారీకి వివిధ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చినట్లు చెప్పారు.వీటిలో 'కైనెట్ రైల్వే సొల్యూషన్స్ లిమిటెడ్' అనే కంపెనీకి 16 కోచ్‌లతో 120 రైళ్లను తయారు చేసే బాధ్యతను అప్పగించారు. అయితే, ఈ ఒప్పందాన్ని 24 కోచ్‌లతో 80 రైళ్లకు మార్చారా అని తృణమూల్ ఎంపీ సాకేత్ గోఖలే ప్రశ్న లేవనెత్తారు. దీనిపై మంత్రి కూడా స్పష్టత ఇచ్చారు. మరియు నిర్దేశించిన నిబంధనల ప్రకారం.. అన్ని మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే కొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లు దేశంలో రైలు ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి.

## మీ బ్యాంకు ఖాతాలో పరిమితికి
# మించి డిపాజిట్ చేస్తే ఏమవుతుంది?

నేటి కాలంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకులో పొదుపు ఖాతా అవసరం. ప్రభుత్వ పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలంటే బ్యాంకు ఖాతా తప్పనిసరి. అయితే అది లేకుండా డిజిటల్ లావాదేవీలు జరగవు.భారతదేశంలో బ్యాంకు ఖాతా తెరవడానికి ఎటువంటి పరిమితి లేదు. దీని కారణంగా ప్రతి వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉంటాయి. పొదుపు ఖాతాలో మీ డబ్బు కూడా సురక్షితంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు బ్యాంకు ఈ డిపాజిట్ చేసిన మొత్తానికి వడ్డీని కూడా ఇస్తుంది. నిబంధనల ప్రకారం.. జీరో బ్యాలెన్స్ ఖాతా మినహా అన్ని ఖాతాలలో మినిమమ్ బ్యాలెన్స్ ఉంచడం అవసరం. లేకపోతే బ్యాంక్ మీకు పెనాల్టీని వసూలు చేస్తుంది. నిబంధనల ప్రకారం, మీరు మీ సేవింగ్స్ ఖాతాలో ఎంత డబ్బునైనా ఉంచుకో వచ్చు. దీనికి పరిమితి లేదు. అయితే మీ ఖాతాలో జమ చేసిన మొత్తం ఎక్కువై అది ఆదాయపు పన్ను పరిధిలోకి వస్తే, ఆ ఆదాయ మూలాన్ని మీరు చెప్పాల్సి ఉంటుంది.

## ఇక చాట్ జీపీటిని మెటా
## తొక్కేయడం ఖాయమా..?

ఏఐ యుగం మొదలైన తర్వాత మారుమోగిపోయిన పేరు చాట్ జీపీటీ. అది చేస్తున్న చిన్నపాటి పనులకే ఆశ్చర్యపోతుంటే.. భవిష్యత్తులో అది ఊహించని విధంగా పనిచేస్తుందని టెక్ నిపుణులు అంటున్నారు.అయితే సోషల్ మీడియాలో రారాజుగా ఉన్న మెటా అధినేత మార్క్ జూకర్‌బర్గ్ సైతం ఏఐదే భవిష్యత్తు అని అర్థం చేసుకున్నాడు. మెటా ఏఐని కూడా లాంచ్ చేశాడు. దాన్ని మరింత తీర్చిదిద్దేందుకు ఓ మాస్టర్ మైండ్‌ను తన కంపెనీలోకి తీసుకొచ్చాడు. అతనెవరో కాదు చాట్ జీపీటీ కో క్రియేటర్ షెంగ్జియా జావో. ఇతను తాజాగా మెటా ప్లాట్‌ఫామ్స్ సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌కు చీఫ్ సైంటిస్ట్‌గా నియమితుడయ్యాడు.ఈ పాత్రలో షెంగ్జియా నాతో, అలెక్స్‌తో నేరుగా కలిసి మా కొత్త ల్యాబ్ కోసం పరిశోధన ఎజెండా, శాస్త్రీయ దిశను నిర్దేశిస్తారు అని జుకర్‌బర్గ్ థ్రెడ్స్ పోస్ట్‌లో మెటా చీఫ్ AI ఆఫీసర్ అలెగ్జాండర్ వాంగ్‌ను ప్రస్తావిస్తూ పేర్కొన్నాడు. OpenAIలో మాజీ పరిశోధన శాస్త్రవేత్త అయిన జావో, ChatGPT, GPT-4, 4.1, 3తో సహా అనేక మినీ మోడళ్లను సహ-సృష్టికర్తగా ఉన్నాడు.ఇటీవలి వారాల్లో ఓపెన్‌ఏఐ నుండి మెటాకు మారిన అనేక మంది పరిశోధకులలో ఆయన ఒకరు, అధునాతన %ా×%లో అంతరాన్ని తగ్గించడానికి జుకర్‌బర్గ్ ప్రత్యర్థుల నుండి దూకుడుగా నియామకాలు తీసుకుంటున్నందున విస్తృత ప్రతిభ ఆయుధ పోటీలో భాగంగా మారింది. మెటా అగ్రశ్రేణి పరిశోధకులను ఆకర్షించడానికి సిలికాన్ వ్యాలీ అత్యంత లాభదాయకమైన వేతన ప్యాకేజీలు, అద్భుతమైన స్టార్టప్ ఒప్పందాలను అందిస్తోంది. ఈ వ్యూహం దాని లామా 4 మోడల్ పేలవమైన పనితీరును అనుసరిస్తుంది.మెటా తన లామా మోడల్స్, దీర్ఘకాలిక కృత్రిమ జనరల్ ఇంటెలిజెన్స్ ఆశయాలపై పనిని ఏకీకృతం చేయడానికి ఇటీవల సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌ను ప్రారంభించింది.

## సొంతింటి కలను నిజం చేసుకోవడానికి
### జాయింట్ హోమ్‌లోన్ మంచిదా? పర్సనల్ లోన్ బెస్టా?



సొంత ఇల్లు కలిగి ఉండాలనే కల చాలా మందికి ఉంటుంది. ప్రస్తుత కాలంలో దంపతులిద్దరూ ఉద్యోగాలు చేస్తూ.. ఎప్పటికైనా మంచి ఇళ్లు కొనాలని, కట్టుకోవాలని అనుకుంటూ ఉంటారు. అయితే.. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉండేవారు ఎక్కువగా హోమ్ లోన్ తీసుకొని ఇళ్లు లేదా ఫ్లాట్ కొనుకుంటూ ఉంటారు. అయితే మరి యువ జంటలు జాయింట్ హోమ్ లోన్ తీసుకుంటే మంచిదా? లేక ఇద్దరూ పర్సనల్ లోన్ తీసుకుంటే మంచిదా అనే విషయంపై ఆర్థిక నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం.. జాయింట్ హోమ్ లోన్, పర్సనల్ లోన్ రెండూ చాలా భిన్నమైనవి. కొన్ని సార్లు తమకు సెట్‌కాని లోన్‌ను ఎంపిక చేసుకోవడం వల్ల నష్టపోతారు. వడ్డీ రూపంలో ఎక్కువగా చెల్లించాల్సి వస్తుంది.ఆర్థిక నిపుణుల ప్రకారం దంపతులిద్దరూ పర్సనల్ లోన్ తీసుకోవడం కంటే.. జాయింట్ హోమ్ లోన్ తీసుకోవడమే ఉత్తమం అని అంటున్నారు. అందుకు గల కారణాలను కూడా వివరించాడు..

**తక్కువ వడ్డీ...**
జాయింట్ హోమ్ లోన్‌కు సాధారణంగా పర్సనల్ లోన్ కంటే తక్కువ వడ్డీ రేట్లు ఉంటాయి. భారతదేశంలో నేడు గృహ రుణ రేట్లు సంవత్సరానికి 8-9 శాతంగా ఉన్నాయి. అయితే వ్యక్తిగత రుణాలు 16 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉన్నాయి. జాయింట్ హోమ్ లోన్‌తో మరో ప్లస్ పాయింట్ ఏమిటంటే తిరిగి చెల్లించే కాలం. గృహ రుణాలు 20-30 సంవత్సరాల వరకు ఉంటాయి. వ్యక్తిగత రుణాలు సాధార ణంగా 1-5 సంవత్సరాలలోపు చెల్లించాల్సి ఉంటుంది, దీని వలన నెలవారీ వాయిదాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

**డబుల్ టాక్స్ సేవింగ్స్...**
ఉమ్మడి గృహ రుణాలు మరో పెద్ద ప్రయోజనం ఏంటంటే.. పన్ను ప్రయోజనాలు. భాగస్వాము లిద్దరూ సెక్షన్ 80 కింద అసలు చెల్లింపుపై ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల వరకు, సెక్షన్ 24 కింద వడ్డీపై ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు పన్ను మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు వారధిగా ఉండాలి





## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 గాజుల రామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేజ్-3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఫుట్ పాత్ నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. కాలనీ అభివృద్ధిలో పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు రవికాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోవ కుమార్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఎండి. జమీల్, రఘుపతి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఎండి. సామియుద్దీన్, సూర్య మౌళి రెడ్డి, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవీంద్రా రెడ్డి, మణికంఠ, గణేష్ గౌడ్, మహిళా కార్యదర్శి దివ్యా రెడ్డి, అనిత, కోశాధికారి నరసింహ చారి, సంయుక్త కోశాధికారి ఆర్.సతీష్, ధర్మ రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు మారుతి నాయుడు, నాగేశ్వర రావు, ఆంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, తులసి రామ్, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఇస్నాపూర్ బీరప్ప దేవాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్

### ఘనంగా బీరప్ప విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**జిన్నారం జూలై 27 (నినాదం):** మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవాటు చేసుకోవాలని.. నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలకు నిరంతరం సంపూర్ణ సహకార అందిస్తున్నామని పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా పది లక్షల రూపాయల విరాళం అందించామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గం వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 200లకు పైగా దేవాలయాలు నిర్మించడంతో పాటు ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. నూతన దేవాలయాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి మండల పరిధి బాచుపల్లి గ్రామంలోని నల్లపోచమ్మ దేవాలయం (ఏడు గుళ్ల)లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. బాచుపల్లి లోని స్థానిక ప్రజాప్రతినిధులందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బోనాల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు లు మాజీ కార్పొరేటర్లు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లపోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. బాచుపల్లి మండల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును మర్యాదపూర్వకంగా కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్ ముదిరాజ్, కాసాని వీరేష్ ముదిరాజ్, ఆగం రాజు, బాలాజీ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, జీహెచ్ఎంసి కార్పొరేటు జగన్, హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేకపూజలు



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో ఆదివారం మారు బోనం ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు ఏం.కృష్ణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన, హారతి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత 29 ఏండ్ల నుండి ఏం.కృష్ణ కుటుంబ సభ్యులు అమ్మవారికి మారు బోనం సమర్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నల్లపోచమ్మ, రాధమ్మ తల్లుల బోనాల వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామమైన బాచుపల్లి శ్రీ పోచమ్మ, శ్రీ రాధమ్మ అమ్మవార్ల బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ నల్ల పోచమ్మ శ్రీ రాధమ్మ దేవి అమ్మవార్ల బోనాల వేడుకల సందర్భంగా కొలను హనుమంత రెడ్డి కుటుంబ సభ్యులు దేవతా మూర్తులకు బోనాలు చెల్లించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర చీఫ్ శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఇతర ముఖ్య నేతలతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సరెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ రాధాకృష్ణ మఠం స్థలాన్ని లీజుకు ఇవ్వద్దు

### దేవాదాయ ధర్మాదాయ శాఖ వినతిపత్రం అందజేసిన ఆలయ పూజారులు



**అల్వాల్, జూలై 27 (నినాదం):** శ్రీ రాధాకృష్ణ మఠం భూములను లీజుకు ఇవ్వద్దని ఆలయ ధర్మకర్త కాంతి దాస్. తండ్రి లేట్ దీపక్, లేట్ దీపక్ దాస్. మచ్చ బొల్లారం మార్కెట్ సమీపంలో గల శ్రీ రాధాకృష్ణ బాలాజీ మఠంనకు పూజారులుగా దేవాలయ ప్రాంగణ రక్షకులుగా, కాపలాదారులుగామా ముత్తాల కాలం నుండి వంశపారంపర్యంగా సుమారు వంద సంవత్సరాల నుండి దేవునికి దీప- దూప నైవేద్యాలు పెడుతూ సేవలందిస్తున్నాము తమరు దేవాలయానికి చెందిన సర్వే నంబర్ 91లో ఒక ఎకరం 10 గుంటల భూమిని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జీవో ఆర్ టి నంబర్ 272 %ఋ% 02-07-25 రెవెన్యూ. ఈ ఎస్ డి టి ఎస్ 11) రిపోర్ట్ ప్రకారముగా ముక్తి దాం చారిటబుల్ ట్రస్ట్ వారికి అపర కర్మలు (పిండ ప్రధాన కర్మలు) నిర్వహణ నిమిత్తం 11 సంవత్సరాల పాటు నెల వారి . అద్దె ప్రాతిపదికన అద్దెకు ఇచ్చుటకు ప్రతిపాదించడమైనది. దేవాలయానికి సంబంధించిన భూమినిముక్తి దామ్ ట్రస్ట్ కు అపర కర్మల నిమిత్తం అద్దెకు ఇస్తే , ఇక్కడ సమాజంలో భక్తులలోప్రజలలో ఇప్పటివరకు ఉన్న సహృదయ, ప్రశాంతమైన వాతావరణానికి విఘాతం కలుగుతుంది .ఈ రాధాకృష్ణ బాలాజీ మఠం (దేవాలయం.) నకు చుట్టుప్రక్కల సమీపంలో వినాయక దేవాలయం, సాయిబాబా దేవాలయం, హనుమాన్ దేవాలయం , శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం దగ్గరలోనే మసీదు తో అన్ని కులాల మతాల వారితో ప్రక్కనే ఉన్న కూరగాయల మార్కెట్ కు వచ్చే ప్రజలతో కళ కళ లాడుతోంది.కావున భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండడానికిదేవాలయ భూమిని ముక్తిచార బుల్ టెస్ట్ అద్దెకు ఇచ్చే ప్రతిపాదనను రద్దు చేసుకోవాల్సిందిగా వేడుకుంటున్నాం. .కాంతిదాస్ తండ్రి లేట్ దీపక్ దాస్.శ్రీ రాధాకృష్ణ బాలాజీ మఠందేవాదాయవాసులు. ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ శ్రీమతి కృష్ణ వేణి కి వినతి పత్రం అందచేస్తున్న ఆలయ ధర్మకర్త కాంతి దాస్, స్థానిక ప్రజలు తుల్జాదేవి,రమాదేవి, లక్ష్మి, అలేఖ్య, ప్రదీప్,విశాల్,రాణి, మహంత్ చేతన్ గిరి,కళ్యాణ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** కడ్తాల్ మండల కేంద్రంలోని గోవిందాయపల్లి తండాలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు పండుగను నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున గిరిజన సాంప్రదాయ దుస్తులతో బోనాలను ర్యాలీగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీలు, గూడూరు శ్రీనివాసరెడ్డి, లచ్చి రామ్ నాయక్, లో కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సంతోష్ నాయక్, రామకృష్ణ, జోగు వీరయ్య, మంగళపల్లి నరసింహ, ఆలయ చైర్మన్ శత్రు నాయక్, వైస్ చైర్మన్లు, సభావాట్ రాములు నాయక్, బాణావత్ సాయి లాల్, పాతావత్ మన్య సభావత్ నిరంజన్ సభావాట్ సేవియా నాయక్ శంకర్ నాయక్, పూజారి తావూరియా నాయక్ కార్యవర్గ సభ్యులు అందరూ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గంగమ్మతల్లికి బోనాలు

### పాల్గొన్న ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై26,(నినాదం):** ఉప్పల్ న్యూ విజయపురి కాలనీలో శ్రీ గంగమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. శనివారం సాయంత్రం గంగమ్మ బోనాలు గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన . ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కాలనీ అధ్యక్షులు లెల్లెల వెంకటేష్ జనరల్ సెక్రటరీ పబ్బు నరసింహ , నాగిరెడ్డి, తెల్కల మోహన్ రెడ్డి , ఆంజనేయులు, అంబటి యాదయ్య, కాయ హనుమంతు, గొంగడి వెంకటేష్, గోపాలకృష్ణ , కిరణ్, యాదగిరి, పూస సతీష్, ఇతర కాలని వాసులు తుమ్మల దేవిరెడ్డి, లెక్కల అంజిరెడ్డి, వెంకటేష్ సెట్, భీంసేన్, మోహన్ నాయక్, బొడిగె మల్లేష్ కాలనీవాసులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

# భూమాఫియా ఆగడాలను అరికట్టాలి

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతి



**మహేశ్వరం జులై 27 (నినాదం):** లోయపల్లి గ్రామపంచాయితీ ఆంబోతు తండా పరిధిలోని భూమీ ధర్మయ చెరువుకి సంబంధించిన 500 ఎకరాల భూమిపై పట్టధరులైన ఆంగోత్ భిక్యా నాయక్, కుటుంబాలకు సభ్యులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంప్ ఆఫీస్ తొర్రూర్ లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఆదివారం ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు ఆంగోత్ కృష్ణ నాయక్ మరియు ఆంగోత్ బాల్ కోటి నాయక్ మాట్లాడుతూ.... మంచాల మండలం లోయపల్లి ఆంబోతుండ గ్రామం కొంతమంది బ్రోకర్లు దారులతో కలిసి పట్టేదారులు మరియు రైతులను తక్కువ రేట్లకు మాట్లాడి గిరిజనులు భూములు లాక్కోవడానికి పెద్ద భూదండ మాఫియా నడిపిస్తున్నారు అలాంటివారు మంచాల మండలంలో గ్రామంలో పెద్ద ఎత్తున రైతుల దగ్గర నుండి 30వేల రూపాయలకే ఎకరానికి మాట్లాడుకుని లక్షల రూపాయల భూమిని భూమాఫియా చేతిలో పెట్టడానికి పెద్ద ఎత్తున రైతుల ఆర్థిక ఇబ్బందులు విషయాలను తెలుసుకొని వారికి డబ్బులు ఆశ చూపించి కొంత డబ్బు ఇచ్చి కోట్ల రూపాయలు భూమిని పెద్ద భూమాఫియా చేతుల్లో అంటగడుతున్నారు ఒకవేళ పట్టేదారులు రైతులు వినకపోతే తప్పుడు పత్రాలు సృష్టించి ఫేక్ డాక్యుమెంట్స్ వారికి డబ్బులు ఇప్పిస్తున్నారు పట్టాదారులకు తెలియకుండా సర్వేలు చేయిస్తున్నారు పట్టేదారుల మధ్యలో గొడవలు పెట్టి భూమి తక్కువ రేట్ కి వచ్చే విధంగా గొడవలు చేయిస్తున్నారు పట్టేదారులకు రైతులకు కొంతమందికి మొయినాబాద్ గెస్ట్ హౌస్ తీసుకెళ్లి సంతకాలు పెట్టించుకుంటున్నారు గతంలో 2006లో ఆకుల రాజయ్య చేసే విధంగా మరొక్కసారి భూమాఫియా లోయపల్లి గ్రామంలో మంచాల మండలంలో మొదలైంది వీటిని వెంటనే అరికట్టాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారికి కుటుంబ సభ్యులు కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ తమ భూమికి ఎవరు వచ్చినా వాళ్లపై చట్టరీత్యామైన కఠినమైన చర్యలు తీసుకునేలా తమకు అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆంబోతు హరి కిషన్ రవీందర్ సన్నీ శివ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పలు ప్రాంతాలలో జరిగిన శుభకార్యాలు దేవాలయాల్లో జరిగిన వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగా గాజులరామారం డివిజన్ సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో వర్షిత సారీ ఫంక్షన్ లో పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ, నరేష్, అరాస్, మహేష్, రమణ, శంకర్ నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

**సతీష్ బాబు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న కార్పొరేటర్..**

గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ప్రెసిడెంట్ సతీష్ బాబు నూతన గృహప్రవేశ వేడుకల్లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కుటుంబ సభ్యులు పాల్గొని సతీష్ బాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, రావుల రమణ, రావుల వెంగళరావు రవి కాంత్, బాలరెడ్డి, గురు ప్రసాద్ , సురేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మురళి కృష్ణ పాండు,శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**రవి నారాయణ రెడ్డి నగర్ బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్..**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్ పరిధిలో రావి నారాయణరెడ్డి నగర్ లో బోనాలు పండుగ సందర్భంగా శ్రీ ఎల్లమ్మ నల్ల పోచమ్మ దేవాలయం నందు ఆదివారం అమ్మవారి ఒడిబియ్యం అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గౌరవా రావుల శేషగిరి పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సాతాల గోపాల్ మురళీకృష్ణ ప్రసాద్ గోపి స్వామి శ్రీనివాస్ శంకర్ గంగాధర్ పాండు ముదిరాజ్ లక్ష్మి శారద రాజు భవాని తదితర నాయకులు పాల్గొన్నారు.

**అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న కార్పొరేటర్..**

చింతల్ డివిజన్ ఎన్.ఎల్.బి నగర్ లో అమ్మవారి ఒడిబియ్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్ గౌడ్, ప్రభాకర్ గుప్తా, జగదీష్ గుప్తా, బసవరాజ్, సత్యనారాయణ, ఉమాశంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంక్ కాలనీ అభివృద్ధికి.. సహకారం ఎప్పుడూ ఉంటుంది

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ బ్యాంక్ కాలనీ వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ను మర్యాద పూర్వకంగా కలిసి కాలనీలో అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, డివైడర్లను మరమ్మత్తు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ మున్సిపాలిటీలు, జీహెచ్ఎంసీ ప్రాంతాలలోని అన్నీ కాలనీలను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధిపరిచామని, రానున్న రోజుల్లో కూడా బ్యాంక్ కాలనీ అభివృద్ధికి సహకారం ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కిట్టు, ఆనంద్, ప్రవీణ్, అభిలాష్, కెవిఆర్, రామభద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నార్ల సురేష్‌కు సన్మానం



**అల్వాల్, జూలై 27 (నినాదం):** తమిళనాడులోని హోసూర్ నగరంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, రియల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో నార్ల సురేష్ కు గౌరవ డాక్టరేట్ అందజేసిన సందర్భముగా మచ్చ బొల్లారంలోని స్థానికులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరములుగా సామాజికంగా ఆధ్యాత్మికంగా రాజకీయంగా వివిధ రకాల సేవలను అందజేస్తున్నాడని ముఖ్యంగా పేదల అభ్యున్నతికి తోడ్పడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తుంటాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, దప్పు రాజు, రాజేష్, వెంకటేష్, విజయ్, శ్రీను, జయన్న నర్సింగ్, శ్రవణ్ ,దశరథ్, ధనరాజ్ ప్రవీణ్, పాల్గొన్నారు.

## రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలని కూన శ్రీశైలం గౌడ్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, జూలై 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ లో రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. బాలయ్య నగర్‌లో కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ను అభ్యర్థించారు. బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థనపై కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి బాలయ్య నగర్ లో అవసరమైన చోట రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సిహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

### అమ్మవారిని వేడుకున్న భగవాన్ ఫౌండేషన్ చైర్మన్



**మహేశ్వరం, జులై 27 (నినాదం):** తెలంగాణ ప్రజలను సుఖసంతోషాలతో ఉంచాలని, అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని మేరమ్మ అమ్మవారిని కోరుకున్నట్లు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గోవిందాయ పల్లి గ్రామంలో అత్యంత వైభవంగా మేరామా యాడి జాతర బోనాల పండుగ సందర్భంగా గోవిందాయ పల్లి ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయా ఆలయల్లో పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషంగా జీవించాలన్నారు. రాష్ట్రప్రజలను సంతోషంగా ఉండేలా చూడమని అమ్మవారిని వేడుకున్నానని వెల్లడించారు. బోనాలఉత్సవాల పురస్కరించుకుని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించాలన్నారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజే శారు. ఎలాంటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపీటీసీలు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ, మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సంతోష్ నాయక్, రామకృష్ణ, జోగు వీరయ్య, మంగళపల్లి నరసింహ, ఆలయ చైర్మన్ నాయక్, మాన్య నాయక్, శంకర్ నాయక్, సేవియా నాయక్ థావుర్యా నాయక్, స్థానికులు నాయకులు భక్తులు, పూజారి చాత్రు నాయక్, రాములు నాయక్, రూప్ సింగ్ నాయక్, రమేష్ నాయక్, మాన్యా నాయక్, సాయిలాల్ నాయక్, భాస్కర్ నాయక్, రామ, శ్రీను, చందర్, దేవా, భీంజి నాయకులు పాల్గొన్నారు.

## యామ నర్సయ్య ఆత్మ శివైక్యం చెందాలి



**జమ్మికుంట, జూలై 27 (నినాదం) :** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామ మాజీ సర్పంచ్ యామ రవీందర్ తండ్రి యామ నర్సయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్, అనంతరం శాయంపేటలోని వారి నివాసంలో రవీందర్ ను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం నరసయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నరసయ్య మృతికి గల కారణాలు తెలుసుకొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలుపుతూ రమేష్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ఇంచార్జ్ జెజె జోడు కుమారస్వామి రాపర్తి అఖిల్ గౌడ్ రాకేష్ వివేక్ వినయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గురుద్వార్ కమిటీని సన్మానించిన టీఎన్జీవో సంఘం నాయకులు



**కరీంనగర్, జూలై 27(నినాదం):** ఇటీవల జరిగిన కరీంనగర్ గురుద్వారా ఎన్నికలలో అధ్యక్షులుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన జూనియర్ సహాయకులుగా అదే విధంగా టీఎన్జీవో సంఘంలో పెద్దపెల్లి జిల్లా సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న సర్దార్ హర్మిందర్ సింగ్ ప్రధాన కార్యదర్శిగా ఏపీఎల్ సింగ్ నేడు గురుద్వారాలో బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎంప్లాయిస్ జెఏసీ చైర్మన్ టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి సాంప్రదాయం మేమెంటోను బహుకరించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి మాట్లాడుతూ, సేవాలే నాయకులుగానూ ఎదురు చూడవలసిన అవసరం లేదని బాధ్యత తీసుకొని పని చేస్తే మనమే నాయకుల మౌతామని దానికి నిదర్శనం మన చిన్నప్పటి సర్దార్ హరిమేందర్ సింగ్ అని, గురుద్వారా సభ్యులు మీ మీద పెట్టిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తూ వారి పూర్తి విశ్వాసం మాకు ఉందని మా ప్రభుత్వ ఉద్యోగి గెలిచినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జమ్మికుంట, జూలై 27 (నినాదం) :** చిరుధాన్యాలు తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రస్తుతం ఉన్న మానవ జీవన శైలిలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయని పురాతన కాలంలో మన పూర్వీకులు చిరుధాన్యాలను తిని ఆరోగ్యంగా ఉన్నారని ఇప్పుడు అదే చిరుధాన్యాలు ప్రస్తుతం ప్రతి ఒక్కరు వాడే పరిస్థితి వచ్చిందని ట్రస్ట్ అధ్యక్షుడు పుల్లూరి సంపత్ రావు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో కేటీఆర్ మిల్లెట్స్ స్టాల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఆ ఆహార పదార్థాలను తీసుకున్న వారిలో పోషక విలువలు ఉండడం లేదని మెరుగైన ఆరోగ్యం కోసం చిరు ధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని వారు సూచించారు. చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని అని ముఖ్యంగా షుగర్ బీపీ థైరాయిడ్ లాంటి జబ్బులు కంట్రోల్లో ఉంటాయని ప్రతి ఒక్కరు మిల్లెట్స్ ను అలవాటు చేసుకుంటే ఆస్పత్రికి వెళ్లే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు.

## గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్న యువకుడు అరెస్ట్



**కోదాడ,జూలై 27(నినాదం):** గంజాయి సేవిస్తూ విక్రయిస్తున్న యువకుడు ని అనంతగిరి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను ఎస్ఐ నవీన్ కుమార్ ఆదివారం వెల్లడించారు. అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మరబండ పాలెం గ్రామ శివారులో జనని పెట్రోల్ బంక్ సమీపాన గల కసగాల వెంకటరామయ్య యొక్క చెరువులో ఒక వ్యక్తి గంజాయి తాగడం, అమ్మకం చేస్తున్నాడని సమాచారం రాగా అట్టి సమాచారం మేరకు సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లగా తమ్మరబండ పాలెం గ్రామానికి చెందిన షేక్ వేనాజ్ పాషా తండ్రి చాంద్ అను అతనిని పట్టుబడి చేసి, అతని వద్ద నుండి 200 గ్రాముల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు. నిందితుడు ప్రస్తుతం కోదాడ పట్టణంలోని ఒక తండ్రి యొక్క వెల్డింగ్ షాప్ లో పనిచేస్తున్నాడని, ఒరిస్సా రాష్ట్రంలోని పూరి సమీపంలో నుండి గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయిని నిందితుడు కొనుగోలు చేసినట్లు విచారణలో తెలిపాడు. గత సంవత్సరం నిందితునిపై కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఒక గంజాయి కేసు నమోదైనట్లు ఎస్ఐ నవీన్ కుమార్ వెల్లడించారు.

# శభాష్ సతీష్.. సేవలు అనిర్వచనీయం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశంసలు



**జమ్మికుంట, జూలై 27 (నినాదం)** తెలంగాణ యువజన ఆర్గనైజేషన్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలను చేయడంతో పాటు నిరుపేదలకు కరోనా కష్ట సమయంలో చేదోడు వాదోడుగా ఉండి వారికి నిస్వార్థంగా సేవలు అందించిన ఇమ్మడి సతీష్ ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభినందించారు. హైదరాబాదులోని తన సొంత నివాసానికి హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఇమ్మడి సతీష్ ను పిలిపించుకొని సేవా కార్యక్రమాల గురించి మాట్లాడడంతో పాటు రానున్న రోజుల్లో మాతో కలిసి పని చేయాలని భవిష్యత్తులో తెలంగాణ జాగృతి మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్న మీలాంటి యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరూ మాకు అండగా ఉండాలని కోరారు. ఈ విషయంపై ఇమ్మడి సతీష్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో మాట్లాడుతూ మా యూత్ సభ్యులతో పూర్తిగా మాట్లాడి తదుపరి విషయాలను మీకు తెలియజేస్తానని పేర్కొన్నారు.

# బీసీ డిక్లరేషన్ కాదు ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్

**బీసీ ముసుగులో ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లను అమలు చేసే కుట్ర**

**బీజేపీలో బీఆర్ఎస్ చేరికపై సీఎం రమేశ్ చెప్పింది నిజమే**

**అది తప్పని నిరూపించే దమ్ము కేటీఆర్ కు ఉందా?**

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, జూలై 27(నినాదం)** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం డిక్లరేషన్ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. "రాష్ట్రంలో 27 శాతం రిజర్వేషన్లు బీసీలకు అమలవుతున్నాయని, అదనంగా బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. అంటే తెలంగాణలోవంద శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోతున్నారు. అట్లాంటప్పుడు అది బీసీ డిక్లరేషన్ ఎట్లా అవుతుంది? అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే"అని స్పష్టం చేశారు. తెలంగాణలో హిందువులను మైనారిటీలుగా చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ ముస్లిం డిక్లరేషన్ అనే విష వృక్షాన్ని అడ్డుకోకపోతే దేశమంతా విస్తరించే ప్రమాదం ఉందన్నారు. బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించేదాకా ఆ బిల్లును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకు అమలు చేస్తేనే సంపూర్ణ మద్దతిచ్చి బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. కవితపై కేసులు ఎత్తేస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేస్తామంటూ సీఎం రమేశ్ ఎదుట కేటీఆర్ చేసిన ప్రతిపాదన ముమ్మాటికీ వాస్తవమేనన్నారు. అది తప్పని చెబుతున్న కేటీఆర్ కు బండి సవాల్ విసిరారు. "నేనే వేదిక ఏర్పాటు చేసి సీఎం రమేశ్ ను తీసుకొస్తా. డేట్, టైం ఫిక్స్ చేయ్. దమ్ముంటే చర్చకు రా. ఎవరిది తప్పో తేలుద్దాం"అని సవాల్ విసిరారు. ఈరోజు కరీంనగర్ లో జిల్లా ప్రధాని ఆసుపత్రిలో కేంద్ర నిధులతో నిర్మించిన 'క్రిటికల్ కేర్ బ్లాక్' భవనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఆ భవనమంతా కలియ తిరిగి ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులతో సమావేశమై మౌలిక సదుపాయల కల్పన, సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాటాడారు. ఏమన్నారంటే పూర్తి వివరాలిలా ఉన్నాయి. ఇంకో విషయం ఏమిటంటే.. ప్రతి ఏటా బోనాల పండుగను నిర్వహించుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. హిందువులంటే అంత చులకనా? తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలి. నేనడుగుతున్నా.వేరే మతాలకు సంబం ధించిన ప్రార్థనా మందిరాలను, మసీదులను కూల్చే దమ్ముందా? రోడ్డుకు అడ్డంగా ఎన్నో ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక తీర్పు రాబోతుంది**

**బి ఆర్ఎస్ పార్టీ ఖేల్ కతం దుకాణం బంద్...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**జమ్మికుంట, జూలై 27 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని , ఎన్నికల్లో బిజెపి శక్తి చాటి చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఇల్లంతకుంట మండలంలోని శ్రీరాముల పల్లిలో ప్రధాని మన్ కి బాత్ కార్యక్రమాన్ని స్థానిక బూత్ కార్యకర్తలతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి వీక్షించారు. ప్రోగ్రాం అనంతరం బీజేపీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు వాగ్దానాలు, హామీలు ఇచ్చిందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ చెప్పిన 6 గ్యారంటీలు, 420 హామీలను విస్మరించిందన్నారు. అనతి కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి దేనన్నారు. అందుకే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దిమ్మ తిరిగే ఫలితాలు వస్తాయని, చెంపపెట్టు లాంటి తీర్పు రాబోతుందని ఆయన జోస్యం చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల తో కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోతుందన్నారు. ఇక బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని , ఆ పార్టీకి ఓటు వేయడం దండగానే అభిప్రాయం ప్రజల్లో ఉందని తెలిపారు. ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, ఆకుల రాజేందర్, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, గుత్తికొండ రాంబాబు, ఇంగ్లే భారతి, తడిగొప్పుల రమేష్, నల్ల లింగారెడ్డి,రావుల విజయ్, మట్ల పవన్, తాళ్ల పాపిరెడ్డి,ఇంగ్లే రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య, శీలం సాయి ప్రసాద్ రెడ్డి,కౌడగాని వనజ, సానవేన శ్రీను, సారయ్య, ఆసాలా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సన్ రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్**



**కరీంనగర్, జులై 27(నినాదం):** సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్ రైజ్ హాస్పిటల్స్ సౌజన్యంతో ముకరం పురలోని వాణినికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం మెగా సక్సెస్ కావడం పట్ల నరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.అయిదు వందల మంది పైగా ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని అనుభవం గల వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా ఈసిజి,టుడి ఈకోతో పాటు, అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలవల్ల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల ముందు జాగ్రత్తగా ఆరోగ్యాన్ని కాపాడుకున్నవారవుతారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ అన్ని పరీక్షలు బయట చేయించుకోవాలంటే దాదాపు పది లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని దాదాపు మూడు లక్షల రూపాయల విలువ గల మందులు ఉచితంగా ఇవ్వడం జరిగిందని నరేందర్ రెడ్డి తెలిపారు.మెగా సక్సెస్ చేసిన ప్రజలకు సన్ రైజ్ హాస్పిటల్ యాజమాన్యానికి నరేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ మెగా వైద్య శిబిరంలో సీనియర్ కార్డియాలజిస్ట్ డా.కె కిరణ్ కుమార్,జనరల్ ఫిజీషియన్లు డా.జెసురేష్, సిహెచ్ కార్తీక్,న్యూరో సర్జన్ డా.కె శివ కుమార్, ఆర్థోపెడిక్ డా.కె రవికాంత్,గైనకాలజిస్ట్ డా.ఈ నయని, మార్కెటింగ్ హెడ్ కె ప్రసాద్ సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు మల్లికార్జున రాజేందర్,ఆర్ష మల్లేశం,కాంగ్రెస్ నాయకులు గడమల్ల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుల ఔదార్యం

**కష్ట కాలంలో మిత్రుడికి చేయూత**



**జమ్మికుంట, జూలై 27 (నినాదం):** చిన్నతనం నుండి తనతో చదువుకున్న మిత్రుడు కష్టకాలంలో ఉన్న ఉండగా తోటి మిత్రులందరికీ ఆర్థిక చేయూతనందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. వీణవంక మండలంలోని చల్లూరు హైస్కూల్లో 1997-98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మిత్ర ఫౌండేషన్ విద్యార్థులు తన చిన్ననాటి మిత్రుడు మడికొండ సంపత్ భార్య రెండు నెలల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందింది. ఇద్దరు కుమార్తెలు ఉండగా ఈ విషయం తెలుసుకున్న స్నేహితులందరూ కలిసి 35 వేల రూపాయలను సేకరించి మడికొండ సంపత్ కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా దూడం సదానందం తండ్రి, గొడుగు శంకర్ తండ్రి, చుక్కా సదయ్య కుమారుడు ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యాల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ డి ఉమర్, నేరెళ్ల సతీష్, కేశెట్టి జగన్ ,పెద్ది విశ్వనాథరెడ్డి, నేదురు సమ్మయ్య, దూడం సదానందం, వేల్పుల రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కోరం లేక వాయిదా పడ్డ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం



**కరీంనగర్, జులై 27(నినాదం):** ది కరీంనగర్ జిల్లా సహకార అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం అధికారుల, గత 2007-2017 మధ్య ఉన్న కమిటీ సభ్యులు కోరంలేదని వాయిదా వేయమని కోరిన మేరకు ఆదివారం రోజున వాయిదా వేసి ఆగస్టు 3 ఆదివారం రోజున నిర్వహించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2007 నుండి2017 వరకు దాదాపు 20 సర్వసభ్య సమావేశాలు జరిగినవి ఏ సమావేశంలో కూడా 50 నుండి 100 మంది మించలేదు. అప్పుడు అధికారులు కానీ పాలకవర్గ సభ్యులు గాని అనేక తీర్మానాలు చేసి ఉన్నారు.ఉదాహరణకు 2009 లో కళాభారతిలో నిర్వహించిన సమావేశంలో 1780 మంది సభ్యులు హాజరైనట్లు తీర్మానంలో ఉంది. కళాభారతి యొక్క సిట్టింగ్ కెపాసిటీ 250 సిట్టింగ్ కెపాసిటీ 250 మంది ఉంటే 17 80మందిని ఎక్కడ కూర్చోబెట్టారని ఈ సందర్భంగా అడుగుతున్నాను. అలాగే గతంలో బ్యాంక్, ప్రామిస్లలో, రైస్ మిల్ అసోసియేషన్ లో, బడ్జెట్ హోటల్లో సమావేశాలు నిర్వహించారు. దాదాపు 18000 సభ్యులు ఉంటే 100 మంది కూడా పట్టని సమావేశాల్లో మీరు ఎలా సమావేశం నిర్వహిం చారు. దీనిపైన డిసిఒకి నేను త్వరలోనే కంప్లైంట చేయబోతున్నాను.బ్యాంకు బయల ప్రకారం 1965 కోపరేటివ్ ఆక్టివ్ ప్రకారం ఎవరైతే బ్యాంకులో ఖాతాదారుడు అతనికే సభ్యత్వం ఇవ్వాల్సి ఉంటుంది కానీ అప్పటి పాలకవర్గం అడ్డగోలుగా సభ్యత ఇవ్వడం జరిగింది.అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సభ్యత్వం ఇచ్చి దానిని సమర్థించు కోవడానికి2009లో బైలాను మార్చారు. కెపాసిటీ లేని కళాభారతిలో సమావేశం ఏర్పాటు చేస ఉన్నారు ఈ సమావేశం వాయిదా వేయడానికి కేవలం గత పాలవర్గ సభ్యుల ఒత్తిడితో జిల్లా సహకార అధికారులు వాయిదా వేయించారు. ఈ కమిటీ 2007 నుండి 2017 వరకు ఉన్న కమిటీ అనేక అవుకుతావుకలకు పాల్పడినందున ఉదాహరణకు మెంబర్షిప్ లెడ్జర్ లో ఒకరి పేరు తీసివేసి అదే ప్లేస్ లో వేరొకరి పేరు చేర్చి ఉన్నారు ఇట్టి విషయమై సహకార అధికారులు విచారణ జరిపి 380 మంది సభ్యుల పేర్లు దిద్దినట్టు అలాగే సస్పెన్స్ బుక్ మాయం చేసిన విషయమై, అలాగే నకిలీ బంగారంతో బినామీ లోని ఇచ్చి ఒక అధికారిని సస్పెండ్ చేసి, అట్టి లోన్ కు సంబంధించిన అమౌంటు రికవరీ చేయకుండా ఇన్సూరెన్స్ కూడా అప్లై చేయలేదు. వీటిపై సహకార అధికారి లేక నెంబర్ ఆర్ సి 1983/2024 సి తేదీ 9 7 2025 ద్వారా వారిపై చర్య తీసుకోమని నన్ను కోరగా వారికి నేను నోటీసులు జారీ చేసి ఉన్నాను. అట్టి నోటీసులు వారి అడ్రస్ లో లేరని కొంతమంది తిరస్కరించినారు . వారిపై చర్య తీసుకోవాలంటే సర్వసభ్య సమావేశం కంపల్సరీ. అందుకని నేను మా కమిటీ నిర్ణయం తీసుకొని సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తే ఎక్కడ వాళ్ల సభ్యత్వం ఉడుతుందోనని సహకార అధికారులను ఒత్తిడి చేసి కోరం లేదని నెపంతో ఈరోజు ఈ సమావే శాన్ని వాయిదా వేయించారు. ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను మీరు గత 10సంవత్స రాల్లో అనగా 2007 నుండి 2017 వరకు సుమారు 20 సమావేశాలు నిర్వహించినారు. ఏ సమావేశంలో కోరం ఉంది. కోరం లేకుండా మీరు నిర్ణయాలు తీసుకున్నారు అని ప్రశ్నిస్తారని భయపడి గొడవ చేయడానికి సమావేశానికి వచ్చిఇట్టి సమావేశాన్ని వాయిదా వేయించినారు. మళ్లీ సమావేశం ఆగస్టుమూడో తారీకు రోజు సర్వసభ్య సమావేశం పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాం.

# అల్ఫోర్స్‌లో అలరించిన పేరెంట్స్ డే



**కరీంనగర్, జులై 27(నినాదం):** తల్లిదండ్రులు జీవితానికి మార్గదర్శకులని మరియు అద్భుతమైనటువంటి జీవితాన్ని తీర్చిదిద్దేది వారేనని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సతీమణి డాక్టర్ వనజా నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి పేరెంట్స్ డే ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు సాంప్రదాయపద్ధంగా చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిదండ్రుల మా టలను అనుసరించిన వారికి అమలు చేసిన వారికి విజయం తప్పనిసరిగా చేకూరుతుందని, వారి జీవితంలో అత్యుత్తమ స్థానంలో స్థిరపడతారు అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. తల్లిదండ్రుల మాటలను క్రమం తప్పకుండా ప్రతి ఒక్కరు పాటించాలని వారిని పరిరక్షించవలసిన బాధ్యత కుటుంబానిదేనని గుర్తు చేశారు. నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞా నం అభివృద్ధి వలన తల్లిదండ్రులతో సమయం గడపక పోవడం చాలా విచారకరమని తెలుపుతూ ప్రతి ఒక్కరూ ప్రాథమిక విధిగా విదేశాల్లో ఉన్నప్ప టికీ వారితో కనీస సమయం కేటాయించి వారి యోగక్షేమాలతో పాటు బాగోగులను తెలుసుకొని ఆదర్శంగా నిలవాలని వారు చెప్పారు.మన జీవితంలో తల్లిదండ్రుల పాత్ర వెలకట్టలేనిదని చాలా పవిత్రమైనది అని పలు పురాణాల ద్వారా మనకు తెలుస్తుంది అంతటి విశిష్టత కలిగిన తల్లిదండ్రులను అన్ని రంగాల్లో అన్ని వేళల్లో వారిని మనం మంచిగా చూసు కోవాలని సూచిస్తూ వారి ఆశలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేసి అత్యుత్తమ జీవితాన్ని అనుభవించాలని వారు సూచించారు.

# అశోక్ నగర్‌లో ప్రమాదకరంగా మారిన చెట్ల తొలగింపు



**కరీంనగర్, జులై 27(నినాదం):** భారీ వర్షాల కార ణంగా అశోక్ నగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లోని చెట్లు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఆదివారం రోజున స్థానిక బిజెపి నేత జివి రమణ చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు విద్యుత్ తీగలు కలిసిపోయే విధంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో జివి రమణ సంబంధిత ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ,మున్సిపల్ సిబ్బంది సహకారంతో చెట్లను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. వర్షాలకు నేల కూలిన చెట్లను కూడా జివి రమణ ఈ సందర్భంగా తొలగించారు. ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగించడం పట్ల డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సత్యసాయి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం**

**250 మందికి వైద్య సేవలు అందించిన వాస్కులర్ ఆస్పత్రి డాక్టర్లు**





**జమ్మికుంట, జూలై 27 (నినాదం):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఏషియన్ వాస్కులర్ హస్పటల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం జమ్మికుంటలోని శ్రీ సత్య సాయి బాబా ఆలయంలో ఆదివారం సత్య సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన వాస్కులర్ ఏషియన్ ఆసుపత్రి యజమాన్యం సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. ఇందులో భాగంగా వెరికోస్ వెయిన్స్, మెడ భాగంలో పొట్ట భాగంలో మూసుకు పోయిన రక్త నాళాలను సరి చేయుట శరీరంలోని ఏ భాగంలోని రక్తనాళాల కైనా యాంజియో ప్లాస్టి చెక్కర వ్యాధి, డయాలసిస్ రోగులకు బోదకాలకు ట్రీట్మెంట్ అందజేసి వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏషియన్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రమోద వాస్కులర్ సర్జన్, కుమార్, స్రవంతి, ఆర్తి, కళ్యాణి హాస్పటల్ స్టాఫ్ తో పాటుగా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు పి లింగమూర్తి , జమ్మికుంట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ సేవాదళ్ సభ్యులు గనుప్రియ, సాయి సత్య శ్రీ, నిత్యశ్రీ, మాధురి, రాజేందర్, తదితర సాయి సేవకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది పేషెంట్స్ కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా జమ్మికుంట సేవా సమితి కన్వీనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ స్వామి వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ఈ ఉచిత రక్తనాళాల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి జమ్మికుంట పరిసరాలు ప్రాంతాల నుండి విశేష స్పందన రావడం ఎంతో సంతోషాన్ని కలగజేసిందని స్వామి వారి దయతో మునుముందు ఇంకా ఎక్కువ మొత్తంలో ప్రజలకు కావలసిన వైద్య సేవలని సంస్థ ద్వారా ఉచితంగా అందజేసే సేవలు తప్పకుండా నిర్వహిస్తామని తెలియజేశారు.

## కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం

**-34వ డివిజన్లో అట్టహాసంగా పార్టీ కార్యాలయం ప్రారంభం సభలో**

**-ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇంచార్జి గులాం అహ్మద్ హుస్సేన్**



**కరీంనగర్, జూలై 27(నినాదం):** రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేశామని, ముఖ్యంగా కరీంనగర్ నగర పాలక సంస్థపై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామనీ, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నగరంలోని బొమ్మకల్, సలఫీ నగర్ ప్రాంతంలో 34వ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని గులాం అహ్మద్ ప్రారంభించారు. 34వ డివిజన్ ఇంచార్జి ఖాజా మజహారోద్దీన్ ఆధ్వర్యంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరై, 150 మంది యువకులు, డివిజన్ పెద్దలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి గులాం అహ్మద్ సాధారంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని ప్రకటించారు. కరీంనగర్ లో 25డివిజన్లలో గెలిచి తాము సత్తా చాటుతామన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, 15 కార్పొరేటర్లు గెలిపిస్తే, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి అభ్యర్థిని ఎంఐఎం నుంచి బరిలో ఉంచుతామని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పిన మాటను గుర్తు చేశారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు.ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, హాఫీజ్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఆతిన, ఇబ్రహీం, అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అజర్ దబీర్, కాజమ్ ఖాన్, అన్నేమల్ల సురేశ్, శేఖర్, అసదుల్లా బేగ్, అప్సర్, ఖాదర్, నవాజ్, ఏజాని, షేరా, వలి, షాకిర్ నప్డి, అమిన్, షాదాబ్, రజాక్, సుల్తాన్ మీర్జా అబ్దుల్లా ఖాన్ పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడికి బాసటగా నిలిచిన స్నేహితులు

**స్నేహితుడి కూతురి పేరిట డిపాజిట్**



**జమ్మికుంట, జూలై 27 (నినాదం):** తమతోపాటు చిన్నప్పటినుండి కలిసి మెలిసి ఉన్న స్నేహితుడు నిజజీవితంలో భార్యను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి స్నేహితులం దరూ మేమున్నామంటూ ఆపన్న హస్తము అందజేశారు.జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో విద్య నేర్చుకున్న చిన్ననాటి స్నేహితులందరూ కలిసి అదే పాఠశాలలో విద్యనభ్యసించిన స్నేహితుడికి అండగా నిలిచారు. ముత్యాల అశోక్ అతని భార్య ముత్యాల అనిత అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందింది. వారికి కూతురు ముత్యం మాన్య ఉంది. ముత్యాల అశోక్ కు అండగా తనతోపాటు చదువుకున్న తోటి విద్యార్థులు అందరూ కలిసి 20వేల 116 రూపాయలను అశోక్ కూతురైన మాన్య పేరిట సుకన్యా పథకం కింద డిపాజిట్ చేశారు. ఈ పత్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నాగూర్లపల్లి గ్రామంలో ఉంటున్న మిత్రుడికి అందజేశారు.సందీప్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాంబాబు, తిరుపతి, శ్రీనివాసరావు ,సదానందం రాజు ,తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం చేయాలి

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**
**వరంగల్ లో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు**



**వరంగల్ బ్యూరో (నినాదం):** పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజం చేయడం ద్వారా సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఉర్సు కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు - మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు. ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు- మీడియా, ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ చిల్ల మల్లేశం భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,మేనేజర్ శైలేష్ రెడ్డి, టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ అయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐగా రమేష్



**వెంకటాపురం(నూగూరు), జులై 27,నినాదం :** బదిలీలలో భాగంగా వెంకటాపురం సర్కిల్ నూతన సిఐ గా ముత్యం రమేష్ ఆదివారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఈయన ఇంతక ముందు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల సర్కిల్ సిఐ గా విధులు నిర్వర్తించి అక్కడి నుండి బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఈసర్కిల్ పరిధిలో ఇప్పటి వరకు సిఐ గా విధులు నిర్వర్తించిన బండారి కుమార్ హైదరాబాద్ లో ఐజి కార్యాలయంలో రిపోర్ట్ చేయనున్నారు.

# కంకర మిల్లులో భారీ బ్లాస్టింగ్‌తో ఉలిక్కిపడ్డ గ్రామస్తులు

**సమీప స్టోన్ క్రషర్ వద్ద శబ్దాలు, దుర్వాసనతో భయాందోళన**





**హుజూర్ నగర్ జూలై 26 (నినాదం) :** గరిడేపల్లి మండల పరిధిలోని కీతవారి గూడెం గ్రామ సమీపంలో ఉన్న స్టోన్ క్రషర్‌లో శనివారం రాత్రి సంభవించిన భారీ బ్లాస్టింగ్ కారణంగా గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సాధారణంగా బ్లాస్టింగ్ జరిగే ప్రాంతం కావడంతో ప్రజలు అలవాటు పడ్డా, ఈసారి శబ్దం తీవ్రత మామూలు కంటే అత్యధికంగా ఉండటంతో కీతవారిగూడెంతో పాటు చుట్టుపక్క గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు బ్లాస్టింగ్ సమయంలో వచ్చిన పెనుశబ్దంతో గ్రామంలోని రేకుల ఇండ్లు, షెడ్లు కంపించాయి. ఇండ్లలోని వస్తువులు కిందపడడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అంతేకాకుండా, కొంతసేపు తీవ్ర దుర్వాసన గ్యాస్ లాంటి వాసన వ్యాపించడంతో ప్రజలు చిన్నారులు వృద్ధులు ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారడం తో తీవ్ర ఇబ్బందికి గురయ్యారు.గతంలోనూ పలు సార్లు ఇక్కడ బ్లాస్టింగ్‌లు జరిగాయని గ్రామస్థులు తెలిపారు. అయితే ఈసారి మాత్రం శబ్ద తీవ్రత, దుర్వాసన తీవ్రంగా ఉండటం వలన గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది.వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే స్పందించిన ఎస్ఐ కీతవారిగూడెం గ్రామంలో జరిగిన గ్యాస్ లీకేజీ సంఘటన తెలుసుకున్న గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో వివరాలు సేకరించారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



**మహాదేవపూర్ జులై27 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని వివేకానంద స్టాచు వద్ద భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ ఆధ్వర్యలలో ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి ఎనలేని సేవలు చేసిన సైంటిస్ట్ అని భారతదేశ అనుపితామహుడుగా పేరుగాంచిన గొప్ప మేధావని అన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్, మండల అధ్యక్షుడు ముజాహిద్, కార్యదర్శి కమర్ పాషా, అజ్మత్ అలీ, సాజిద్ అలీ, సంతోష్, శంకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# భూ భారతి సమస్యలు త్వరగా పరిష్కరించాలి



**కమలాపూర్ జులై 27 (నినాదం) :** హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదివారం కమలాపూర్ గల తహశీల్దార్ కార్యాలయం, సామజిక ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను,వాటిని ఆన్ లైన్ చేసే ప్రక్రియను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.భూ భారతి లో వచ్చిన దరఖాస్తులలో ఎలాంటి అవకతవకలు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భూ భారతి లో సమస్యలపై వచ్చిన దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలన్నారు.రెవెన్యూ గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులను అదేవిదంగా డేటా ఎంట్రీ చేసి వాటికి సంబంధించిన నోటీసులు ఆన్ లైన్ లో తయారు చేసి వాటిని అందించి సమస్యల పరిస్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో గల సామాజిక ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాల రికార్డులు పరిశీలించారు. రోగుల దగ్గరికి వెళ్లి వారికి అందుతున్న వైద్య వివరాలను ఆస్పత్రిలో కల్పిస్తున్న సౌకర్యాల తో పాటుగా పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలు వల్ల సీజనల్ వ్యాధులు సోకె ప్రమాదం ఉందని వ్యాధులు సోకకుండా ప్రజ లకు అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. అదేవిధంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ చేతుల మీదుగా రూ.2లక్షల చెక్కు అందజేత

**మాట నిలబెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**



**మల్హార్/కాటారం జూలై 27 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు పూర్తయ్యే వరకు ఖర్చులు భరిస్తానని మాట ఇచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తన మాట నిలబెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా ఏడాదికి ఖర్చు అయ్యే రూ.2లక్షల సాయం అందిస్తానని జ్యోత్స్న కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో ఆదివారం భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోనీ శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో గంట జ్యోత్స్నకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రూ.2లక్షల చెక్కు అందజేశారు. మాట ఇచ్చి తన భవిష్యత్‌కు బంగారు బాట వేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రాయిని గూడెంలో మాన్‌కీ బాత్ కార్యక్రమం



**హుజూర్ నగర్ జూలై 27 ( నినాదం) :** గరిడేపల్లి మండల కేంద్రంలోని రాయినిగూడెం గ్రామంలో 291 బూత్ లో మాన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కీ బాత్ కార్యక్రమం దేశం లోని ప్రతి పౌరునిలో దేశభక్తిని అభివృద్ధి పట్ల అవగాహనను పెంచి స్ఫూర్తిని కలిగిస్తుందని శ్రీలత రెడ్డి పేర్కొన్నారు. బూత్ స్థాయి కార్యక ర్తలు ప్రజలకు బిజెపి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షులు కూకట్ల పల్లి వెంకటేశ్వర్లు, రామినేని కృష్ణయ్య, ఆకుల బిక్షమయ్య, చిత్తలూరు సోమయ్య, జెనగల శ్రీనివాస్, సుందరి రమేష్, కంపాటి రాజు, మేకపోతుల వీరప్రసాద్, బూత్ అధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, నర్సింగ్ వినయ్, కోల గోపి, బంటు అంజయ్య పాల్గొన్నారు.

# ఉప్పల్ ఆర్వోబీపై గడ్డర్లు బిగించిన రైల్వే అధికారులు



**కమలాపూర్ జులై 27 (నినాదం) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులకు కదలిక మొదలైంది.ఆర్వోబి పనుల ఆలస్యం పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత రెండు నెలల క్రితం రైల్వే అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దింతో స్పందించిన రైల్వే జి ఎం స్థాయి అధికారులు గడ్డర్ల బిగింపు పనులను ఆదివారం పూర్తి చేశారు.ఈ గడ్డర్లు బిగించాలంటే ఆ రైల్వే లేన్ పై వెళ్లే రైళ్ల రాకపోకలను 3 నుండి 6 గంటల పాటు నిలిపివేయాల్సి రావడం,గడ్డర్ల బిగింపుకు అవసరమైన భారీ క్రేన్ లు మన రాష్ట్రంలో అందుబాటులో లేకపోవడంతో చెన్నై నుండి తెప్పించారు. ఒక భారీ క్రేన్ తో గడ్డర్లు బిగించ వచ్చు కాని ఈ మధ్య కాలంలో పెద్దపల్లి సమీపంలో ఒక క్రేన్ సహాయంతో బిడ్డర్లు బిగిస్తుండగా గడ్డర్ విరిగి సంఘటనలో రైళ్ల రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దింతో రైల్వే అధికారులు ముందు జాగ్రత్తగా రెండు భారీ క్రేన్ ల సహాయంతో దాదాపు 3 గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలుపుదల చేసి ఎట్టకేలకు గడ్డర్ల బిగింపు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి చేశారు.ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కీలక ఘట్టం ముగిసినందున మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరులోపు ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే శాఖ అధికారులు తెలిపారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాలతో కరీంనగర్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మండల బిజెపి పార్టీ నాయకులతో కలిసి ఆర్వోబి గడ్డర్ల బిగింపు ప్రక్రియను పరిశీలించారు.

# వైద్య సేవకు మించిన సేవ లేదు



**వనపర్తి ప్రతినిధి, జులై 27(నినాదం) :** సమాజంలో వైద్య సేవలు ఎంతో గొప్పవని, ఆపత్కాలంలో వైద్య సేవలు అందించే వైద్యులు భగవంతునితో సమానమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని పాతబస్టాండ్ ఎదురుగా వైద్యుడు వివేక్ నూతనంగా ఏర్పాటు చేసిన గ్యాస్ట్రోలివర్, ఎండోస్కోపీ వైద్యశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వైద్యశాలలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. వైద్యాన్ని వ్యాపారంగా మార్చ కూడదని, బాధితులకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్లచందర్, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ, జులై27 (నినాదం) :** మిర్యాలగూడ పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని ప్రధాన వీధిలో స్కూటీపై తిరుగుతూ పట్నంలోని ప్రధాన రహదారుల వెంట పారిశుద్ధ్య సిబ్బంది నిర్వహించే శానిటేషన్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.వర్షాకాలం పట్టణంలో శుభ్రతను మెరుగుపరి చేందుకు పారిశుద్ధ్య కార్మికులు చెత్త తొలగింపు, వ్యర్థాల నిర్వహణపై చర్యలు చేపట్టాలన్నారు.మురుగు కాలువలు శుభ్రంగా ఉంచి దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా,ప్రభుత్వ కార్యాలయాలు, స్కూల్స్, హాస్పిటళ్ల ఆవరణల్లో పిచ్చి మొక్కలు తొలగించి బ్లీచింగ్ చల్లాలన్నారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామంటూ హెచ్చరించారు. పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించి..పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ మిర్యాలగూడ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు.

# మంత్రి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**మల్హార్ జూలై 27 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్రం మల్లారం గ్రామంలో ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు, ఆదేశాల మేరకు మల్లారం గ్రామానికి చెందిన కలవల నాగ రాజు, ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని తెలియజేసిన మల్లారం గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య రాజు నాయక్, మాజీ సర్పంచ్ లింగన్నపేట మురళి, ఉపాధ్యక్షులు దేనవేనా సత్యనారాయణ,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేవెల్లి లింగయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై అందరూ బాధ్యతగా వహించాలి

**మరిపెడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్**
**పచ్చదనం స్వచ్ఛదనంలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలి**
**మాజీ 9 వ వార్డ్ కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి**



**డోర్నకల్/మరిపెడ జులై 27(నినాదం న్యూస్) :** స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ ఆదేశాను సారం వారి స్ఫూర్తితో మరిపెడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో స్వచ్ఛదనం,పరిశుభ్రత స్వేచ్ఛగా ఉంచాలనే ఉద్దేశంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రమదానం నిర్వహించి ప్రభుత్వ అతిథి గృహం ఆవరణాన్ని పరిశుభ్రంగా చేసి ఏలాంటి చెత్త చెదారం లేకుండా, దోమల నుండి విముక్తిని కలిగించారు. ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే నినాదాన్ని ఆదేశంగా తీసుకుని పరిశుభ్రత కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో తొమ్మిదవ మాజీ వార్డ్ కౌన్సిలర్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య, అక్కినపల్లి నర్సయ్య,వెంకట సాయి, అక్బర్,అనంతగిరి రవి,బెల్లం రవి, రెంటాల శ్రీను, మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సురేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు దేవరశెట్టి లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు...

# వైభవోపేతంగా శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవం

**హాజరైన ఆధ్యాత్మిక గురువు కాశికానంద్‌జీ మహారాజ్**
**పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**
**అతిథులుగా మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్**
**ఎడ్లపల్లిలో షిర్డీ సాయిబాబాకు ఘనంగా పూజలు**





**మల్హార్ జూలై 28 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం ఎడ్లపల్లిలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో శిఖర కలశ ప్రతిష్ఠాపనోత్సవాలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి షిర్డీ నుండి వచ్చిన ఆధ్యాత్మిక గురువు పరమహంస శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ స్వామి కాశికానంద్‌జీ మహారాజ్ ఆధ్వర్యంలో శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఆ సాయినాథుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు శ్రీ మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. షిర్డీ నుండి తొలిసారి ఎడ్లపల్లి గ్రామానికి వచ్చిన ఆధ్యాత్మిక గురువు పరమహంస శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ స్వామి కాశికానంద్‌జీ మహారాజ్ కి, శ్రీ మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ కు ఎడ్లపల్లి గ్రామస్తులు, సాయి భక్తులు పూర్ణకుంభంతో, పూలు చల్లుతూ, భాజాభజంత్రీలతో ఘనస్వాగతం పలికారు. సాయిబాబా ఆలయం ఆవరణలో హోమం, కలశ పూజ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయి సన్నిధికి విచ్చేసిన భక్తులు శిఖరానికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవంతో ఆదివారం సాయి నామస్మరణతో ఎడ్లపల్లి గ్రామం మార్మోగింది. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి షిర్డీ సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాచాల యుగంధర్ గౌడ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**ప్రజా సమస్యలపై15 ఏళ్లపాటు రాజీలేని పోరాటానికి గుర్తింపుగా గౌరవం**

**వనపర్తి ప్రతినిధి, జులై 27(నినాదం) :** గత పదిహేను ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ సామాజిక సేవలో విశేషంగా పేరు తెచ్చుకున్న బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు గౌరవ డాక్టరేట్ లభించింది.శనివారం రాత్రి గోవా రాష్ట్రంలో రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో హెచ్ ఎస్ సి యూనివర్సిటీ ప్రతినిధులు ఈ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా తెలంగాణ రాష్ట్రం నుంచి రాచాల యుగంధర్ గౌడ్ సామాజిక సేవ విభాగంలో ఎంపికయ్యారు.గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నేను చేస్తున్న కార్యక్రమాలను గమనించి నా సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ ఇవ్వటం గర్వంగా ఉందని, ఇది నాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. నాకు లభించిన గౌరవానికి దోహదపడిన వనపర్తి జిల్లా ప్రజానీకానికి రాచాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**సుల్తానాబాద్, జూలై 27 (నినాదం):** కీ.శే. అల్లంకి సుశీల భూమ య్య కుటుంబ సభ్యు లు శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఆ ధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఆ దివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశో ద నరహరి ఫంక్షన్ ప్యాలెస్ లో అల్లంకి సుశీల భూమయ్య కుటుంబ సభ్యులు శివాలయ చైర్మన్ అల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో 29 జంట లు వేద పండితులు లక్ష్మణ్, గోపి వేద మంత్ర ఉ త్సవాల మధ్య సామూహిక సత్యనారాయణ వ్ర తం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది అల్లంకి సుశీల భూమయ్య వంశవృ క్షం వారు పాల్గొన్నారు.

## ఆలయానికి వెళ్లాలంటే.. బురద దాటాల్సిందే



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 27(నినాదం):** మందమర్రిలోని శ్రీశ్రీశ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవాలయం దర్శనానికి వెళ్లడానికి భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిస్తే ఆలయానికి వెళ్ళే దారి బురదమయం అవుతుంది. దీంతో భక్తులు నడవలేని పరిస్థితి నెలకొంది. బురద దారిపై రాకపోకలకు ద్విచక్ర వాహనదారులు జారిపడుతున్నారు. కలెక్టర్ సార్, అధికారులు స్పందించి ఆలయానికి సీసీ రోడ్డు వేయాలని భక్తుల కోరుతున్నారు.

### యువతను బానిసలుగా చేస్తున్న

# గంజాయి స్మగ్లర్ అరెస్ట్

**ఆటో ఇంజిన్ కింద గంజాయి రవాణా**

**ఒక ఆటో,సెల్‌ఫోన్,41.88 కిలోల గంజాయి స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన పెద్దపల్లి డీసీపీ కరుణాకర్**



**పెద్దపల్లి, జూలై 27(నినాదం):** జల్సాలకు అలవాటుపడి గంజాయి వ్యాపారంలోకి దిగి అమాయక యువతను మత్తుకు బానిసలను చేస్తున్న అంగడి సాంబయ్య (32) అనే వ్యక్తిని పెద్దపల్లి పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. అతని నుంచి భారీ మొత్తంలో గంజాయి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పెద్దపల్లి డీసీపీ పి. కరుణాకర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాల ప్రకారం, భూపాలపల్లి జిల్లా ఘన్‌పూర్ మండలం బసవరాజుపల్లెకు చెందిన అంగడి సాంబయ్య గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా ఒడిశాకు చెందిన రమేష్ అనే వ్యక్తి సహాయంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, సుకుమా జిల్లా నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, తన ఆటో ఇంజిన్ కింది భాగంలో ప్యాక్ చేసుకుని, పోలీసుల నిఘా తప్పించుకుంటూ మంచిర్యాలలో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు డీసీపీ వెల్లడించారు. ఆదివారం పెద్దపల్లి శివారులోని ఫ్లైఓవర్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, నిందితుడు తన ఆటోలో గంజాయి ప్యాకెట్లను ప్యాక్ చేసుకొని మంచిర్యాల వెళ్తుండగా పట్టుబడ్డాడు. అతని నుంచి సుమారు రూ. 20 లక్షల విలువైన 41.88 కిలోల గంజాయి, ఒక ఆటో, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు. ఈ గంజాయి పట్టివేతలో కీలక పాత్ర పోషించిన పెద్దపల్లి సీఐ కె.ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ రావు, ఎస్సైలు నరేష్, కోటేశ్వర్, హెడ్ కానిస్టేబుల్స్ అనంతరెడ్డి, స్వామి, కానిస్టేబుల్స్ కె.ప్రభాకర్, కె.సతీష్,ఎన్. రాజు, ఎం.అనిల్ కుమార్‌లను పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ అభినందించారు. గంజాయి అక్రమ రవాణాపై తమ నిఘా కొనసాగుతుందని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

# మహిళ సాధికారతే ప్రభుత్వ ధ్యేయం

**కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 27(నినాదం):** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో ఆర్. పి. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహసిల్దార్ కృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అనంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో వివరాలు తొలగించుకోవాలని తెలిపారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్.ఐ., తహసిల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలో పరిశీలించి మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మండలంలో 1509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ సిలిండర్ పథకంలో ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయడం జరుగు తుందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుం దని తెలిపారు. బెల్లంపల్లి శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో రూ.25 కోట్ల స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024 25 సంవత్సరానికి గాను రూ.6.76 కోట్ల వడ్డీ లేని రుణాలు, రుణభీమా పథకంలో13 మందికి రూ.30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి రూ.40 లక్షల అందించడం జరిగిందని తెలిపారు. స్త్రీ నిధి పథకంలో రూ.16.49 కోట్ల రూపాలు లక్ష్యం కాగా రూ.6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47,500 మంది రైతుల ఖాతాలను రూ.70 కోట్ల జమ చేయడం జరిగిందని తెలిపారు. గృహ జ్యోతి పథకంలో 32, 891 యూనిట్లు అందించడం జరిగిందని, మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు పథకం కొరకు రూ.300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుచేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామని తెలిపారు.అనంతరం స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం చెక్కులు, రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షా కి ట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూలి కోసం వస్తే... ప్రాణం మీదికొచ్చింది

**వాగులో చిక్కుకున్న మహిళా కూలీలు**

**కాపాడిన మల్యాల గ్రామ యువకులు**



**సుల్తానాబాద్, జూలై 26(నినాదం):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం జొన్న ల మల్యాల సమీపంలోని నక్కల వాగులో మహి ళ కూలీలు చిక్కుకున్నారు. మల్యాల నుండి పో చంపల్లి వెళ్లే దారిలో నక్కల వాగు అవతలి ఒడ్డు వైపు ఉన్న రైతుల పొలాల్లో ఉదయం వరి నాట్ల కోసం పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామం నుం డి 15 మంది కూలీలు వచ్చారు.ఉదయం వర్షం అంతంతమాత్రంగా ఉండడంతో అవతలి వైపుకు దాటిన కూలీలందరూ పని ముగించుకుని తిరిగి వచ్చే క్రమంలో మధ్యాహ్నం కురిసిన కొండపోత వర్షానికి నక్కల వాగు ఉధృతం అయి మధ్యలో చిక్కారు. వెంటనే విషయం తెలుసుకున్న మల్యా ల గ్రామానికి చెందిన కొందరు యువకులు తాళ్ల సహాయంతో కూలీల అందరిని క్షేమంగా బయటికి తీసుకొచ్చారు. వాగు దాటే క్రమంలో ఇద్దరు మ హిళలు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు. కూలీ కోసం వస్తే ప్రాణాల మీదికి వచ్చిందంటూ ఒడ్డుకు చేరుకున్న మహిళలు ఊపిరి పీల్చుకుని ఆవేదనతో చెప్పారు.మల్యాల గ్రామానికి చెందిన వేల్పుల సంపత్, రాపర్తి వేణు, రాపర్తి మల్లయ్య, శీలం సుధాకర్ రెడ్డి, శీలం ప్రభాకర్ రెడ్డి లెక్కల వే ణుగోపాల్ రెడ్డి, వేల్పుల కల్పన, మూడెత్తుల సద య్య, ఆకుల ప్రమీల, ఇందుర్తి సదయ్య, బొడ్డు రాజయ్య, గడ్డం రమేష్, పడాల కుమారస్వామి, మూడెత్తుల శంకరయ్య, ఇందుర్తి నాగరాజు లు ధైర్యంగా వాగులోకి దిగి తాడూ సహాయంతో వా రందరినీ కాపాడారు. గతంలో ఈ వాగు లో మ ల్యాల గ్రామానికి చెందిన మామిడి కొమురయ్య ఎడ్ల బండితో కొట్టుకుపోవడంతోఎద్దులుచనిపోయా యి. అలాగే మీర్జంపేట గ్రా మానికి సెక్రటరీగా పని చేసి న ఒక ప్రభుత్వ ఉ ద్యోగి కూడా తన వాహ నంతో సహ ఇదే వాగులో కొట్టుకొని పోయిచని పోయాడు. ఇలా ఇంకెన్ని మరణాలు సంభ విస్తే మా బతుకులు బాగుపడుతాయిఅంటూ గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా సిఆర్‌టి - ఎస్‌జిటి పరీక్ష



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 27(నినాదం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సి.ఆర్.టి.- ఎస్. జి. టి. పరీక్ష ప్రశాంత వాతావర ణంలో జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టి.జి. టి.డబ్ల్యూ.యు.ఆర్.జె.సి. (పి. టి. జి.- బాలుర), ఆశ్రమ పాఠశాల (బాలికలు)- ఆసిఫాబాద్ (స్పోర్ట్స్ స్కూల్) లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన సి.ఆర్.టి.- ఎస్.జి.టి. పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. అత్యవసర సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచడంతో పాటు పారిశుద్ధ్యం, త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. నిబంధనల ప్రకారం అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరిగిందని, ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్

**ఉపాధ్యాయుడు ఆర్కే ప్రసాద్‌ను సస్పెండ్ చేయడం సరికాదు**




**చెన్నూరు జూలై 27 (నినాదం న్యూస్):** చెన్నూర్ పట్టణంలోని నలగొండ పోచమ్మ వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆర్కే ప్రసాద్ ను సస్పెండ్ చేసి మరో ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ శ్రేణులు ఈ నెల 24న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు 30 కుర్చీలు అందజేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి అమాయక ఉపాధ్యాయులపై తమ పైశాచికత్వాన్ని ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఉపాధ్యాయుల సస్పెన్షన్ను, షోకాజ్ నోటీసులను వెంటనే ఎత్తివేసి వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాం డ్ చేశారు..

## పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**సుల్తానాబాద్, జూలై 27(నినాదం):** 2024 సం. పదవ తరగతిలో అత్యధిక మార్కు లు సాధించిన పద్మశాలి విద్యార్థులకు జిల్లా పద్మ శాలి సంఘం ఆడ్ హాక్ కమిటీ అధ్యక్షుడు వలస నీలయ్య ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అం దజేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నిర్వహిం చిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పె ద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారా వు సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన సామల సాయి అన్విత్ ను చేనేత వస్త్రం తో సత్కరించి జ్ఞాపిక బహూకరించి రూ.లు 550 నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య, పద్మశాలీ సంఘం నాయకులు బూర్ల లక్ష్మీనారాయణ, పెగ డ చందు, సామల రాజేంద్ర ప్రసాద్, మంచికట్ల ల క్ష్మీపతి, పర్శ రమేష్, మామిండ్ల రమేష్, పర్శ శ్రీని వాస్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**జమ్మికుంట: జూలై 27(నినాదం):** కరీంన గర్‌లో డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ చొప్పదండి శాసనసభ్యులు మేడ పల్లి సత్యం ను కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి శుభాకాం క్షలు తెలిపిన ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు. అనంతరం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి మెమొంటో, స్వామివారి ముత్యా ల తలంబ్రాలు వారికి అందించడం జరిగిం దని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎండీ లాల్ హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయ కులు ఉమ్మడి సందీప్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండానే



**మంచిర్యాల ప్రతినిధి జూలై 27(నినాదం):** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, మంచిర్యాల నియోజకవర్గంలో గులాబీ జెండానే ఎగురుతుందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ వెళ్లిపోవడానికి ప్రధానమైన కారణం చేయని పనులకు బిల్లులు రాయాలని మరియు చేసిన పనికంటే ఎక్కువ బిల్లులు ఇవ్వమనడంతో తన ఉద్యోగం పోతుందనే భయంతో ఈ ప్రాంతం నుండి వెళ్లిపోయారని స్థానిక ప్రజలు కోడై కూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, మంచిర్యాల నియోజకవర్గంలో ప్రేమ్ సాగర్ రావు ఓటమి ఖాయం అయిపోయిందన్నారు. మితిమీరిన అవినీతి, దాదులు, ప్రతి వెంచర్ దగ్గర డబ్బులు వసూలు, తప్పుడు కేసులు, ప్రతి భూములు తల గూర్చడం వంటివి ఆయన ఓటమికి కారణాలని పేర్కొన్నారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్యం శూన్యం, మరియు కార్పొరేషన్ పరిధిలో ఒక ఇల్లు కట్టుకోవాలంటే దళారులు మరియు అధికారులు దోచుకోవడం కోసమే ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని ఆరోపించారు.ఇప్పుడు ప్రతిపక్షంగా ఈ ప్రాంతానికి, ఈ ప్రాంత ప్రజలకు మానాయ కులకు, కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూసుకోవడమే మా బాధ్యత అన్నారు. కొంతమంది అధికారులు రాబోయే ఆపదను ముందే గ్రహించి ఇక్కడి నుంచి వెళ్లిపోయారని కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేకు కొమ్ముకస్తున్నారని వాళ్ల పై భవిష్యత్తులో చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. గోదావరిలో ఉన్న ఇసుక ను,మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ము కున్నారు దానికి సహకరించిన అధికారులను వదిలిపెట్టమని పేర్కొన్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని కూలగొట్టడానికి సహకరించిన అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోట్లాది రూపాయ లతో కట్టిన వెంకటేశ్వర థియేటర్, లక్ష్మీ టాకీస్ జంక్షన్ లను అక్రమంగా కూలగొట్టిన అధికారులను వాళ్ళ జీవితం మొత్తం చట్టపరంగా బాధపడేలా చేస్తాం అన్నారు.కొండలు మాయం చేస్తున్న, కళ్ళుండి చూడలేని అధికారుల పై భవిష్యత్తులో తప్పకుండా చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.తప్పులు చేసి మేము రిటైర్ అయిపోతాం మాకేమవుతుంది అనుకునే అధికారులకు, భవిష్యత్తులో మీకు పెన్షన్ కూడా రాకుండా చేసామన్నారు. బెల్లంపల్లి చౌరస్తాలో మేము ధర్నా చేస్తే 30 మంది మీద ఒక పోలీస్ కానిస్టేబుల్ ప్రజలకు అసౌకర్యం కలిగింది అని మాపై కేసు పెట్టారని, అదే రోజు అదే ప్రాంతంలో కాంగ్రెస్ వాళ్ళ ధర్నా చేస్తే వారి మీద కేసు పెట్టని అధికారులు భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడినందుకు చట్టపరంగా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అక్రమ కేసులు,అక్రమ అరెస్టులకు పాల్పడిన అధికారులను వదిలిపెట్టం అని అన్నారు. కొంతమంది అధికారులు అయితే వాళ్లే స్వయంగా మాపై అన్యాయంగా పిటిషన్ ఇస్తు తప్పుడు చర్యలకు పాల్పడుతున్న వారిని వదిలి పెట్టమని ఎర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,టీబీజీకేఎస్ నాయ కులు, కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి




**సుల్తానాబాద్, జూలై 27(నినాదం):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అం దించాలని జ్యోతి బా పూలే పాఠశాలల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిరుపతి నిర్వాహకులకు ఆదేశించారు. ఆదివారం సుల్తానాబాద్ మండలం భూపతి పూర్ గ్రామంలో గల మహాత్మ జ్యోతి బాపూలే బాలుర పాఠశాలను జ్యోతి బాపూలే పాఠశాలల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిరుపతి అకస్మిక తనిఖీ చే శారు. ఈ సందర్భంగా కిచెన్, డైనింగ్ హాల్, టాయి లెట్స్, స్టోర్ రూమ్స్, క్లాస్ రూమ్స్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లా డుతూ విద్యార్థులకు అందించే భోజనం వివ రాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశా లలో నాణ్యమైన భోజనం తో పాటు, ఉన్నత విద్య ను అందిస్తున్నారని జాయింట్ సెక్రెటరీ తిరుపతికి తెలపడంతో విద్యార్థుల నుండి వచ్చిన స్పందన ను చూసి ప్రిన్సిపల్ జక్కని రాజేశంను ప్రత్యేకంగా అభినం దించారు.

## ఆర్థిక ఇబ్బందులతో మున్సిపల్ కార్మికుని ఆత్మహత్య



**పెద్దపల్లి,జులై 27(నినాదం):** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రంగంపల్లి 10,వ వార్డుకు చెందిన మామిడిపల్లి ప్రవీణ్ గత కొంతకాలంగా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు.నిరుపేద కుటుంబా నికి చెందిన ప్రవీణ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఆందోళన చెందుతున్నాడు. వచ్చే జీతంతో ఇల్లు గడవక ఆర్థిక భారం మీద పడి, తీసుకున్న అప్పులు తీర్చలేక భయాందోళనకు గురై మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగడంతో హుటాహుటిన బంధువులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతుండగా శని వారం రాత్రి మామిడిపల్లి ప్రవీణ్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.నిరుపేద కుటుంబానికి చెందిన మామిడిపల్లి ప్రవీణ్ కుటుంబాన్ని అధికారులు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్మికుని దహన సంస్కారాలకు ఆర్థిక చేయూత



**సుల్తానాబాద్, జులై 27(నినాదం) :** మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుడిగా పనిచేస్తున్న మామిడిపల్లి ప్రవీణ్ ఆర్థిక పరిస్థితి బాగోలేక శనివారం ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. తోటి కార్మికుడి దహ న సంస్కారాల నిమిత్తం ము న్సిపల్ కార్మి కులు కమిషనర్ అందించిన 10 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అం దించా రు. ఆదివారం కార్మికుడి మృతదేహాన్ని సం దర్శించిన సుల్తానాబాద్ కార్మికులు నివాళు ల ర్పించారు. మున్సిపల్ కమిషనర్ తిప్ప రాజు రమే ష్ తో పాటు తోటి కార్మికులు సంతాపం తెలిపారు. సుల్తానాబాద్ మున్సి పల్ మాజీ కౌన్సిలర్ కూకట్ల గోపి,సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు ముత్యం వినో ద్ తోపాటు మున్సిపల్ సిబ్బంది ఎన్. రాజకు మార్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

### పెన్షన్ దారుల మహాగర్జనను

# విజయవంతం చెయ్యండి..

**ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి**



**హుజూర్ నగర్,జూలై 27 ( నినాదం )** సామాజిక పెన్షన్ల పెంపు కోసం ఆగస్టు ఒకటో తారీకు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాప కులు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహిత మంద క్రిష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హజరవుతున్నారని ఈ కార్య క్రమంలో భాగంగా ఆధివారం గరిడేపల్లి మండల హెడ్ క్వార్టర్ నందు ఎమ్మా ర్పిఎస్ ఎంఎస్పి ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సన్నహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కళకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి మాదిగ, ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ గరిడేపల్లి మండల కో ఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగలు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులు వితంతువు వృద్దులు ఒంటరి మహిళ చేనేత గీత కార్మిక మొదలైన ఆసరా పెన్షన్లు పెంపు కోసం ఆగస్టు ఒకటో తారీకు హుజుర్నగర్ లో జరగ బోయే భారి భహిరంగ సభకు ముఖ్య అతిథిగా మంద క్రిష్ణ మాదిగ హజరవు తున్నారని హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పెన్షన్ పొందుతున్న ప్రతి ఒక్క పెన్షన్ లబ్ధిదారులు మాదిగలు యువకులు చైతన్య వంతులు మేధావులు కళకారులు అందరూ హజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి , ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు బరిగెల విజయ్ కుమార్, ఎమ్మార్పిఎస్,ఎంఎస్పీ మండల కో ఆర్డినేటర్ కుర్రి వెంకన్న, మండల ప్రచార కార్యదర్శి కడప వీర స్వామి, సహాయ కార్యదర్శి ఆలంపల్లి శేఖర్,తాళ్ల మల్కాపురం ఎమ్మార్పిఎస్ గ్రామ అధ్యక్షులు కోట దుర్గయ్య, రంగాపురం గ్రామ అధ్యక్షులు మీసాల అరవింద్, ఎమ్మార్పిఎస్ సినియర్ నాయ కులు పోలే వెంకటేశ్వర్లు,పరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు పిట్ట సత్యం, వృద్ధాప్య పింఛన్ పొందుతున్న అంజయ్య, వికలాంగుల పెన్షన్ పొందుతున్న పెండెం బిక్షం,బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ మైనార్టీల కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్**




**నల్లగొండ ప్రతినిధి జూలై 28( నినాదం)** దేవరకొండ నియోజకవర్గం లో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తనవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఆదివారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం , చందంపేట మండలం, పోలేపల్లి లో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. దేవరకొండ నియోజకవర్గం లో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధి ,ఎస్ సి,ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, అలాంటిది తమ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతున్నదని, అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యం ఇస్తున్నామని, 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేసిన ఘనత తమ దేనని అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేయడం జరిగిందని, ఎక్కడా లేని విధంగా కుల గణన చేశామని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న కార్యక్రమాలు పేదలకే చేరాలని తెలిపారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పని సరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు.స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే దేవరకొండ నియోజకవర్గం లో ఇప్పటివరకు కొత్తగా 11736 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని, అంతేకాక రేషన్ కార్డుల లో 15837 మందిని సభ్యులుగా చేర్చి వారందరికీ సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని చెప్పారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని పొందేందుకు రేషన్ కార్డు అవసరమని ,గత పది సంవత్సరాలలో ప్రభుత్వం రేషన్ కార్డులివ్వనందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసాని ఇచ్చిందని, రుణమాఫీలో భాగంగా దేవరకొండ నియోజక వర్గంలో 360 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యమిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల చిర కాల వాంఛ అయిన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఇతర నియోజకవరాలతో సమానంగా దేవరకొండను అభివృద్ధి చేస్తానని తెలిపారు.దేవరకొండ నియోజక వర్గానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల్లో ఎక్కువ నిధులు కేటాయించాలని, రహదారులు లేని తండాలకు రహదారులకు నిధులు మంజూరు చేయాలని ,మైదాన ప్రాంతంలో ఐటిఏ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. శాసన మండలి సభ్యులు శంకరనాయక్ , మాట్లాడుతూగత ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, దేవరకొండ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# సంజీవనిలో డయాలసిస్ సేవలు

**కిడ్నీ పేషెంట్స్ కోసం ప్రత్యేకంగా అందుబాటులోకి**
**కోత, కుట్లు లేకుండా లాప్రోస్కోపిక్ సేవలు**
**మెరుగైన వైద్య సేవలే "ఊడుగుల" లక్ష్యం**



**జమ్మికుంట, జులై 27 (నినాదం) :** జమ్మికుంట సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో డయాల సిస్ సేవలు ప్రారంభిం చినట్లు డాక్టర్ ఊడుగుల సురేష్ (ఎండి, జనరల్ ఫిజీషియన్) తెలిపారు. సంజీవని ఆసుపత్రి జమ్మికుంటలో ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని నాలుగవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సంద ర్భంగా మెరుగైన వైద్య సేవలు అందించడానికి కరీం నగర్ వరంగల్ లాంటి నగరాల్లో లభించే వైద్య సేవలు సంజీవని లో అందించడమే లక్ష్యంగా డయాలసిస్ సేవలను ప్రారంభిం చడం జరిగిం దని డాక్టర్ ఊడుగుల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సంజీవని ఆసుపత్రి డాక్టర్లు జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సురేష్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఊడుగుల అనిత నినాదం తో మాట్లాడుతూ, ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఇక్కడ అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రస్తు తము ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి బిపి, షుగర్ వ్యాధులు వస్తున్నాయని, వయసుతో సంబంధం లేకుండా ఎక్కువ శాతం మందికి వస్తున్నాయని, వీటి ప్రభావంతో మనిషి కిడ్నీల మీద ఎఫెక్ట్ పడి కిడ్నీ సంబంధిత వ్యాధులు సంక్రమిస్తున్నాయని వారు తెలిపారు. షుగర్, బీపీని కంట్రోల్లో ఉంచుకోకపోతే కిడ్నీ సమ స్యలు ఏర్పడతా యని, తద్వారా ఆ సమస్యలతో డయాలసిస్ వరకు పేషెంట్ ఆరోగ్య పరిస్థితి చేరుకుం టుందని వారు పేర్కొన్నారు. బీపీ, షుగర్ కాకుండా మూత్రపిండాల్లో రాళ్లు వచ్చిన మూత్రం లో ఇన్ఫెక్షన్ వచ్చినా. దానిద్వారా కిడ్నీ పైన ఎఫెక్ట్ పడుతుందని, ఇలాంటి సమ స్యలు ఎదురైనప్పుడు కచ్చితంగా వైద్యుడుని సంప్రదిం చి వారి సూచన మేరకు వైద్యం తీసుకోవాలని వివరించారు. సొంత వైద్యం మంచిది కాదని, ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు పెయిన్ కిల్లర్స్, యాంటీబయోటిక్స్ మాత్రలు అధిక మోతాదులో వాడితే.. కిడ్నీ దెబ్బతిం టుందని, డాక్టర్ సలహా, సూచన మేరకే మందులు వాడాలని స్పష్టం చేశా రు. ప్రతి మనిషి కచ్చితంగా ప్రతిరోజూ మూడు నుండి నాలుగు లీటర్ల నీటిని తీసుకో వాలని, అ ప్పుడే కిడ్నీపై ఒత్తిడి ఉండదని వారు పేర్కొన్నారు.



**సుమారు 100కు పైగా..**
### సర్జరీలు విజయవంతం

సంజీవని ఆసుపత్రిలో మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి డాక్టర్ ఊడు గుల అనిత 24 గంటలు అందుబాటులో ఉంటూ.. చక్కనైన వైద్య సేవలు అందించి.. ఎంతో మందికి పునర్జన్మను ప్రసాదించి ప్రాణ ప్రదా తగా నిలిచారు. గైనకాలజిస్ట్ గా సేవలు అంది స్తూ.. సుమారు 100కు పైగా సక్సెస్ ఫుల్ గా ఆపరే షన్లు నిర్వహించి ఎంతో మందికి పునర్జ న్మను ప్రసాదించారు. ఇటీవల కాలంలో మహిళ లకు పిల్లలు పుట్టకుండా గతంలో ఆపరే షన్ చేసే వారిని ప్రస్తుతం పెరిగిన టెక్నాలజీ ద్వారా లాప్రో స్కోపిక్ సిస్టంతో.. ఎలాంటి నొప్పి తెలి యకుండా పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేస్తున్న ట్టుంది పేర్కొన్నారు. సమస్య ఏదైనా మెరుగైన వైద్యాన్ని అందించి జమ్మికుంట పట్టణ, మండల ప్రజల ప్రశంసలను అందు కుంటూ వారు ముందుకు కొనసాగుతున్నారు.

## నినాదం కథనానికి స్పందించిన
# విద్యుత్ అధికారులు

**వెల్గటూర్,జూలై27(నినాదం):** ప్రమాదకర రీతిలో విద్యుత్ వైర్లు అనే శీర్షిక నినాదం దినపత్రికలో ఈనెల 25న ప్రచురించబడిన కథనానికి విద్యుత్ అధికారుల నుండి స్పందన లభించింది.లూస్ అయిన వైర్ల స్థానంలో కొత్త వైర్లు వేసి మరమ్మత్తులు చేశారు.గత కొన్ని నెలలుగా ఉన్న సమస్యపై వార్త ప్రచురించి,అధికారుల్లో చలనం కలిగించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన లినినాదం దిన పత్రికలిలికు, స్థానిక రిపోర్టర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.


నినాదం
ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు



# జేసీఐ శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 27 (నినాదం):** హైదరాబాద్ జోన్ 12, హైదరాబాద్ నవ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జేసీఐ స్పీచ్ క్రాఫ్ట్-2.0 శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి ఈ నెల 25వ తేది నుండి 27 వరకు పాల్గొన్నారు. జేసీఐ లో ట్రైనర్ గా అవడానికి ఈ శిక్షణ తప్పనిసరిగా హాజరై ఉండాలని, ఇట్టి శిబిరం లో 30 సభ్యులకు మాత్రమే అనుమతిని ఇస్తారని జోన్ 12 అధ్యక్షులు చతుర్వేది తెలిపారు. పైలెట్ (ట్రైనర్) గా నేషనల్ ట్రైనర్ డా.శివ సత్యనారాయణ, కో పైలెట్ లు గా నేషనల్ ట్రైనర్ లు డా. చందన, సత్యవాణి శిక్షణ నైపుణ్యాలను నేర్పిస్తారని తెలిపారు.తేజస్వి తిరునగరి తండ్రి జేసీఐ ఇందూర్ పూర్వ అధ్యక్షునిగా వ్యవహరించారు. ప్రస్తుతం వారు మోటివేషనల్ శిక్షణుడిగా సేవలందిస్తున్నారు.తేజస్వి రాసిన " ది పర్సూట్ ఆఫ్ హ్యాపీనెస్"పుస్తకాన్ని ట్రైనర్ లకు అందించారు. ట్రైనరలు తేజస్వి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ జోన్ అధ్యక్షులు డా. రవికాంత్, నల్ల సంతోష్ అతిథులుగా ఉపాధ్యక్షులు సంకీత్ జైన్, జోన్ డైరెక్టర్ (శిక్షణ విభాగం) నార్లపురం రాజు, కార్యక్రమం చైర్మన్ వజ్జ మహేందర్, ట్రైనర్ రఘునందన్, హోస్ట్ అధ్యక్షురాలు స్వప్న అరెల్లి, రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల సభ్యులు పాల్గొన్నారు.

# గురు బ్రహ్మ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం



**కమలాపూర్ జులై 27 (నినాదం) :** శ్రీ రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుబ్రహ్మ అవార్డ్స్ ప్రధానోత్సవం పోస్టర్ ఆవిష్కరణను ఆదివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆవిష్కరించారు. శ్రీ రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు బ్రహ్మ అవార్డ్స్ కార్యక్రమం త్వరలో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీరాణి రవీందర్, రామానుజం ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ అమరేష్, స్వరాజ న్యూస్ సీఈవో పులి కంటి రాజేందర్, ఎల్కతుర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంతాజి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో జవహర్‌నగర్
# ప్రజలంతా చల్లంగా ఉండాలే

**అంబేద్కర్‌నగర్లో అంగరంగ వైభవంగా బోనాలు**
**ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



**జవహర్ నగర్ జులై 27 (నినాదం) :** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సల్లం గా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండాలని ఎమ్మెల్యే చామ కూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ బి జె ఆర్ నగర్ లో ఆదివారం బోనాల వేడుకలు అంగరంగ వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండి సకాలంలో వర్షాలు కురుస్తున్నందున ప్రజలు పాడి పంటలతో భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని ఆ అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామదేవతలు దయగల తల్లులని శక్తివంతమైన దేవతలని అమ్మవారిని కొలుచుకుంటే గ్రామమే సుభిక్షంగా ఉంటుందని గ్రామదేవతల ఆశీర్వాదమే జవహర్ నగర్ ప్రజలకు శ్రీరామరక్ష అని తెలిపారు. జయశంకర్ కాలనీలో అనిల్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బోనాలతో ప్రజలంతా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జట్టా శ్రీవాణి, నిహారిక గౌడ్ , బి ఆర్ఎస్ అధ్యక్షుడు కొండలు ముదిరాజ్, సుధాకర్ చారి, బాలరాజ్ పటేల్, మహేష్, సిద్దులు, సంధ్య, కృష్ణ యాదవ్, మూల సోమయ్య, జక్కుల భాస్కర్ పటేల్ ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో
# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి


**జిల్లా ఇంచార్జీ మంత్రి ఆకాంక్ష**



**చింతపల్లి, జులై 27(నినాదం) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయినాధుని ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండ లంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన డానికి వెళుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆయన ఆలయ సందర్శన పుస్తకములో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎల్లవేళలా సుభి క్షంగా ఉండాలని తాను బాబాను ప్రార్థించినట్లు రాశా రు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ మంచి కమిటీ ధనంజయ్య తో చరవాణి లో మాట్లాడుతూ తాను మరోసారి కుటుంబ సభ్యులతో ఆలయాన్ని దర్శించు కుంటానని తెలిపారు. తన నియోజకవర్గ కేంద్రమైన ధర్మపురి లో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవాలని చైర్మన్ ధనుంజయ్య ను ఆయన ఆహ్వానించారు. ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక పరిమళాలతో అలరారుతుందని మంత్రి తన అభిప్రా యం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ జెడ్ పి టి సి లు, జంగిటి నరసింహ యాదవ్, హరిలాల్ నాయక్, మాస మంజుల భాస్కర్, మాజీ సర్పంచులు గడ్డం పురుషోత్తం రెడ్డి, కాయితీ జితేందర్ రెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, గౌని జంగయ్య గౌడ్, డి. శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# అదిరిపోయే లుక్‌లో మృణాల్ ఠాకూర్..



యంగ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. 'సీతారామం' మూవీతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ఆ తర్వాత 'హాయ్ నాన్న' మూవీతో మరో బ్లాక్ బస్టర్ తన ఖాతాలో వేసుకుంది. ఇక చివరిగా నటించిన 'ఫ్యామిలీ స్టార్' సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ కాంబోలో తెరకెక్కుతున్న చిత్రంలో లక్కీ చాన్స్ కొట్టేసింది. అలాగే బాలీవుడ్‌లో 'సన్ ఆఫ్ సర్దార్-2' మూవీలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో స్టార్ హీరో అజయ్ దేవ్‌గన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ చిత్రం ఆగస్టు 1న గ్రాండ్‌గా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది హీరోయిన్ మృణాల్. ఇందులో భాగంగా తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. అందులో అదిరిపోయే అవుట్ ఫిట్‌లో కిర్రాక్ అనిపించింది. ఇక ఈ పిక్స్‌కు 'రాబియా ఒక్కటే కానీ ఆమెకు ఉన్న మూడ్‌లు చాలా' అనే క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్‌గా మారగా.. వాహ్ ఏమన్నా ఉన్నావా అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# నేను నా పిల్లలతో గడపాలని ఆశపడుతున్నాను..

## నాగచైతన్య ఆసక్తికర కామెంట్స్..



అక్కినేని నాగచైతన్య టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ కొద్ది రోజులకే మనస్పర్థలు రావడంతో విడాకులు తీసుకుని విడిపోయారు. ఆ తర్వాత నాగచైతన్య, శోభితతో డేటింగ్ చేశాడు. కొన్నేళ్ల పాటు సీక్రెట్ రిలేషన్‌షిప్‌లో ఉన్న వీరిద్దరు ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరికీ బిగ్ షాకిచ్చారు. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పెళ్లి చేసుకుని ఒక్కటయ్యారు. ఇక పెళ్లి తర్వాత నాగచైతన్య వరుస సినిమాల్లో నటిస్తుండగా.. శోభిత మాత్రం ఇండస్ట్రీకి దూరం అయింది. కానీ సోషల్ మీడియాలో యాక్టివ్‌గానే ఉంటుంది. నాగచైతన్య కూడా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా, చైతు తన కోరికను బయట పెట్టాడు. "నాకంటూ పెద్ద కోరికలు ఏమీ లేవు. 50 ఏళ్లు వచ్చేసరికి భార్యాపిల్లలతో సంతోషంగా ఉండాలి. ఒకరో, ఇద్దరో పిల్లలు కావాలనుకుంటున్నాను. కొడుకు పుడితే రేసింగ్ నేర్పిస్తాను. అదే కూతురు పుడితే మాత్రం తన ఇష్టాలను గౌరవించి తనకు నచ్చింది చేసేలా ప్రోత్సహిస్తాను. పిల్లలతో సమయం గడపాలని ఉంది.

## గుడ్ న్యూస్ చెప్పిన
# లావణ్య త్రిపాఠి




టాలీవుడ్ యంగ్ హీరోయిన్ లావణ్య త్రిపాఠి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'అందాల రాక్షసి' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి వచ్చింది. ఆ తర్వాత మిస్టర్, అంతరిక్షం, బంగారాజు వంటి చిత్రాల్లో వరుణ్ తేజ్ సరసన రొమాన్స్ చేసింది. ఈక్రమంలోనే వీరిద్దరు ప్రేమించుకున్నారు. కొద్ది కాలంపాటు లవ్‌లో ఎంజాయ్ చేసిన ఈ జంట పెద్దలను ఒప్పించి 2023లో నవంబర్ 1న ఇటలీలోని టస్కనీలో వేద మంత్రాల సాక్షిగా ఒక్కటయ్యారు. ఇక మెగా కోడలు అయ్యాక లావణ్య రేంజ్ మారిపోయింది. దీంతో మొత్తానికి ఇండస్ట్రీకి దూరంగా అయింది. ఇంటి బాధ్యతలు చూసుకుంటూ ఇంటికే పరిమితం అయింది. వివాహం అనంతరం ఓ వెబ్ సిరీస్ చేసింది. ఆ తర్వాత 'సతీ లీలావతి' సినిమాతో రీఎంట్రీ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా ఇందుకు సంబంధించిన పూజా కార్యక్రమాలు, షూటింగ్‌లోనూ పాల్గొన్నది. అలాగే మోషన్ పోస్టర్ కూడా రిలీజ్ అయ్యాక తాను ప్రెగ్నెంట్ కాబోతున్నట్లు వెల్లడించి అందరికీ గుడ్ న్యూస్ తెలిపిందే. దీంతో ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటోంది. ఇక ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఇండస్ట్రీకి దూరం అవుతుందని ఫిక్స్ అయ్యారు. ఇక లావణ్య మాత్రం వరుణ్ తేజ్‌కు షూటింగ్ గ్యాప్ దొరికినప్పుడల్లా వెకేషన్స్‌కు వెళ్తూ ఫుల్ ఎంజాయ్ చేస్తోంది. సోషల్ మీడియాకు కూడా దూరమైన ఈ భామ తనకు పుట్టబోయే బిడ్డ కోసం షాపింగ్ కూడా చేయడం ప్రారంభించింది. అప్పుడప్పుడు పలు పోస్టులు ద్వారా తన బేబీ బంప్‌ను చూపిస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా, లావణ్య త్రిపాఠి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మెగా అభిమానులకు గుడ్ న్యూస్ తెలిపింది. అది చూసిన వారంతా బిడ్డ పుట్టిందని అభిప్రాయ పడ్డారు. కానీ తను నటిస్తున్న 'సతీ లీలావతి' సినిమాకు సంబంధించిన టీజర్ ఈ నెల 29న 10:30 గంటలకు రాబోతున్నట్లు ఓ వీడియోను షేర్ చేసింది. "లీల ప్రపంచంలోకి ఒక చిన్న చూపు. దారిలో ఉన్న పిచ్చితనం గురించి ఒక చిన్న చూపు" అనే క్యాప్షన్ జత చేసింది.

## లవ్ స్టోరీపై నోరు విప్పిన
# బిగ్ బాస్ బ్యూటీ




స్టార్ మాలో ప్రసారమయిన 'కార్తిక దీపం' సీరియల్‌కి ఎంత ఆదరణ దక్కిందో మనందరికీ తెలిసిందే. ఇందులో మోనిత అనే విలన్ పాత్రలో నటించిన శోభా శెటికి కూడా అంతే పాపులారిటీ వచ్చింది. దీంతో బిగ్ బాస్ హౌస్‌లోకి వెళ్ళే చాన్స్ వచ్చింది. అక్కడ కంటెస్టెంట్‌గా అడుగుపెట్టిన ఈ చిన్నది తన కన్నింగ్ మైండ్ సెట్‌తో పిచ్చిలేపింది. సీరియల్స్ బ్యాచ్‌తో కలిసి నానా హంగామా చేసింది. దీంతో చిర్రెత్తుకొచ్చిన తెలుగు ఆడియన్స్ ఈ చిన్నదాన్ని హౌస్‌లో నుంచి బయటికి పంపించేశారు. ఇక హౌస్‌లో ఉన్నప్పుడే తన లవ్ స్టోరీ గురించి ఈ ముద్దుగుమ్మ రివీల్ చేసిన సంగతి తెలిసిందే. యశ్వంత అనే నటుడిని ఇష్ట పడుతున్న అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ బయటకు వచ్చాక ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకుంది. ప్రస్తుతం అతనితో రీల్స్ చేస్తూ వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను పెంచుకుంటుంది. ఇదిలా ఉంటే.. తాజాగా శోభా శెట్టి ఓ షోకు గెస్టుగా వెళ్లింది. అయితే అక్కడ తన లవ్ స్టోరీ గురించి ప్రస్తావన రాగా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఆమె మాట్లాడుతూ.. 'నా అన్ని సమస్యలు తీరిపోయి సెటిల్ అయ్యాను. కష్టాలు అయిపోయాయి అనుకున్నాక ఇంట్లో పెళ్లి సంబంధాలు చూడటం మొదలుపెట్టారు. నేను రాఘవేంద్ర స్వామిని బాగా నమ్ముతాను. సంబంధాలు చూడటం మొదలుపెట్టాక మంత్రాలయం వెళ్లి దండం పెట్టుకున్నా. నువ్వు ఎవర్ని చూపిస్తే వాళ్లనే చేసుకుంటాను అని రాఘవేంద్ర స్వామికి చెప్పాను. అక్కడి నుంచి వచ్చాక ఓ 20 రోజుల గ్యాప్‌లో షూటింగ్ షెడ్యూల్‌లో యశ్వంత్‌ని క్యాజువల్‌గా చూశాను. అతను కూడా చూశాడు. అలా రెండు మూడు సార్లు చూసుకున్నాం. అప్పటికే చాలా రోజుల నుంచి కలిసి పని చేస్తున్నాం కానీ స్పెషల్ ఏమి లేదు. ఆ రోజు చూశాక నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ చేశాడు ఎందుకు చూశావు ప్రేమలో పడ్డాను.



# స్టూడెంట్స్‌కు గుడ్ న్యూస్

## : పవన్ కల్యాణ్ సినిమా ఫ్రీగా చూసే అవకాశం

పవన్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఈనెల 24వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదలైంది. ప్రస్తుతం విజయవంతంగా థియేటర్లలో ప్రదర్శింపబడుతోంది. ఈ నేపథ్యంలో ఏపీలో రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ విద్యార్థులకు ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ గుడ్ న్యూస్ చెప్పారు. 'నేడు జూలై 27 రోజున ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థుల కోసం కోరుకొండ, సీతానగరంలో రామకృష్ణ థియేటర్, గీతా సినిమాస్ థియేటర్‌లో హరిహర వీరమల్లు ఫ్రీ షో వేయనున్నారు. మొత్తం రెండు షోలు వేస్తున్నామని, ఈ అవకాశాన్ని స్టూడెంట్స్ వినియోగించుకోవాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఏఎం రత్నం నిర్మించిన ఈ సినిమాకు.. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణలు దర్శకత్వం వహించారు.




s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741